


ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

Official Report

PART II (Proceedings other than questions and answers)

CONTENTS

Page

[illegible]

The
Andhra Pradesh Legislative Assembly Debates

[Part II-Proceedings other than Questions and Answers]

OFFICIAL REPORT

Eighteenth Day of the Fifth Session of the Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Saturday, the 4th May, 1957.

The House met at Half Past Eight of the Clock

[Mr. Speaker in the Chair]

QUESTIONS AND ANSWERS

(See Part I)

ANNOUNCEMENT BY THE CHAIR RE: CONSTITUTION OF AD HOC RULES COMMITTEE

MR. SPEAKER : Whereas it is time that practical steps be taken to assign to Telugu its proper place in transacting the business of the Andhra Pradesh Legislative Assembly without causing any hardship to the members who do not know Telugu well; and

Whereas it is considered necessary to re-examine the rules of the Andhra Pradesh Legislative Assembly now in force in view of the expansion of the membership from 196 to 301, and in the light of the rules of the ex-Hyderabad Legislative Assembly,

I appoint the following Ad Hoc Committee for preparing necessary amendments to the rules and presenting the report to the House on or before the 30th June, 1957.

1. Sri A. Kaleswara Rao, Speaker, (Chairman)
2. ,, Konda Laxman Bapuji, Deputy Speaker.
3. ,, N. Sanjeeva Reddi, Chief Minister.
4. ,, J. V. Narasinga Rao.
5. ,, V. B. Raju.
6. ,, Kala Venkata Rao
7. Dr. M. Channa Reddi

8. Sri P. Ranga Reddi
9. ,, Shahbuddin Ahmed Khan
10. ,, P. Sundarayya
11. ,, Ravi Narayana Reddi
12. ,, R. B. Ramakrishna Raju
13. ,, B. Ratnasabhapathi
14. Smt. Masooma Begum
15. Sri M. R. Appa Rao
16. ,, K. Achutha Reddi
17. ,, P. Ramachandra Rao
18. ,, Vasudev Kristnaji Naik
19. ,, K. Punnayya
20. ,, P. Parthasarathi
21. ,, A. Chidambara Reddi
22. ,, Gottumukkala Jagannadha Raju

ఇతరభాషలకు ఇబ్బందిలేకుండా తెలుగుకు ఎక్కువ ప్రాధాన్యం యివ్వాలనేదే యిప్పుడు ముఖ్యసమస్యగా ఉన్నది. ఇదివరకు 196 మంది సభ్యులుంటే, యిప్పుడు ౩౦౦ అయినారు. హైదరాబాదు రూల్సుకూడా పరిశీలించి మంచివి వున్నవని అనుభవజ్ఞులైనవారు చెప్పవలసియున్నది. కనుక ఇప్పుడు ఒక అడ్-హాక్ కమిటీనివేసి రూల్సు నన్నింటిని ప్రస్తుత వ్యవహారమునకు అనుకూలంగా మార్చుటకు, ఏమైనా సజెషన్సు చేయుటకు, అడ్-హాక్ కమిటీని వేస్తున్నాను. ఇదిపరకు, ఆంధ్రరాష్ట్రం ప్రారంభంకాగానే అప్పటి స్పీకరుగారు 1954 లో ఒక అడ్-హాక్ కమిటీని వేశారు. అది పనిచేయకముందే ఆ అసెంబ్లీ రద్దు అయినది. రెండవది 1955 లో వేయగా వారు పనిచేసి 1956లో రూల్సు తయారుచేసి యిచ్చారు. ఇప్పుడు 3-వ స్టేజీకి వచ్చాము గనుక యింకొక అడ్-హాక్ కమిటీనివేస్తే బాగుంటుందని లీడరు ఆఫ్ ది హౌస్ యొక్క పర్మిషన్ తీసుకొని. తరువాత 'యితర లీడర్సుతో కూడా మాట్లాడి ఈ విధంగా ఒక అడ్-హాక్ కమిటీని వేస్తున్నాము. వీరు ౩౦ జూన్ లోపల తమ రిపోర్టును ప్రెజెంట్ చేయాలి.

PAPER LAID ON THE TABLE OF THE HOUSE.

Notification dated 31-1-1957

Making an amendment to the Andhra Public Service Commission Regulations.

THE CHIEF MINISTER (SRI N. SANJEEVA REDDI) :- Sir, I beg to lay on the Table of the House under Clause (5) of Article 320

of the Constitution of India, a copy of the Notification issued with G. O. No. 167, General Administration (Services—A) dated 31-1-1957 making an amendment to the Andhra Public Service Commission Regulations.

శ్రీ యస్. వేమయ్య (బుచ్చిరెడ్డిపాలెం-రిజర్వుడు):- అధ్యక్షా, ఏ కారణము వల్ల యీ అమెండ్‌మెంటు తీసుకురాబడిందో మంత్రిగారు సెలవిస్తారా.

SRI N. SANJEEVA REDDI :- I do not think we can enter into any discussion now, Sir. I am not prepared for it.

శ్రీ యస్. వేమయ్య :- అధ్యక్షా, ఇక్కడ టేబుల్‌మీద పెట్టేటటువంటి వాటిని గురించి యీ సభలో అడగటానికి, వివరములు తెలుసుకొనటానికి, వాటిని గురించి చర్చించటానికి అవకాశం ఉన్నదా లేదా అని నేను అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :- ఎవరైనా మెంబర్సు దీనికి ఒక మోషన్ ప్రవేశ పెట్టవచ్చును. ఏ విషయాన్నైనా టేబుల్‌మీద పెట్టినప్పుడు దానిని గురించి అమెండ్‌మెంటు గాని, మోషన్‌గాని పెట్టే హక్కు సభ్యులకు ఉన్నది. ఆ విధంగా ఫార్మల్ మోషన్ వచ్చిన తరువాత చూస్తాం. అంతే తప్ప ఇప్పుడు సడెన్‌గా అడగటం, వారు జవాబు చెప్పటం సాధ్యపడదు గనుక, మీకు కావాలంటే, చర్చ చేయదలచుకొంటే ఒక మోషన్ ఇవ్వ వచ్చును.

POINT OF ORDER RE : SEATING ARRANGEMENTS FOR OFFICERS INSIDE THE HOUSE.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య(సత్తెనపల్లి): అధ్యక్షా, నేను ఒక పాయింట్ ఆఫ్ ఆర్డర్ రైజ్ చేస్తున్నాను. అసెంబ్లీ హాలులోనికి అఫిషియల్స్ రావచ్చునా అనేది ప్రశ్నిస్తున్నాను. ఇదివరకు ఇట్లాంటిది ఒకటి మద్రాసు అసెంబ్లీలో జరిగింది. మద్రాసు అసెంబ్లీలో ఒకసారి సెక్రటరీకూర్చుంటే, వారిని బయటకు పంపించడం జరిగింది. వాళ్ళకోసం ప్రత్యేకంగా నిర్దేశించిన స్థలం ఒకటున్నది. దాంట్లోనే వారుండాలిగాని, అసెంబ్లీ మెంబర్సు, అసెంబ్లీ స్టాఫ్ ఉండేచోట అఫీషియల్స్ ఉండవచ్చునా, ఉండకూడదా అనే విషయంలో మీరు రూలింగ్ యివ్వాలని కోరుతున్నాను. ఇప్పుడు అఫిషియల్స్ ఇక్కడ కూర్చున్నారని చెబుతున్నాను.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి:- మిష్టర్ స్పీకర్ సర్, ఇక్కడేకాదు. ఇతర అసెంబ్లీలలో మనం చూస్తున్నాము. ప్రత్యేకంగా అఫీషియల్ గ్యాలరీ అనిఉన్నది. ఏదైనా బిల్లువచ్చినపుడు, అఫీషియల్స్ ఇక్కడ మూవ్‌చేస్తున్న మినిష్టర్సుకు సహాయంచేయడానికిగాను, వారుండడానికి ఒకగ్యాలరీని పెట్టటం ప్రతి అసెంబ్లీ

లోను ఆచారంగాఉన్నది. ఇది కొత్తేమీకాదు. పోతే ఇక్కడ స్థలము చాలా తక్కువ ఉండటమువలన, వారుకూడ మోస్ట్ ఇన్‌కన్వీనియంటుగా అఫీషియల్ గ్యాలరీలో కూర్చుంటున్నారు ఆ అఫీషియల్ గ్యాలరీ కొంతిపెద్దదిగా ఉన్నట్లయితే మేమూసంతోషిస్తాము. కాబట్టి వారు యిక్కడఉండటంకొత్తేమి కాదు. ఇతర రాష్ట్రాలలో ఇతర అసెంబ్లీలలో జరుగుతున్నదే. వారికి స్థలం స్పీకరుగారే ఏర్పాటుచేసినారు. అఫీషియల్ గ్యాలరీఅని స్పీకరుగారు ఏర్పాటు చేయటంవలన వాళ్ళు వచ్చారేగాని ఇంకోవిధముగా కాదు.

మిస్టర్ స్పీకర్:- నా పర్మిషన్ లేకుండా వాళ్లుఉంటే, వాళ్ళను వెళ్లగొట్టేవాడినే. నాపర్మిషన్‌తోటి వచ్చారుకనుక. వారిని గౌరవంతోటి తమస్థానాల్లో కూర్చో మని అంటున్నా. ఇంతకంటె ఎక్కువగా ఇక్కడస్థలం లేకపోయింది. సెక్రటరీలు మంత్రులకు చాలా సహాయము చేయవలసిఉన్నది. ఎంత దగ్గర వారుఉంటే అంతమంచిది. ఎక్కువ స్థలంలేదుకాబట్టి వారిని యిక్కడ ఉంచాము, కాబట్టి పాయింట్ ఆఫ్ ఆర్డరేకాదు, వారు ఇక్కడఉన్నందుకు మనం సంతోషించాలి వారికి కావలసిన సౌకర్యము ఇవ్వాలి. వారుంటే మనకు కావలసిన సమాచారంలభ్యమవుతుంది. కాబట్టి, వారు అక్కడఉండటం తప్పేమీలేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:- ఇప్పుడు వారి మనకు సౌకర్యము ఇస్తారా లేదా అని కాదు. వారికి కావలసిన సౌకర్యము బయట ఇవ్వాలేకాని, లోపలికి వచ్చాక, అఫీషియల్స్‌కు సౌకర్యము ఇచ్చినట్లయితే ప్రజ్రిస్టేటివ్ ఇంటర్ ఫీయరెన్సుకు చోటిస్తుంది. ఎప్పుడువసిఏతే అప్పుడు సలహా తీసుకోవటానికి మంత్రులు బయటకు వెళ్లవచ్చు; వాళ్ళసలహాలు తీసుకోవచ్చు. ఇప్పుడు వారు తమ అనుమతి తీసుకొన్నారని తమరుచెబుతున్నారు. కాని తమకు మనవి చేసేదేమంటే, తమ అనుమతి తీసుకొన్నారు కాబట్టి నిన్న, ఇవ్వాళ్ళ వారు ఇక్కడ ఉండవచ్చుగాని, ఇకముందు లోపలకు రాకుండా ఉండేటట్లు చేయాలని కోరుతున్నాను,

మిస్టర్ స్పీకర్:- మనకు స్థలంసరిగా వచ్చేవరకు ఇకముందు కూడ ఇట్లాగే అనుమతి ఇవ్వదలుచుకొన్నాను. ఎవరైనా మీరు కూర్చొనే సీట్లల్లో కూర్చుంటే జుల్మానా వేయవచ్చు. మెంబర్సు కూర్చునేదాంట్లో ఇతరులు కూర్చుంటే 500 రూపాయలు జుల్మానా ఉన్నది. ఒక ప్రత్యేకస్థలం ఏర్పాటుచేసి, అక్కడ కూర్చొనమని వారిని అడగటం జరిగినది. ఇతర సౌకర్యాలు కలుగజేసే వరకు వారు అందులోనే ఉంటారు. ఇందులో ఏమీ తప్పులేదు. ఇక తరువాత విషయంలోకి వెడదాము. సేల్సుటాక్సు బిల్లుమీద శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు మాట్లాడుతారు.

THE ANDHRA PRADESH GENERAL SALES TAX BILL, 1957 (AS REPORTED BY THE SELECT COMMITTEE)

*శ్రీ పిల్లలమఱ్రి వెంకటేశ్వర్లు (నందిగామ) : అధ్యక్షా, మనము ఇప్పుడు ఈ సేల్సుటాక్సు కన్సాలిడేషన్ బిల్లును చర్చిస్తున్నాము. దాదాపు తొమ్మిదికోట్ల రూపాయలు ఆదాయం రావటానికి యీ బిల్లు ఉద్దేశించబడినది. నిన్న ఇచ్చిన ఉపన్యాసములో, తొమ్మిదికోట్లేకాదు; 15 కోట్ల రూపాయలను రాబట్టటానికి వీలుంది అన్నవిధంగా మన ఆర్థికమంత్రిగారు తెలియజేశారు.

ఆర్థికమంత్రి (డాక్టర్ బి. గోపాలరెడ్డి): పదిహేనుకోట్లు వస్తుందని నేను చెప్పలేదే.

శ్రీ పిల్లలమఱ్రి వెంకటేశ్వర్లు : కాని ఇప్పుడు వచ్చేది ఏమిటి? రాష్ట్రప్రభుత్వానికి ఆదాయము ఎక్కువ రావటం అన్నది ప్రతివారు సంతోషించవలసిన విషయమే. కాని ఆ పన్నుల భారం ఎవరిమీద పడుతోందనేదే ఆలోచించవలసిన విషయము. ఎప్పుడు మనం బిల్లులు తెచ్చినప్పటికికూడ, ఎంతసేపటికీ ఫైనాన్స్ మినిస్టర్ అంటే టాక్స్ గేదరింగ్ మినిస్టర్‌గా తయారయ్యేటట్లయితే, అసలు యీ ఫైనాన్స్ మినిస్టర్ తాను నెరవేర్చవలసినటువంటి కార్యకలాపములను సక్రమంగా నెరవేర్చలేకపోతున్నారేమో ననేది మాత్రం నాకు అనుమానంగా ఉన్నది. ఫైనాన్స్ మినిస్టర్ పని ఏవిధంగా ఉన్నదంటే, ఎల్లప్పుడూ పన్నులు ఎక్కువవేయటం ఎట్లాగు అని ఆలోచనలు పెట్టుకొంటూ, అదే ప్రధానమైన కర్తవ్యంగా భావిస్తూ వ్యవహరించటం జరుగుతున్నదే కాని, మన దేశంలో ఉన్నటువంటి ఆర్థికపరిస్థితి ఏవిధంగా ఉన్నది, మన రాష్ట్రంలోని ఆర్థికస్థితి ఎట్లాఉన్నది, మన ప్రజలు ఎక్కువ పన్నులు భరించగలరా, లేదా, అనేది మన ఫైనాన్సు మినిస్టరుగారు ఆలోచించటం లేదని అనుకొంటున్నాను. మనరాష్ట్రంలో ఉన్నటువంటి ఆర్థికపరిస్థితులన్నిటిని ఆలోచించి, ఇంకా ఎక్కువ పన్నులు మన ప్రజలు భరించగలరా లేదా అన్న విషయాన్ని పరిశీలిస్తూ వ్యవహరించే పద్ధతిలో ఫైనాన్స్ మినిష్టర్‌షిప్ ఉండాలని నాఉద్దేశ్యము. కాని గోపాలరెడ్డిగారు ఎప్పుడు ఫైనాన్స్ మినిస్టర్ అయినప్పటికీగూడా, వారు ఎప్పుడూ ఆలోచించేది ఏవిధంగా పన్నులు ఎక్కువ చేయాలి అనే. పన్నులు ఎక్కువచేసే కార్యక్రమం తప్ప, మరే కార్యక్రమం వారి దృష్టిలోకి రావటంలేదు. ఇప్పుడుకూడ అదే జరుగుతున్నది. వారు ఎయిమ్స్ అండ్ ఆబ్‌జక్ట్సులో చెబుతూ "ఆంధ్ర తెలంగాణా ప్రాంతాల్లో రెండు రకాలైనటువంటి సేల్సుటాక్సు ఉండుటవలన, ఇప్పుడు అవి రెండూ కలసి ఒకేరాష్ట్రంగా ఏర్పడటము కారణముగా యీ రెండింటిని వెంటనే కన్సాలిడేట్ చేసి క్రోడీకరించాలి" అనిఅన్నారు. అదిసదుద్దేశ్యమని మనం అంగీకరించవచ్చును. సమన్వయము చేయవలసిన చట్టాలు ఇంకా అనేకము ఉన్నాయి. ఇంకా

సమన్వయపర్చని చట్టాలు అనేకము ఉన్నవి. రెవిన్యూకోడ్ ఉన్నది. దానిని కూడ సమన్వయపరచాలి. ఇందుకు చాలా టైము తీసుకొంటున్నారు. ఈ చట్టములన్నీ సమన్వయము చేయటానికి చాలా టైము పడుతుంది. ఇన్ని చట్టాలు సమన్వయము చేయవలసి ఉండగా, యీ ఒక్క సేల్సుటాక్సుకే ఇంత ప్రాముఖ్యత ఎందుకు వచ్చిందో నాకు మాత్రం బోధపడటంలేదు. దానికి ఒకేఒక కారణం ఉన్నది. ఆంధ్ర ప్రాంతంలోకన్నా తెలంగాణా ప్రాంతంలో పన్నులు తక్కువ ఉన్నవి. ఆంధ్ర తెలంగాణా ప్రాంతములు రెండూ కలవటము వలన వెంటనే తెలంగాణా ప్రజానీకమునకు వచ్చే టటువంటి ప్రధానమైన సౌకర్యము ఏమిటంటే ఎక్కువ పన్నులు కట్టటము. ఈ దృక్పథంతోనే యీ బిల్లు తేవటం జరిగింది తప్పితే వేరు ఉద్దేశంతోకాదు. అన్ని చట్టములు ఎప్పుడు సమన్వయ పరచబడతాయో, అప్పుడే ఇది కూడ సమన్వయ పరచబడినట్లయితే బాగుండేది. అప్పుడే అన్నింటికి ఒకే రకమైన స్టాండర్డ్ మెయిన్టైన్ చేసినటువంటి వాళ్ళము అయ్యేవారము. కాని అది మాత్రంజరుగలేదు. ఇప్పుడు ముఖ్యముగా వారు చెబుతున్నది ఏమిటి? ఈ కాయి నేజి మారింది గనుక. దానిప్రకారం మార్చాలి అన్నారు. దానికి ఒకరేటు ఫిక్సు చేశారు. నేను యీ సందర్భంలో మన ఆర్థిక మంత్రిగారిని మద్రాసు బిల్లును పరిశీలించమని కోరుతున్నాను. మనడిపార్టుమెంటు యీబిల్లు తయారు చేసేటప్పుడు, మద్రాసు బిల్లు ఏరకంగా వస్తోందో ఊహించలేక కేవలం ఇప్పుడు మన కన్వర్షన్ టేబుల్‌ను ఆధారం చేసుకొని మూడు దమ్మిడీలు ఉన్నట్లయితే దానిని రెండునయాపైసలుగ మార్చి ఆవిధంగా బిల్లు తీసుకు రావటం జరిగింది. దానివలన జరిగినది ఏమిటి? నిన్న సుందరయ్య గారు చెప్పారు. 28 పర్సెంటు టాక్సు అవనంగా పెంచెయ్యాల్సిన అవసరం వచ్చింది. ఇదే పరిస్థితుల్లో మద్రాసు బిల్లు తీసుకొన్నటువంటి స్టాండ్ ఏమిటి? మద్రాసు ప్రభుత్వము ఎంత తీసుకొన్నది? ఆ పర్సంటేజి ప్రకారం సరిగ్గా అక్కడ ఉన్నటువంటి రేటును మార్చేశారు. $1\frac{9}{16}$ % అని తీసుకొని వచ్చి ఆ రేటుప్రకారంగా ఫిక్సుచేశారు, అందువల్ల అక్కడ పన్ను పెరగ లేదు. ఈ బిల్లుయొక్క ఉద్దేశ్యం, పన్ను పెంచటం గాక కన్సాలిడేట్ చేయటం లేకపోతే న్యూకాయినేజ్ ప్రకారం ఎడ్జస్ట్ చేసుకోవటం; ఈ రెండే అయిఉండేటట్లయితే యీ విధంగా ఒక తడవ ఎక్కడికక్కడ ఏ రూపాయి కా రూపాయి వచ్చినపుడు నయాపైసలలో రౌండప్ చేయడానికి ప్రయత్నం చేసి ఉండేటటువంటివారు కాదు. అందువల్ల రెండు నయాపైసలు పెట్టి నటువంటిచోట్ల యీ ప్రపోర్షన్ ఎంతైతే ఉంటుందో $1\frac{9}{16}$ %ని ఫిక్సుచేస్తే బాగుంటుంది. అప్పుడు ప్రజలకు ఎక్కువ బాధలేకుండా పోతుందన్న విషయాన్ని మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను.

ఈ పన్నులవల్ల 84 లక్షల రూపాయలు ఆదాయం వస్తుందంటున్నారు. ఇది ఆదాయంకాదు; పన్నులభారం పెరగటము. మామూలు షావుకారు ప్రజల దగ్గరనుంచి ఊరికే ఏవిధంగా అయితే డబ్బు తీసుకొంటాడో, అదేవిధంగా ప్రభుత్వంకూడా యీ 84 లక్షల రూపాయలను ఊరికే తీసుకోవటంతప్ప మరేమీ కాదు. మామూలు షావుకారు అదేపనిచేస్తే, అది మోసం, అన్యాయం, అక్రమం అని చెప్పి వాళ్ళను జైళ్ళకు పంపటానికి ప్రయత్నం చేస్తాం. కాని ప్రభుత్వం చేస్తుంటే "చట్టప్రకారం చేస్తున్నాము. జైళ్ళకు పంపిస్తే ఇతర్లను పంపిస్తాముగాని మమ్మల్ని కాదు" అని సమాధానం చెబుతారు. కాబట్టి ప్రభుత్వము యీ కాయినేజి మార్పులో వచ్చినటువంటి పరిస్థితిని ఎడ్వాంటేజిగా తీసుకొని ప్రజలదగ్గరనుంచి ఎక్కువ పన్నులు రాబట్టేటటువంటి ప్రయత్నంతప్ప మరేమీ కాదని నేను మంత్రిగారిదృష్టికి తీసుకొని వస్తున్నాను

మరొకవిషయం ఏమిటంటే, దీంట్లోనే టాక్సు ఇవేజన్ ప్రధానంగా జరుగుతున్నదని చెబుతున్నారు. తరువాత డిపార్టుమెంట్సులో మాల్‌ప్రాక్టీసు కూడ ఎక్కువగా ఉన్నది. హరాస్‌మెంట్ చాలా జాస్తీగా జరుగుతున్నది; అన్నవిషయాలు స్పష్టంగా బోధపడుతున్నవి. వీటన్నింటికి కారణము ఏమిటి? అసలు నంబర్ ఆఫ్ డీలర్సు చాలా ఎక్కువగా ఉన్నారు అనేది స్పష్టంగా బోధపడుతుంది. గవర్నమెంటు ప్రకటించిన రిపోర్టులు ఆధారంగా చేసుకొని, 1954-55 లెక్కలుచూస్తే ఆంధ్రప్రాంతములో 54 వేలమంది రిజిస్టర్డ్ డీలర్సు యీ రోజున ఉన్నారు. 7,500 రూపాయలు మొదలుకొని పైచిలుకు కట్టేవారిని రిజిష్టర్ యటమువల్ల 54 వేలమంది తయారైనారు. వీరందరిదగ్గరనుంచి పన్నుల వసూలు చేయటముకొరకు, స్టాఫ్‌మెయిన్టెనెన్సుకొరకు ఎంత ఖర్చుపెడుతున్నారనేది మంత్రిగారు ఆలోచించారా? మదాసు గవర్నమెంటు లెక్కల ప్రకారంగా, వారికి 63 వేలమంది డీలర్సు ఉంటే వారినుంచి పన్నులు వసూలుచేసే స్టాఫ్‌కు 45 లక్షల రూపాయలు ఖర్చుపెడుతున్నారు. అదే ప్రపోర్షనులో తీసుకొంటే తెలంగాణాలో, మన ఆంధ్రప్రాంతములో ఇంచుమించు అంతా ఖర్చుపెట్టుతున్నాము. తెలంగాణా ప్రాంతంకూడా కలుపుకొన్నట్లయితే ఏ 70 లక్షల రూపాయలో, కేవలం పన్నులు వసూలు చేయడానికి స్టాఫ్ జీతాలకొరకు ఖర్చు అవుతున్నది. నేను సూచించేదేమంటే, డీలర్సుసంఖ్య పెంచి ఇంత ఎక్కువడబ్బు దానికి ఖర్చు పెట్టేబదులు మనం మనకు వచ్చేటటువంటి ప్రపోర్షన్ ఆఫ్ ది టాక్సెస్ తగ్గించుకోకుండానే యీ డీలర్సుయొక్క సంఖ్యను తగ్గించాలి అని, అందుకు మన ప్రభుత్వము ఏమైనా ప్రయత్నం చేశారా అంటే ఏమాత్రమూ చేయలేదు.

గత ఆంధ్ర యాక్టులో పదివేల turnover అనే దానిని రూ. 7,500 లకు తగ్గించివేశారు. తరువాత licences తీసుకునేవారం మొత్తమును అయిదు వేలకు reduce చేశారు. ఈవిధముగ తీసుకునిరావడము వల్ల number of dealers రోజు రోజుకు పెరిగిపోవడము అవుతున్నది. ఈవిధంగా డీలర్ల సంఖ్య పెరిగినందున వచ్చే ఆదాయముకంటె, దానిని తగ్గించి వసూలు చేయ కూడదా ? అవిధంగా చేస్తే వారి staff కు అయ్యేజీతాలకు ఎగ్గైరాలకు ఖర్చు చేయవలసివుంటుందన్న విషయము మరచిపోకూడదు ఈవిషయము ఏదో మన opposition పార్టీఅయిన కమ్యూనిష్టు పార్టీవారు చెబుతున్నారని మన ఆర్థిక మంత్రిగారు ఎక్కువగా పాటించక పోవచ్చు ఈసూచనకు వారు విలువ యివ్వక పోయినప్పటికినీ, వారి పార్టీవారైనా చెబితేగూడ వారు వింటా రని నేను తలంచడములేదు. ప్రతివారుకూడ పన్ను తగ్గించవలెననే ఉద్దేశ్య ము ఉంటుందని వారి భావము. వీటి విషయములో ప్రభుత్వాన్ని సమర్థిస్తూ యిటీవల ఈనెల రెండవ తేదీన వ్రాసిన "Hindu" Editorial లో ఏమి వ్రాసియున్నదో చూడండి. దానిని బట్టి అయినా ఆర్థిక మంత్రిగారు తన అభిప్రాయమును మార్చుకుంటారేమో నని ఆశిస్తున్నాను.

కాని ఆర్థిక మంత్రిగారికి on the floor of this House ఒక అభి ప్రాయము కలిగిన తరువాత, వారు ఆ అభిప్రాయమును అంత త్వరగాను, సులభముగాను మార్చుకోరు. మార్చుకోటానికి వారి పార్టీలోని వారెవరైనా ప్రయత్నము చేస్తే, ఏమైనా మార్చుకుంటారేమో గాని, వారు సామాన్యముగ మార్చుకొంటారని నాకు నమ్మకము లేదు. May నెల రెండవతేదీన వ్రాయ బడిన "Hindu" Editorial సంగతులు నేను మంత్రివర్గము యొక్క దృష్టికి తెస్తున్నాను. అందులో వ్రాసియున్నది ఏమని అంటే.

"In fact the time has come when the Government ought to go the whole hog and adopt a much simpler system which would confine the sales tax to a smaller number of big dealers, without adversely affecting the exchequer." అని ఖచ్చి తముగా చెప్పారు.

అంటే యీ dealers సంఖ్య వారికి మాత్రమే పరిమితము చేసి. చిన్న చిన్న dealers ను హెచ్చించే పద్ధతి పూర్తిగా మానివేయాలని చెప్పబడి యున్నది. దీనివల్ల వచ్చే ఆదాయము మహా వస్తే సుమారు ఆరు ఏడు లక్షలు మాత్రమే వస్తుందని అంటున్నారు. అది గూడా యీ registration fees వల్ల వచ్చే ఆదాయమేనని అంటున్నారు. Registration fees వల్ల వచ్చేది ప్రభుత్వము అది ఒక లాభసాటని పరిగణించి సంపాదించుకో కూడదు అని వారి మంత్రివర్గములోనివారే తెలియ

జేశారు. ఇక్కడికి వచ్చేసరికి యీ చిన్నచిన్న వ్యాపారస్థులవల్ల వచ్చే ఆదాయముఎంతో లెక్క వేసిచూస్తే, వారివద్దనుంచి వచ్చే ఆదాయముకంటే ముఖ్యంగా multiple point నుంచి single point కు మార్చిన తరువాత, వారివద్ద నుంచి వసూలుచేసి ఖర్చుచేసే మొత్తము చాలా ఎక్కువే అవుతుందని మనకు స్పష్టముగా బోధపడుతున్నది. అందువల్ల "Hindu" Editorial లో వ్రాసిన విధముగ multiple point ను single point కు మార్చినతరువాత turnover ముప్ఫదివేలకు లోగా ఉండేదానిని మినహాయింపుజేసి అంతకుపైగా ఉండేదానినే consideration లోనికి తీసుకోవాలి అని స్పష్టముగా చెప్పబడి యున్నది. కాబట్టి కనీసము యీ Hindu Editorial లో సూచించిన విధముగానైనా చేయమని మంత్రివర్గాన్ని కోరుతున్నాను. ఇంతేకాకుండా Taxation Enquiry Commission వారి రిపోర్టులోకూడ అదేవిధముగా సూచించారు. బొంబాయి ప్రభుత్వమువారుకూడ వారికి ఉన్న అనుభవాలను బట్టి అదేవిధముగా 30 వేలకు ఉంచితే సరిపోతుందని అన్నారు. మద్రాసు ప్రభుత్వమువారు పదివేలనుంచి తగ్గించుకోటానికి వారు ఆలోచించనేలేదు. అంతకంటే పెంచటానికి ఆలోచించలేదు. అలాంటి సందర్భములో మన ప్రభుత్వము దీనిని రు. 7,500 లకు తగ్గించటానికి కారణముఏమిటి? ఆ విధముగా చేస్తే మనకు ఎక్కువగా ఆదాయము వస్తుందని ఆశపడేకంటే, యీ Sales Tax Department ను, వ్యాపారస్థులను యుద్ధరంగములోనికి తీసుకుని వచ్చి దింపడముతప్ప మరేమీకాదు. "Hindu" Editorial లో యిదే విషయమువ్రాశారు. ఈరోజున ఉండే పరిస్థితులలో Sales Tax Department కు Merchants కు, Dealers కు, వీరి అందరిమధ్య హోరాహోరీగా యుద్ధము జరుగుతున్నది, అది పూర్తిగా ఆపుజేయాలి అని అందులో ఖచ్చితముగా చెప్పబడియున్నది. Sales Tax Department వారు వెళ్ళడం, వారి యకౌంట్లు యివ్వమని వ్యాపారస్థులను harass చేయడము, వారు యివ్వకపోతే పుస్తకాలు seize జేయటానికి Department వారు తాపత్రియపడడము, యిలాంటిది అంతా జరుగుతున్నది, ఇదిఅంతా ఎందువల్ల చేయవలసి వచ్చింది ? మొదట single point taxation system నే అంగీకరించారు. Multiple point ఉండేటప్పుడు, యీ పన్ను చిన్నచిన్నవారి వద్దనుంచి కూడా రాబట్టటానికి వీలు అవుతుందని చెప్పవచ్చు. ఈ single point కు ఏ రోజున అయితే మార్చారో, అది మార్చిన తరువాత యీ చిన్న చిన్న వ్యాపారస్థులు రిజిష్టరు చేసుకోవటము, వారిని harass చేయడము అవసరము లేకుండా పోతుందని మంత్రివర్గము దృష్టికి తెస్తున్నాను.

తరువాత యీ రిపోర్టులు అన్నీ చూస్తే మరొక విషయము బోధపడుతుంది. 1954–55 కు సంబంధించిన రిపోర్టు చూస్తే మొత్తము మీద

taxation యివ్వకుండా evade చేసిన కేసులు 885 అని వున్నది. ఇవి గాక యింకొక 1300 మంది మీద register చేసుకోలేదనో, మరొక plea మీదనో కేసులు ఉన్నవి. ఇలాంటి కేసులు యీ చిన్నచిన్న వ్యాపారస్థుల మీద పెట్టబడినవి ఉన్నవి. అయితే వీరు రిజిష్టరు చేసుకున్నంత మాత్రాన ప్రభుత్వానికి నిజంగా వచ్చే ఆదాయము ఏమీ ఉండదు. నిజానికి ప్రభుత్వము strict గా యీ single point మీద వచ్చే ఆదాయము జాగ్రత్తగా వసూలు చేయటానికి ఎప్పుడు అయితే adhere అవుతామో, అప్పుడు big people, big merchants మీద ప్రభుత్వము పన్ను వేయవలసివచ్చినప్పుడు అప్పుడు వారినందరిని consideration లోకి తీసుకోకుండా, వారిని పూర్తిగా వదలి వేయటానికి వీలుఅవుతుంది. ఈ taxable limit turnover ఎప్పుడు అయితే 30 వేలకు పెంచుతామో, అప్పుడు మిగిలిన దానిమీద కూడా tax ను తగ్గించటానికి వీలు అవుతుంది. ఇప్పుడు కనబడుతున్న యీ 885 కేసులు గూడ ఎలాంటివి అంటే పొరపాటు లెక్కలు చూపించారనో, లేకపోతే లెక్కలు సరిగా తయారు చేయలేదనో మరొక కారణమనో కేసులు పెట్టారు. ఈ కేసులలో involve అయిన assessment అంతా లెక్కవేసి చూస్తే రు. 2,96,000 లు అని తేలింది. కాని ఈ రెండు లక్షల తొంభైఆరు వేలు వసూలు చేయటానికి ఎంతమంది సిబ్బందిని వేయాలి, వారికి అయ్యే ఖర్చు ఎంతో ఆలోచించాల్సి ఉన్నది. Merchants ను harass చేయడము తప్ప మరేమీ కన్పించదు. ఈ విధముగా చేసినప్పుడు ప్రభుత్వానికి వచ్చే ఆదాయము యేమిటి? అది పూర్తిగా వసూలు చేయటానికి మనము ఏమిచర్య తీసుకోకపోయినప్పటికైనను సరే, మనకు అదనముగా యింత ఆదాయము రావటానికి వీలు ఉన్నదని అంచనా వేసుకుని చర్యతీసుకుంటే అందులో అర్థము ఉన్నది కాని. అటువంటిది ఏదీ కాకుండా, ఏదైనా కొంత రాకపోతుందా, వచ్చేని ఒక్కదమ్మిడీమే రానివ్వు, వచ్చినంతమటుకు చాలును అని ఒక లాటరీ మాదిరిగా చూచి వసూలు చేసే పద్ధతి సరైనదికాదు. అది సరైన ఆర్థిక విధానము ఎంతమాత్రము కాదని చెప్పవచ్చు.

తరువాత account maintain చేయాలి అనే విషయము ఒకటి చెప్పారు. ఈ ప్రభుత్వము publish చేసిన రిపోర్టులో ఉన్నది. ఆ రిపోర్టులు 5 మార్చి 1956 వ తేదీన ప్రకటించారు. ఆ రిపోర్టు యొక్క తొమ్మిదవ పేజీలో చెప్పబడింది ఏమిటంటే - " The tendency of dealers to maintian and manipulate double set of accounts is persisting and it is an earnest way of evading all taxes. " అని ఉన్నది. అందువల్ల యీ విధముగా పన్నులనుంచి తప్పించుకోటానికి double set of accounts main-

tain చేయడం జరుగుతున్నదని తెలుస్తున్నది."Earnest way" అంటేటాక్సులు కట్టకుండా తప్పించుకోటానికి అది న్యాయమైన మార్గమట. "ఏమిటయ్యా! ఇదేమి న్యాయమైన మార్గమయ్యా?" అని అడిగితే "double set of accounts maintain చేయడమే" ననిఅన్నారు. ఇది ఒక్క చోటనే కాదు. ప్రతిచోట, ప్రతి big merchant కూడ చేస్తూనే ఉన్నాడు. దీనిని ప్రభుత్వము check చేయాలని అంతే, అది సాధ్య పడదు. Check చేయటానికి చాలా difficult అవుతుందని అంటున్నారు. ఈ tendency ని ఆపుచేయడానికి దీనికి suitable amendment తీసుకొని రావలసిన అవసరమున్నది. ఈ విధముగా double accounts maintain చేయకుండా ప్రభుత్వము ఏమి చేయబోతున్నారు? Double accounts maintain చేయడము లేదని చెప్పవచ్చుగాని, ఇందులో జరిగే వాస్తవము బైటపెట్టరు. జైల్సుకు పంపిస్తామని చెప్పినంతమాత్రాన, వారు double accounts maintain చేయకుండా ఊరకుంటారా? పోనీయండి, జైల్సుకు పది మందిని పంపుతారు, ఇరవై మందిని పంపుతారు. అట్లా అయితే లోక ములో వ్యాపారముచేసే వారందరినీ పంపుతారా? పంపటానికి వీలు అవు తుందా? అది చట్టములో ఉండే defect ను rectify చేసుకుంటే చాలు. అంతేకాని, జైల్సుకు పంపుతామని యాక్టు ప్యాసు చేసి అమలు జరుపుతామని అంటే, Prohibition విషయములో అది ఎంత ఆచరణ సాధ్యముగా ఉన్నదో, యిదికూడ అంతేనని నేను చెబుతున్నాను. కాబట్టి ఈ విషయములో మంత్రివర్గము కొంత ఆలోచించి చేయవలసిన అవసరము ఉన్నది. Tax evasion కొరకు double accounts maintain చేయడమువల్ల ఏదైనాచర్య తీసుకుందామని అంటే, పైన వుండేవారు కొంతమంది తప్ప, మిగతావారి మీద చర్య తీసుకుంటానికి సాధ్యమవుతుంది. ఇది చేయడానికి మన Department ఏ విధముగా పని చేస్తున్నదో మనకు గోచరమే. ఆ విషయమునకు వచ్చేటప్పటికి, ఎవరెవరిమీద కేసులుపెట్టుతున్నారనేది చూస్తే, చిన్నచిన్నవారి మీద తప్ప, పెద్దపెద్ద మర్చంట్సు, double accounts maintain చేస్తూ Tax evade చెసేవారిమీద ఒక్క కేసుకూడ లేదు. ఆ చిన్నవారుకూడ, వారు register చేసుకోలేదనో, accounts సరిగా చూపలేదనో, పదివేలు మొదలు కొని 20 వేల వరకు turnover ఉండేవారిని harass చేయడమో కనబడు తుందిగాని పెద్దపెద్దవారు కన్పించరు. పెద్ద పెద్దవాళ్లకూడ ఉన్నారని అంటే, ఈ 885 మందిలో పెద్దవాళ్ళు అనే వారు ఎంతమంది ఉన్నారో చెప్పండి? ఈ 885 కేసులలోను involve అయిన సొమ్ము రెండు లక్షల తొంభై ఆరు వేలు. ఈ సొమ్ము కొరకు ఎటువంటి వారిమీద కేసులు పెట్టారని అంటే,

అంతా చిన్న చిన్న వ్యాపారస్థులని స్పష్టముగా కనబడుతున్నది. అందువల్ల యిప్పుడు ఉండే విధానములో యీ taxationకు సంబంధించిన turnove మార్పు అట్లే వుంచి, ఎన్ని repressive measures తీసుకున్నప్పటికినీ, ఎంతమందిని జైల్సుకు పంపించినప్పటికినీ, ఈ సమస్య పరిష్కారము అవుతుందనే నమ్మకము నాకు మాత్రము కలగడము లేదు. అనేక సందర్భాలలో అనేక సూచనలు యీ విషయములో చేయబడినవి. అందులో ప్రధానముగా జైలుకు పంపించే విషయములోనూ, penalties వేసే విషయములోను, కనీసము చిన్న చిన్నవారి మీద పడకుండా చూడమని, అనేక సూచనలు చేయబడినవి. ఈ చిన్నవారిని తప్పించవలసిన అవసరము ఎంతైనా ఉన్నది. అయితే చిన్నవారని, పెద్దవారని ఏదైనా చట్టములోనే విపరించేటట్లయితే. అది discriminatory legislation అవుతుందని చెప్పవచ్చు. ఆ విధంగా కాకుండా యింత పన్ను లోపల అనేది నిర్ధారించి చేసేటట్లయితే, అప్పుడు అది discrimination క్రిందకు రాదు. వ్యాపారస్తులను discriminate చేస్తే, అది అప్పుడు discriminatory అని అనవచ్చు కాని, వ్యాపారములో ఆ భేదము చూపించుతూ, దానికి తగిన విధముగా క్లాజును మార్చితే సరిపోతుంది. కాకపోతే యింత పన్ను అని, లేకపోతే అయిదు వందల రూపాయల పన్ను ఎగవేసేవారికి జైలు శిక్ష అనో, register చేసుకోకపోతే యింత penalty అనో, ఈ విధముగా ఆ క్లాజులో provide చేస్తే చాలునని అంటాను. అంతే కాని పెద్ద పెద్ద వ్యాపారస్థులకు, చిన్న చిన్న వ్యాపారస్థులకు, పొట్టపోసుకునే వారికి, అందరికీ ఆరు నెలల శిక్ష అని అంటే, ఆ పెద్ద వ్యాపారస్తుడు ఏమి చేస్తాడంటే, "మా గుమాస్తా తప్పుచేశాడు. అతడు ఏమి చేశాడో నాకు తెలియదు" అని అంటాడు ఆ ఆరు నెలలు ఆ గుమాస్తాకు చాటుగా జీతము యిచ్చి వాని కుటుంబాన్ని పోషిస్తాడు. గుమాస్తాను జైలులో పోయి కూర్చొనిరమ్మని చెప్పి పంపి, తను మాత్రము యధాప్రకారముగా తన వ్యాపారము సాగిస్తాడు. ఈ విధముగా ఆ so-called పెద్ద వ్యాపారస్తుడు చేస్తే, యాక్టులో ఎంత కట్టుదిట్టము చేసినను ఏమి ప్రయోజనము ఉన్నది ? కాబట్టి ఈ పద్ధతి మీద యిది జరిగితే సరిపోదు. అందువల్ల ఏ penalty అయినా సరే exemplory గా వుండాలి. అంటే, అది preventive గా ఉండాలి. అంటే, అప్పుడు దానికి సంబంధించిన క్లాజునే మార్చవలసిన అగత్యము ఉన్నదని నేను గోపాలరెడ్డి గారి దృష్టికి తెస్తున్నాను.

Taxation Enquiry Commission వారి రిపోర్టులో అనేక సూచనలు చేయబడినవి. అవి మన ప్రభుత్వములోని డిపార్టుమెంటువారు క్షుణ్ణముగా చదివి వున్నారని అనుకుంటాను. ఆ రిపోర్టును ప్రభుత్వము ఆమోదించిందో,

లేదో మాకు తెలియజేస్తే, ఆ రిపోర్టును ఒక్కసారిగా చుట్టచుట్టి, ఒకమూల పడవేయటానికి వీలవుతుంది. ప్రభుత్వము ఏదో Intelligent Department ను ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ విషయములో వ్యాపారస్తులు చేసే అక్రమచర్యలు అన్నీ ఆపుజేయటానికి, ప్రభుత్వానికి సహాయముగా ఉండటానికి వీలుగా Intelligent Department వేస్తామని అన్నారు. అది ఏదైనా ఏర్పాటు చేశారా ? లేదా ? అది ఎంతవరకు progress అయినదో మాకు తెలియజేయవలసియున్నదని మాత్రము మేము అనుకుంటున్నాము. Sales Tax Advisory Board ను ఏర్పాటు చేయమనికూడ సూచించారు. అది యీ బిల్లులో మానారు. సెలెక్టు కమిటీలో కూడ యీ విషయము జ్ఞాపకము చేయడమయింది. అది యింతవరకు ఎందువల్ల ఏర్పాటుచేయబడలేదు ? ఆ బోర్డును ఏర్పాటు చేయడములో ప్రభుత్వానికి వచ్చే నష్టము ఏమిటి ? మన జాలయ్యగారు కూడ అనారు "యీ బోర్డును వేయండి, మేము అందరము జిల్లాలలో ప్రభుత్వము తరఫున నిలబడి వ్యాపారస్థుల వద్దనుంచి ప్రభుత్వానికి రావలసిన డబ్బు ఒక దమ్మిడీకూడా పోకుండా వసూలు చేస్తామని" అన్నారు గదా ! దానిని ఆధారముగా తీసుకొని Sales Tax Advisory Board ను ఒకదానిని ఏర్పాటుచేసి, Rules ద్వారా దానికి తగిన రక్షణ, statutory power యింకా తగిన కట్టుదిట్టములు అమరటానికి తగిన విధముగా బిల్లులోని క్లాజులు వెంటనే మార్చవలసిన అవసరం వున్నదని మంత్రివర్గానికి తెలియచేస్తున్నాను.

ఇప్పుడు ఉండేటటువంటి చట్టంలో Mica , Iron ore, వంటివన్నీ ఉన్నాయి. వీటికి పన్ను చాల తక్కువ వేశారు, 3 నయాపైసలు మాత్రమే వేశారు, దీనిని ఎందువల్ల increase చేయకూడదు. అంటే, Central Government Act అడ్డం వస్తుంది అని చెప్పారు. 1956 లో pass అయిన Central Government Act ను కూడా చదివారు. Mica,Iron ore ఈ రెండింటి విషయము దానిలో ఎక్కడ mention చేయలేదు. మిగతా Iron, steel వీటి విషయం mention చేశారేగాని Mica, Iron ore, మాంగనీస్ విషయము mention చేయలేదు. వీటిమీద sales tax వేసుకోడానికి అవకాశము ఉన్నది, ప్రస్తుత పరిస్థితులలో ఈనాడు అమలు జరుపుతూ ఉండేటటువంటి విధానాన్ని చూసుకొన్నప్పటికీ కూడా, lime stone మీద టన్నుకు పావలా చొప్పున వసూలు చేస్తున్నారు. రూపాయకు 5 అణాల చొప్పున మామూలు land revenue క్రింద వసూలు చేసేటటువంటి cess ను కూడా వసూలు చేస్తున్నారు. అదే విధంగా Iron, ore, మిగతా వాటికి ఎందువల్ల చేయకూడదో నాకేమీ అర్థం కావడం లేదు. జగ్గయ్యపేటలో Iron ore మీద లక్షల రూపాయలు సంపాదించేవారు అనేకమంది ఉన్నారు. ఆ విష

యం ఇక్కడ కూర్చున్న శాసనసభ్యులలో చాలా మందికి అనుభవంద్వారా కూడా తెలుసును. డబ్బు కావాలి అని చెబుతున్నప్పుడు Iron ore, Mica, మాంగనీస్ వీటిమీద sales tax ఎక్కువ తీసుకోడానికి వీలు ఉన్నప్పుడు ఎందువల్ల చేసుకోలేకపోతున్నాము అనే దానికి సరైన explanation ఏమీ లేదు, Central Act ను చూచినపుడు ఈ Iron ore కు Central Government ఒక్కటే Tax వేయాలని గాని, మిగిలిన రాష్ట్ర ప్రభుత్వములు వేయకూడదనిగాని ఎక్కడా లేదు. మిగిలినటువంటి iron, steel, scrap iron వంటివన్నీ mention చేశారే గాని iron ore ను ఎక్కడా mention చేయలేదు. అందువల్ల దానిని పరిశీలన చేసి దానినికూడా ఇందులోకి తీసుకురావడానికి ప్రయత్నం చేయాలి. Lime stone మీద ఏ విధంగా పన్ను వసూలు చేస్తున్నారో ఆ విధంగా ఎక్కువ రాబడిని రాబట్టడానికి వీలు వుంటుంది. Sales Tax Bill ప్రధానంగా పన్నులు ఎక్కువ చేసేటటువంటి పద్ధతిలో తయారు చేయడము జరిగింది, ప్రభుత్వానికి ఎక్కువ డబ్బు కావాలి కనుక ప్రతి item మీద పన్నులు పెంచుతున్నాము. అందుకోసమే ఈ బిల్లు ఉద్దేశింపబడినది అని ముందుగా ప్రజలకు notice ఇచ్చి ప్రజాభిప్రాయము తెలుసుకొని చేయడము మంచిది. ప్రజలకు బాధ కలుగనటువంటి పద్ధతులను ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తుంటే. మన రాష్ట్ర ప్రభుత్వము "మనకు ఉండేటటువంటి ఆయుధము, కామధేనువు ఒకటే ఒకటి ఉన్నది· అది sales tax తప్ప మరేమి కాదని" దాని ద్వారా అవసరంగా పన్నులు వసూలు చేయడానికి పూనుకోవడం ఏ విధంగానూ సరిగా లేదని చెప్పవలసిన అవసరం ఉన్నది. అందువల్ల ఈ చట్టాన్ని ఈ రూపంలో ఆమోదించకూడదు. ఇది పార్టీ దృష్టితో చెప్పినటువంటి విషయం కాదు. Congress benches నుంచి కూడా అనేక మంది చెప్పారు. Taxation Enquiry Commission కూడా వ్రాసినది. కమ్యూనిస్టులు చెప్పిన మాటలను వ్రాసేటటువంటి వారు కాదు. ఇతర రాష్ట్రాలయొక్క అనుభవాన్ని బట్టి చూచుకొన్నప్పటికీ ఈ బిల్లు ప్రజలకు వ్యతిరేకంగా, ప్రజలమీద ఎక్కువ పన్నుల భారాన్ని మోపేటటువంటి విధంగా తయారైంది. ఎప్పుడు ఈ బిల్లు తీసుకొచ్చినా ఈ feature మనకు కనపడుతూనే ఉన్నది. కనుక కనీసం కొంచెం చట్టాలు కలిపేటప్పుడు అయినాసరే మామూలు coinage నుంచి నయా పైసాలు మార్చేటప్పుడు $1\frac{9}{16}$ అనేది mention చేసి ఈ విధంగా పన్నులు పెరగకుండా చూడాల్సిన అవసరం ఉన్నదని నేను మంత్రి గారియొక్క దృష్టికి తీసుకువస్తున్నాను. లేకపోయినట్లయితే చాలా తీవ్రమైనటువంటి అసంతృప్తి ప్రజలలో వస్తుందని చెబుతూ ఇంతటితో విరమిస్తున్నాను.

*శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ (ఖమ్మం—జనరల్) :- అధ్యక్షా, Sales tax మార్పును గురించి ఇప్పుడు మనం చర్చ చేసుకొంటున్నాము. ప్రజలవద్ద పన్నులు వసూలుచేయడము, ఆ ధనాన్ని అభివృద్ధి ప్రణాళికల కొరకు వ్యయం చేయడము ప్రజాస్వామ్య ప్రభుత్వాలలో తప్పనిసరి అయినది. ఇది చాల ముఖ్యమైనటువంటి విషయము. Tax లు అనేవి ఉండకూడదని, కొద్దిగా ఉండాలని చెప్పేవారు కొందరు ఉన్నారు. అభివృద్ధి ప్రణాళికల కొరకు ధనం ఎక్కువగా ఖర్చుపెట్టాలి, వాటిని అమలులోకి తీసుకురావాలని చెప్పేవారు కొందరు ఉన్నారు. ఈ రెండింటిని సమన్వయపరచి ప్రజల అంగీకార, ఆమోదాలను బడయాలంటే సాధ్యమయ్యేవిషయం కాదని నేను భావిస్తున్నాను. Sales tax చాలా ముఖ్యమైన విషయం అనే సంగతి మన కందరకూ తెలుసు. ఎందువల్లనంటే ప్రభుత్వాదాయములో 4 వ వంతు దాని ద్వారానే వస్తుంది, ఆంధ్ర తెలంగాణాలో ఉండే పద్ధతులను సమన్వయం చేయడమే కాకుండా, ప్రస్తుతం ఆచరణలో ఉండే పద్ధతిలో కొన్ని మార్పులను కూడా తీసుకొని వస్తున్నాము, Outturn limit ను తగ్గించడం, నయాపైసల రూపంలో, రేట్లలో కొంత మార్పు తీసుకురావడం తరువాత, exempted articles లో కొన్ని తగ్గించడం మొదలైనవన్నీ దీనిలో ఉన్నాయి. Single Point, Multiple Point విషయంలో గత 3, 4 సంవత్సరాలలో వచ్చిన అనుభవాలద్వారా కొన్ని మార్పులు చేస్తూ వచ్చారు. Tax సేకరించడం విషయంలో, ఎటువంటి ఇబ్బందులు ఆటంకాలు లేకుండా ఉన్నట్లయితే పన్నులు ఎక్కువ చేయడానికి గాని, వసూలు చేయడానికిగాని వీలుగా ఉంటుందని నేను భావిస్తున్నాను. మనం చాల చోట్ల Single Point పద్ధతినే సాధ్యమైనంతవరకు మిగతా వస్తువుల విషయంలో కూడా అమలు చేసినట్లయితే బాగుంటుందని నేను భావిస్తున్నాను. Out turn limit కూడా 10 వేల నుంచి 7,500 వరకు తగ్గించాలని ఈ బిల్లులో నిర్దేశించారు. దానివల్ల ఇంకా ఎక్కువ మందివద్ద పన్నులు వసూలు చేయడానికి వీలు కలుగుతుంది. అంటే రోజుకు 15, 20 రూపాయల వరకు అమ్ముకునే వర్తకులవద్దకూడా పన్నులు వసూలు చేసేదానికి అవకాశం కలుగుతుంది. కాని దానివల్ల practical గా చాల ఇబ్బందులు ఉన్నాయని నేను భావిస్తున్నాను. Accounts maintain చేయడం మొదలైన వాటిల్లో వారు చాల అవకతవకలు జరుపుతారని నేను అనుకొంటున్నాను. Records పెట్టడంకూడా చాల కష్టమనే అనుకొంటున్నాను. రోజుకు 15, 20 రూపాయలు అమ్మేవారి వద్దనుంచి మనకు వచ్చే ఆదాయంతో, మనం పడే ఇబ్బందులు, సిబ్బందినిపెట్టి వారి దగ్గరనుంచి వసూలు చేయడంలో మనం పడే

పాట్లకు పోల్చి చూస్తే మనకు వచ్చే ఆదాయం అంత ఎక్కువగా ఉండదేమోనని నేను భావిస్తున్నాను. ఈ పద్ధతివల్ల-dealers సరైన accounts పెట్టరేమోననికూడా అనుకోవలసి వస్తున్నది. సిబ్బంది అక్కడకు వెళ్లి తమ యిష్టం వచ్చిన చర్యలు తీసుకోదానికి. ఇష్టం అయితే వాళ్లను వదరి వేయడానికి, లేకపోతే వాళ్లను list లో చేర్చడానికికూడా అవకాశాలు ఉన్నాయి. ఈ Taxation వలన ప్రభుత్వ ఆదాయం పెరగవలసిందేగాని అన్యాయపు లెక్కలను పురికొల్పేటటువంటి అవకాశాలను కల్పించకుండా ఉంటే బాగుంటుందని నేను భావిస్తున్నాను. చిన్న చిన్న వ్యాపారస్థులు establishments Accounts, maintain చేయడం మొదలైన వాటిల్లో చాలా ఇబ్బందులు పడుతారు. దానివల్ల వారికి ప్రభుత్వంపైన ఎటువంటి అభిప్రాయం ఏర్పడుతుందో ననే భయంకూడా నాకు కొంత ఉన్నది.

కాని ఇదివరలో Controls కాలంలో మనం ఎన్నో ఇబ్బందులను అనుభవించాము. ఎప్పుడుకూడా Corruption మొదలైన వాటికి అవకాశం ఇచ్చినవారము కాకుండా మాత్రం ఉండాలని నేను కోరుతున్నాను. అన్నికూడా single point గా జేస్తే బాగుంటుందని నేను ముఖ్యంగా మనవిచేస్తున్నాను. కనీసం, మనం turnover ను ఎక్కువగా పెంచలేకపోయినప్పటికిన్నీ ఇదివరకు ఉండే 10 వేలు అయినా ఉంచితే బాగుంటుంది. దానిని యింకా తగ్గించడం ద్వారా వుండే practical difficulties ను avoid చేయగలుగుతామనుకొంటున్నాను.

ఇక fine cloth విషయంలో foreign కు export చేసేటటువంటి cloth కు tax వేయడం లేదనే సంగతి తెలియజేశాటు. కాని single point గా మనం tax వేయడం ద్వారా whole some గా ఒకసారి ఇబ్బందులన్నింటిని తగ్గించాలని. అట్లా అయితే ఎక్కువ ఆదాయం కల్గ చేసుకోగలుగుతామని నేను అనుకుంటున్నాను. ఆవిధంగానే fine cloth విషయంలో కూడా rebate ఇస్తే, tax వసూలు రావాలంటే rebate ఇవ్వగలిగితే బాగుంటుందనుకుంటున్నాను. Time ఇచ్చినందులకు అధ్యక్షులగారికి నా అభివందనములనర్పిస్తూ ఇంతటితో విరమిస్తున్నాను.

*శ్రీ గోపిడి గంగారెడ్డి (ముధోల్): అధ్యక్షా, నిన్నటినుంచి అమ్మకం పన్ను విషయంపైన చర్చ జరుగుతున్నది. ఇందులో ఎక్కువమంది సభ్యులు ఇది చాలా బాగా ఉన్నదని సంతోషపడుతున్నారు. ఎందువల్లనంటే వీరికి కష్టం కనబడలేదు. ఎందుకు కష్టం కలగలేదంటే వీరికి కలిగే ఖర్చులు లేవు. అంటే బంగారంపైన ఎక్కువ tax లేదు. ఒక రూపాయకు ఒకపైసలో 1వ

పంతు మాత్రమే తీసుకోవలసి యున్నది. కాని, అటువంటివారు చాల సంతోష పడుతున్నారు. బంగారంపైన ఇటువంటి పన్నులేదు కాబట్టి వీరు సంతోషిస్తున్నారు. కాని కడుపు మలమలమాడే బీదప్రజలపైన ఎక్కువ పన్ను వేశారని వీరంతా సంబరపడడం చూస్తే చాలా విచిత్రంగా ఉన్నది. అందుకే వీళ్ళను ఓట్లు ఇచ్చి గెలిపించామని ప్రజలంతా అనుకొంటున్నారు. వారికి ఓట్లు ఇవ్వడం భస్మాసురునికి వరమిచ్చినట్లుగా ఉందని అంతా అనుకొంటున్నారు. బయటివారు కూడా చాలా సంతోషిస్తున్నారు. మద్యనిషేధాన్ని అమలు చేస్తున్నారు.

ప్రభుత్వాన్ని నడిపించడానికి డబ్బు తక్కువ అవుతుంది కాబట్టి వానిని సరిదిద్దుకోవాలనే ఉద్దేశ్యంతో అమ్మకం పన్ను వేయాలనే ఆశయంతో ఇదంతా చేస్తున్నారు. తెలంగాణాలో దినదినానికి కల్లు త్రాగడం మితిమించిపోతున్నది, దానిని ఇక్కడ తగ్గించమని అంటే, అదీ మరచిపోయి యింకా పన్ను తీసుకోవడం, అమ్మకం ఎక్కువచేయడం తప్ప మరొకటి లేదు. దానికి ఒక దృష్టాంతం వున్నది. నా మిత్రుడు ఒకడు బీడీలు, సిగరెట్లు త్రాగుతున్నాడు. "అబ్బాయీ! సిగరెట్లు త్రాగడం మంచిపని కాద"ని చెబితే ఒప్పుకొన్నాడు. నేను సిగరెట్లు త్రాగడం మానుకుంటానుగాని దానిని ఆపుచేసుకోడానికి తమలపాకులు తింటానన్నాడు. సరే అవి తింటే బీడీలు త్రాగడంమానేస్తాడేమో అనుకొన్నాము. ఆ తరువాత మళ్ళీ నశ్యం ఎక్కిస్తానన్నాడు. బీడీ మానుకునేందుకై ఇవన్నీ పెట్టుకున్నాడు. బీడి మానుకోవడం కుదరలేదుగాని ఇంకా 3, 4 అలవాట్లు పెచ్చుపెరిగినాయి. ఆ విధంగా మద్యనిషేధం అమలు పెట్టినందువల్ల నష్టపడతామనుకొని, ఆ నష్టం రాకుండా చేసికొనేందుకు ఈ అమ్మకం పన్ను అనేది నెత్తిపైన రుద్దటం తప్ప మరేమీ కనబడుటలేదు. ఒక్కొక జిల్లాలో మద్యనిషేధం అనేటటువంటిది (కల్లు, సారాయిలు తీసేయడం) జరుగుతున్నప్పుడు ఆ జిల్లాలలో tax వేసినట్లయితే బాగుంటుంది.

సామాన్య బీదప్రజలు ఎవరైనా ఒక బర్రెను పెంచుకుంటుంటే అతనికి పత్తిగింజలు కావాలి. పత్తిగింజలు కొనుక్కోవాలి. అట్లా కొనుక్కునేటప్పుడు రూపాయకు రెండు నయాపైసలు పన్ను అన్నప్పుడు అమ్మేటటువంటి షావుకారు దానికి ఇంకొక పైసజేర్చి అమ్ముతాడు. ఈ విషయాన్నికూడ దృష్టిలో వుంచుకోకుండా రూపాయకు 2 పైసలు ఏమంత కష్టం కాదని మనమంతా అనుకొంటున్నాము. 4 అణాలు పెట్టి పత్తిగింజలు కొనుక్కొన్నా కూడా వర్తకులు ఇంకొక పైస ఎక్కువ పెడతాడు. మనకు రూపాయకు రెండునయాపైసలు పన్నుఅనేది తప్పితే బయట 8 పైసలు తీసుకొంటున్నారో, 10 పైసలు తీసుకొంటున్నారో తెలియదు. దానిని అరికట్టే విషయం ఏమైనా ఆలోచించారా అంటే ఏమీ లేదు.

ఇక పసుపు విషయంలో ఈ నాడు పెద్ద ఇండ్లవారు బట్టలు పాడౌతా యనే కారణంచేతనో ఎందువల్లనో పసుపు రాసుకోవడం మానుకున్నారు. సంక్రాంతికి ప్రతి యింటిలోనూ ముగ్గులు వేస్తారు. ఇండ్లలో ముగ్గులు వేయ దానికి కావలసిన సరుకుల పైన 6 నయాపైసలు అన్నారు. "ముష్టి ఎత్తుతావా, ముండమోపి అవుతావా" అన్నట్లుగా వుంది ఈ పన్నుల విషయం. మనకు స్వరాజ్యం వచ్చిన తరువాత సర్వజనానికి క్షేమం కలుగుతుంది అని ఆశించాము. క్షేమం కలిగిందని చెప్పడానికి ఏ మాత్రం చోటు లేదు. రూపాయకు 3పైసల నుంచి 6 పై సలుకు పెంచారు. ఏగాని వున్నచోట పైస పెడుతున్నారు. ఇదంతా మంత్రులు Secretariat దగ్గర కూర్చొని చేశారో, లేక మనస్సు లోనే అనుకొని తీసుకు వచ్చారో కాని, ఆంధ్రను. తెలంగాణాను ఒకటి చేస్తామన్నారు. ఎందుకు? ఆంధ్రలోపల ఖర్చులు చక్కబదుతున్నాయని తెలంగాణాలో పన్నులు వసూలుచేసి కష్టపెట్టడానికేనా? ఆంధ్రలో ఎన్నో జిల్లాలలో మద్యనిషేధం అమలు జరుగుతున్నది. తెలంగాణాలో ఏ యే జిల్లా లలో బందుచేస్తున్నారో చెప్పండి? అటువంటిదేమీ లేదు. చెప్పాలంటే బయట ఎన్నో ఉదాహరణ లున్నాయి. చాలా కల్లు దుకాణాలు నడుస్తున్నాయి

మిస్టర్ స్పీకర్ :- పుకారులు అంటారా!

శ్రీ గోపిడి గంగారెడ్డి:- దుకాణాలు అన్నాను. ఇది తెలంగాణాలోని తెలుగుగాని, ఆంధ్రలో అంగ్రేజీ ముక్కలు మాట్లాడుతూ ఉంటారు. మేము ఉర్దూమాటలు వాడవచ్చు. దానికీ, దీనికీ తారతమ్యం లేదు, మేము 'ఖైర్' అని కూడా అన వచ్చు. అగ్గిపెట్టెలు సాధారణమైన ప్రజలంతా కొనుక్కొంటారు. అగ్గిపెట్టెపై రూపాయకు 5 నయాపైసలు అని చెప్పారు. అగ్గిపెట్టెపైన ఇంకొక పైస పెంచుతారు. ఇది ఏమి న్యాయం? అందువల్ల చాలా విచారంగా వున్నది. కట్టెలమీదకూడా ఈ నాడు రూపాయకు 2 నయాపైసలనుంచి 6నయాపైసలు వసూలు చేస్తున్నారు. అమ్మేవానికి కూడా కష్టం. ఒక రూపాయకు పైగా కట్టెలు కొనుక్కున్నవాదు పన్నులు కట్టాలి. అంతకు తక్కువ కొనే వాడు కట్టనక్కరలేదు అన్నాగాని, ఆ షావుకారు ఫలాన పుల్లన్న 0-8-0 కొనుక్కుపోయాడని, యల్లన్న 0-8-0 కొనుక్కున్నాడని కాతా వ్రాసేస్తాడు. ఇదంతా కష్టం కలగడానికి అవకాశం ఉన్నది. దానిని గురించి బీదప్రజలు చాలా నష్టపోతారు. స్వరాజ్యం వచ్చినప్పటినుంచి పల్లెలలోని బీదజనానికి ఏమి మేలు కలిగిందో చెప్పండి? వారికి చేయవలసిన పనులేమైనా చేశారా? దినదినానికి పన్నులు పెరిగిపోవడం మాత్రం కనిపిస్తోంది.

దినదినానికి నిరుద్యోగం పెరిగిపోతోంది. పన్నులు మితిమించిపోతు న్నాయి. దొంగతనం తప్ప మరొకటి చేయడానికి లేదు. దీనిని అదుపులోనికి

తీసుకురావాలంటే మరల పోలీసు కావాలి. వారిని పోషించడానికి తిరిగి పన్నులు వేయాలి. పన్నులు విధించడాన్ని తెలంగాణా కొరకైనా మానాలని నా విజ్ఞప్తి. ఆంధ్రలో కలిసిన తరువాత వస్తాయి అనుకున్న ఏ మార్పులు రాక పన్నులు మాత్రం పెరుగుతున్నాయి. శాసనసభలో మొత్తుకొంటున్నాము బిల్లులనైనా తెలుగులో వ్రాసి ఇవ్వండి అని. అందులో కూడా మార్పులేదు. రెండు ప్రాంతాలకు సమానత్వం చేకూర్చడానికి పన్నులు మాత్రం విధిస్తామని చెప్పడం న్యాయం కాదు. "తుంట బరువైనదని మొద్దు ఎత్తుకొమ్మన్నాడట." ఆంధ్ర తెలంగాణాలు కలిస్తే తెలంగాణాకు చాలా సౌకర్యాలు కలుగుతాయి అని చెప్పి ఈ రకంగా పన్నులు విధించడం తుంట బరువైనది మొద్దు ఎత్తుకొమ్మన్నట్లే ఉన్నది. మాకు చాలా కష్టతరంగా కనిపిస్తోంది. ప్రత్తిగింజలు, పల్లెకాయ నూనెమీద కూడా వేస్తున్నారు పన్ను. చార్మినార్ సిగరెట్టు ఉంటే దానిమీద కూడా రూపాయికి మూడు పైసలు పన్ను. పెద్దరకం సిగరెట్లమీద ఎక్కువ పన్ను లేదు. ఎక్కువ వాడుకలో వున్న వస్తువులపై ఎక్కువ పన్ను వేస్తున్నారు. ఈ విషయములన్నీ ఆలోచించి తెలంగాణాలో కలిపి పన్ను విధించాలనే అభిప్రాయాన్ని త్రోసివేసి ఎక్కడ ఎట్లా ఉంటే అట్లాగే ఉంచి పన్నులు వేయకుండా ఆపుతారని మనవి చేస్తున్నాను.

*శ్రీ టి. లక్ష్మీనారాయణరెడ్డి (అనపర్తి):- అధ్యక్షా, సాధారణంగా పన్నులకు సంబంధించిన బిల్లు వచ్చినపుడు దానిని ప్రజలు కాని ప్రతి పక్షాలు కాని హర్షించడమనేది ఉండదు. దానికి బాధాకరంగానే feel అవుతారు. ముఖ్యంగా విధించేవి పరోక్ష పన్నులైనపుడు అవి సామాన్య ప్రజపై పడుతుంటాయి. కాబట్టి బాధ వారిపై మిక్కుటంగానే ఉంటుంది. ఏమైనప్పటికీ ఈ అమ్మకం పన్నుకు సంబంధించినంతవరకు ఈ సభలో జరుపుతున్న విమర్శలలో ప్రతిపక్షంవారు, కొంతవరకు ప్రభుత్వ పక్షంవారు, ఏకాభిప్రాయంతోనే వున్నట్లు కనిపిస్తోంది. Taxation కు సంబంధించిన సూత్రాలను బట్టి చూస్తే ఏఒక్క సూత్రానికి ఈ అమ్మకం పన్ను చట్టం నిలిచేటట్లు కనిపించడం లేదు. ఆదాయం సంపాదించే బిల్లు అదితప్పితే ఈ బిల్లు మిగతా tenets of taxation అన్నింటికి వ్యతిరేకంగా ఉన్నది. దీనిని వసూలు చేయడం చాలా కష్టంగా ఉంటుంది. వసూలు చేయడానికి చాలా ఖర్చు అవుతుంది. ఎగవేయడానికి అనుకూలత చాలా ఉన్నది. ఇటువంటి పరిస్థితులలో బిల్లును ఎక్కువ rigorous కాకుండా చేయకపోతే ఆదాయం విషయం ఎట్లా ఉన్నా సాంఘికంగా దీనివల్ల వచ్చే ఫలితం చాలా చెడ్డగా ఉంటుంది. దురదృష్టవశాత్తు మనదేశంలో National character అంతంత మాత్రంగానే ఉంది. వర్తకులు పన్ను ఎగవేయడానికి ప్రయత్నం చేస్తారు. ఉద్యోగస్థులు

కూడా చాలావరకు అవినీతిగానే ఉండడం జరుగుతున్నది. సంఘంమీద ఇటువంటి చట్టంయొక్క reflection ఈ పరిస్థితులలో పెద్దగానే ఉంటుంది. ఈనాడు మన Statute Book లో ఉన్న చట్టాలన్నింటిలోనికి unpopular measures ఏమంటే, ఒకటి అమ్మకం పన్ను; రెండవది మద్యపాన నిషేధ చట్టం. ఈ రెండు చట్టాలను అమలుచేయడం చాలా కష్టం. అమ్మకం పన్నుకు సంబంధించినంతవరకు ఈ చట్టంక్రింద వచ్చే వ్యాపారస్థులను ఎంత తక్కువ మందిని ఉంచితే అంత తక్కువగా అవినీతి వుంటుంది. రెండు మూడు రోజుల క్రితం హిందూ పత్రిక సంపాదకీయంలో వ్రాసినట్లు turn over ను పెంచి తక్కువమంది వ్యాపారస్థులను ఈ బిల్లుక్రిందకు వచ్చేటట్లు చేయడం చాలా అవసరం. నేను ప్రభుత్వాన్ని ముఖ్యంగా కోరేది ఏమంటే రు॥ 7500 లు turn over అనేది చాలా తక్కువ; దీనిని 20 వేలకు గాని 25 వేలకు గాని పెంచితే దీనివల్ల సాంఘికంగా వచ్చే bad effects కొంత తక్కువగా ఉంటాయని నేను నమ్ముతున్నాను. Law కు సంబంధించిన వ్యవహారాలు ఇందులో కొన్ని ఉన్నాయి. ఇందులో కొన్ని క్లాజుల క్రింద estimated assessment మీద ముందే పన్ను ప్రభుత్వానికి చెల్లించాలని ఉన్నది. ఇది ఎంతవరకు రాజ్యాంగ బద్ధమో చూడవలసియున్నది. ఈ విష యం ప్రభుత్వం గమనించినదో లేదో నాకు తెలియదు. ఈ సందర్భంలో కొన్ని writs High Court లో ఉన్నట్లున్నాయి. Appeals చేసేటప్పుడు estimated assessment మీద ముందే పన్ను చెల్లించాలని కూడా ఉంది. ఇది కూడా రాజ్యాంగానికి విరుద్ధమేమో అని నేను అనుకుంటున్నాను. ఈ విషయాలన్నీ న్యాయ శాఖవారు గమనించినారో లేదో తెలియదు. ఇటువంటి విషయాలను సమగ్రంగా చూడకుండా తొందరపడి బిల్లు తెస్తే తరువాత High Court లో writs వేయటం, తరువాత సవరణ చట్టాలు తీసుకురావడం జరుగవలసి ఉంటుంది. ఇప్పుడు దీనిని తొందరలో తీసుకోవలసిన కాలము తీసుకోకుండా ప్యాసు చేయాలని చూస్తున్నారనే భావం అందరిలో కనిపిస్తోంది. క్లాజువారీ చర్చలో మిగతా వ్యవహారాలు చర్చించవచ్చును కాబట్టి ఇంతటితో నేను విరమిస్తున్నాను.

*శ్రీ కె. సుదర్శనరావు (పాలవంచ):- అధ్యక్షా, కొంత మంది శాసన సభ్యులు తాము మాత్రమే పేదలను గురించి శాసన సభకు బైట ఉండే ప్రజలను గురించి ఆలోచన చేస్తున్నామని తదితరులు, ముఖ్యంగా మంత్రివర్యులు, కాంగ్రెసు పక్షంవారు ఆ విధంగా ఆలోచన చేయడంలేదని. పేదవాళ్ళ కష్టాలను గురించి మాట్లాడడం తమ monopoly మాత్రమే ననే పద్ధతిలో మాట్లాడడం సక్రమమైన పద్ధతి కాదని మనవి చేస్తున్నాను. కాంగ్రెసు

పక్ష సభ్యులలోకూడా పేద ప్రజానీకంనుంచి, రైతులనుంచి, కూలీలనుంచి వచ్చిన వారున్నారు. ఈ బిల్లుపై తర్జన భర్జనలు జరుగుతున్న సందర్భంలో కొన్ని సమస్యలు వచ్చినపుడు కాంగ్రెసు సభ్యులుకూడా విమర్శించడం జరుగుతున్నది. ఇది ఏదో తమ monopoly భావించి కాంగ్రెసు పార్టీవారు పేద ప్రజలను దోచుకుంటున్నారు; ప్రజానీకంమీద యుద్ధం చేస్తున్నారు; తామే రక్షకులమనే ప్రతి పక్షాల వైఖరి సక్రమమైనది కాదని భావిస్తున్నాను. ఈ బిల్లు ప్రభుత్వ కోశాగారాన్ని వృద్ధి చేసే అవకాశాన్ని కల్పిస్తున్నది. నయా పైసలు రావడం, వాటి క్రోడీకరణ సందర్భంలో ఆదాయం పెరగడానికి అవకాశం ఏర్పడుతున్నది. ఈ బిల్లులోని కొన్ని నిబంధనలవల్ల పేదలపై వత్తిడి ఎక్కువ అయే అవకాశం కన్పిస్తున్న మాట నిజమే. కట్టెలు, ముతక, మధ్యరకపు గుడ్డ, పంచదార, కిరసనాయిలు, బెల్లం మొదలైన సాధారణ ప్రజలుపయోగించే సామాన్య వస్తువులపై పన్నులు వేయడంతో తప్పనిసరిగా కొంత కష్టం ప్రజలకు కలుగుతుంది. ఈ పన్నును గురించి తప్పనిసరిగా ప్రభుత్వం ఆలోచించవలసియున్నది. ఈ పన్ను incidence ఎక్కడ ఉంటుంది? వర్తకులు collect చేస్తారంటే సరిపోతుందా? వర్తకుడే పన్నులు చెల్లిస్తున్నాడా? లేదు. తప్పనిసరిగా వినియోగదారు consumer మీద పడుతుంది. అంతే వినియోగదారులలో ఎక్కువ మంది పేదవారు కాబట్టి వారిమీద ఈ పన్ను భారం పడుతుంది. ఈ విషయాన్ని గమనించి ప్రజలుపయోగించే అవసర వస్తువులమీద పన్ను పడకుండా చూడడం చాలా ఉచితం. దీనివల్ల ప్రభుత్వ ప్రతిష్ఠ పెరగడానికి వీలుంటుంది. Socialist pattern of Society స్థాపించడానికి వీలుంటుంది. ఎక్కడ ఎక్కువ ఆదాయం రావడానికి వీలుంటుందో అక్కడే పన్ను విధించవలసి ఉంటుంది. ఒకవైపు పన్నులు వేయవద్దు అని చెబుతూ మరొక వైపు ఇది ఎందుకు చేయలేదు, అది ఇందుకు చేయలేదు అని ఖర్చులు చూపించడం సరియైన పద్ధతి కాదు. డబ్బు సేకరించడంలో వీలైనంతవరకు పేద ప్రజానీకంపై భారం పడకుండా చూడవలసియున్నది. ఆదాయం ఎక్కువగా వచ్చే సరుకులున్నాయి. వర్తకులలో పన్ను ఇవ్వగలిగినవారున్నారు. వారిదగ్గరనుంచి ఎక్కువ పన్ను వసూలు చేయడము సబబుగా ఉంటుంది. Conons of Taxation ప్రకారం చూస్తే పన్నులు వసూలు చేయడానికి సులభంగా ఉండాలి; ఇచ్చేవారికి కష్టం తక్కువగా ఉండాలి; administrative difficulty లేకుండా ఉండాలి. తక్కువ సంఖ్య కలిగిన ప్రజలనుంచి ఎక్కువ ఆదాయాన్ని రాబట్టే విధంగా వుండాలి. ఈ విధంగా పన్నులు విధిస్తే ప్రజలలో అశాంతి లేకుండా పోతుంది. ప్రభుత్వం ఈ విషయాన్ని గమనిస్తుందని ఆశిస్తున్నాము.

పల్లికాయనూనె సహజముగా చిల్లర దుకాణాలలో పేదవారు కొంటారు, నిజమే. దానినే గొప్పవారు కూడా కొంటారు. పెద్దపెద్ద వర్తకం చేసేవారు కొంటారు. సబ్బుల ఫ్యాక్టరీలకు కొంటారు. పల్లికాయల నూనెమీద పన్ను వెయడం మానివేస్తే గొప్పవారిమీద కూడా పన్ను పడకుండా పోతుంది. అందుచేత దానిపై పన్ను విధించడం తప్పనిసరి అవుతుంది. పల్లికాయల నూనెను గొప్పవారే కాకుండా రైతులు, కూలీలు కూడా వాడుతారు. అటువంటి సందర్భంలో పన్ను తక్కువగా వుంటేనే వీదవాళ్ళకు సౌకర్యం చేసినవాళ్ళ మవుతాము. తరువాత మిలకు బట్టపై పన్ను వేయడం చాలా చెడ్డవిషయమని భావిస్తున్నాను. మిల్లు బట్టలను వాడేవాళ్లెవరు ? మనమంతా వాడుతున్నాం. జనసామాన్యం ఎక్కువగా వాడు తున్నారు. సన్నబట్ట మీద పన్ను వేయడమా, మానడమా, రిబేటు యివ్వడమా అని ఆలోచన చేస్తున్నారు. అది వేరేసంగతి. కాని మిలుబట్ట విషయంలో మాత్రం పన్నులేకుండా చూడాలి. అన్న వస్త్రాలు జనసామాన్యానికి వీలయినంత చౌకగా అందజేయాలని ఒకవైపు ప్రయత్నం చేస్తూ మరొకవైపునుంచి వాటిపై పన్ను విధించిన యెడల ఆ చౌక చేసే ప్రయత్నం భగ్నం అవుతుంది. తక్కువకూలి రేటుతో double looms, 4 looms, 6 loomsనియోగించి ఉత్పత్తి వెల తగ్గించే ప్రయత్నం చేస్తూ మరొకవైపునుంచి ఆ మిలుబట్టలపై పన్ను విధించడానికి పూను కుంటే చౌకచేసే ఉద్దేశ్యం నెరవేరకుండా పోతుంది. తరువాత, ప్రజలంతా వాడే అగ్గిపెట్టెలపై పైసో, అరపైసో పన్నువేసి ఏమి సాధిస్తాం ? కాబట్టి పునరాలోచించి ప్రతి వీదవాడూ, "నా దగ్గర పన్ను వసూలు చేశారు!" అని అరవడానికి అవకాశం యివ్వకుండా వాళ్లను వదలిపెట్టి పదిరూపాయలెక్కువ పన్ను యివ్వగలిగిన వారి వద్ద నుంచి వసూలు చేస్తే బాగుంటుందను కుంటు న్నాను. ఈ బిల్లు బలపరచ దగినదువంటిదే. అది క్రోడీకరణ బిల్లు మాత్రమే కాకుండా వాకతాళీయంగా ప్రభుత్వానికాదాయం ఇస్తున్నది. ఇది బాగుంది. కాని కొన్నికొన్ని విషయాలు సవరణ చేస్తే తప్పనిసరిగా ప్రజలకు సేవచేసే ఉద్దేశ్యము పూర్తవుతుందని భావిస్తున్నాను.

* శ్రీ షేక్ మౌలాసాహేబ్ (ఉదయగిరి):- అధ్యక్షా ! మంత్రిగారు ప్రవేశ పెట్టిన యీ Sales Tax బిల్లును నేను బలపరుస్తూ కొన్ని సూచనలు చేయదలచాను. ఏ ప్రభుత్వమయినప్పటికీ, పన్నులు వేయనిది ప్రభుత్వం నడువదు. ఐతే మొట్టమొదట పన్నులు విధానం కాంగ్రెసు సంస్థ ఆశయమైన సోషలిజము నమూనాను దృష్టిలో నుంచుకొని తదనుగుణంగా రూపొందించవలసి వుంటుందని నేను మనవిచేస్తున్నాను. ఎన్ని తరహాల పన్నులు, ఎన్ని శాఖల వారు వేస్తున్నప్పటికీ, యివి కేవలం పేద ప్రజానీకం మీద, కూలిచేసుకునే

వాళ్ళపైన పడుతున్నపని ప్రభుత్వం గుర్తించక తప్పదు. గుర్తించాలి. అభివృద్ధి పనులను చేస్తామంటే. ఎన్ని ఆసుపత్రులు కట్టించినా. ఎన్ని ప్రణాళికలు రచించినా, ఋణాలిచ్చినా, నీటివనరులు కల్పించినా, రోడ్లువేసినా ధనవంతులకే వర్తిస్తున్నాయిగాని పేద ప్రజానీకానికి వర్తించడంలేదు. పేదలకుపయోగపడే పరిశ్రమలను తలపెట్టలేదు. వారికి బంజర్లయినా కలుగజేయలేదు.. బీదలు అనేక కష్టాలపాలైనా రనేది ప్రభుత్వం గుర్తించలేదు. అయినప్పటికీ ప్రజలు ఎన్ని పన్నులు వేసినా, కూటికి గుడ్డకు కొరత అయినా, ఆకలి ఆకలి అని అలమటించినా, పన్నులన్నీ భరించి సహకరించారు. తరువాత ప్రభుత్వ దృష్టికి యింకొక విషయం తీసుకు రాదలచాను. సోషలిజము అనేది యీ నాటి విషయముకాదు. పూర్వముకూడా వుండేది. ముస్లిం రాజుల కాలములో సోషలిజము నమూనా తీసుకు రాగలందులకు నాటి రాజ్యాంగమందేకాక యీ నాటివరకూ زکوۃ ، فطرۃ దానం ద్వారా ప్రయత్నం జరుగుతున్నది. ధనవంతులు తమ ఆస్తిని లెక్కలుకట్టి యిన్నోపంతు బీదలకివ్వాలనే ఆచారం నేటివరకువుంది. ఆ రాజ్యాలు పోయినా ఆ ఆచారం నేటివరకూ అమలులో వుంది. నిన్న రంజాను నెలలో యీ ఫిత్రా زکوۃ ، فطرۃ దానం యిచ్చే ఆచారం చూచేవుంటారు. ఈ విధంగా ధనవంతులు తమ ధనంలో కొంత భాగాన్ని బీదలకివ్వడం అనే ఆచారం ఇంగ్లీషువారి సాంప్రదాయంలోనూ, అమెరికావారి సాంప్రదాయంలోనూ వుంది. ఆధనంతో వారు బీదలకుపయోగించే ఆసుపత్రిలు, విద్యాశాలలు కట్టించి యిస్తున్నారు. ఇటువంటి సాంప్రదాయం హిందూదేశంలో యుగయుగాలుగా, యీరకంగా లెక్కకట్టి సంపత్తి దానం యిచ్చినట్టు కనబడలేదు. స్వరాజ్యం వచ్చిన తరువాత సోషలిజము నమూనా, నమూనా, నమూనా అని నాలుకతో చెబుతారుగాని హృదయంలోనుంచి వచ్చినదిగా కనుపించడము లేదు. అటువంటప్పుడు ధనవంతుల కీప్రభుత్వం రక్షణ యిస్తుంది. షాహుకారీ తత్వము, పెట్టుబడిదారీ తత్వము నిలపడానికి రక్షణ యిస్తున్నదీ ప్రభుత్వము.

శ్రీ టి. వీరరాఘవులు (కొవ్వూరు-రిజర్వుడు) :- అధ్యక్షా, ఇప్పుడు సభవారి ఎదుట నున్నది Sales Tax బిల్లు.

శ్రీ షేక్ మౌలా సాహెబ్ :- ఇదికూడా సేల్సుటాక్సుకు సంబంధించినదే. ఆదాయమునకు సంబంధించి చెబుతున్నాను. హిందూదేశములో ధనవంతుల దగ్గర దమ్మిడీ వసూలు కావడంలేదు. ఇతర దేశములో రాజ్యాలు చేసిన పద్ధతి చూచుకుని, పూర్వమునుంచి యిప్పటివరకూ వచ్చిన విధానం చూసుకుని, ధనవంతుల ఆస్తిమీదనైనా పన్ను వచ్చేటట్టు చూడకుండా, బీదలపైననే

పన్ను వేయడం చాలా విచారకరమైన విషయం. ఎన్ని పన్నులు వేసి నప్పటికీ ధనవంతులెక్కువ మంది వున్నారు. సోషలిజము నమూనాలో వాళ్లను వీరి స్థాయికి తీసుకు రావచ్చుకదా ? ఆస్తి పంచమని చెప్పను. వారిని దరిద్రులను చేయాలని చెప్పను ధనవంతులుకూడా వుండాల్సినదే. షాహుకార్లుండాల్సినదే. వాళ్ళంతట వారే బీదవాళ్ళను తమ స్థాయికి తీసుకురావడానికి ఉదారత్వం చూపించాలి. ఈ రకంగా ఆస్తిమీద నూటికింతఅని లెక్కకట్టి పన్ను వేస్తే ప్రభుత్వానికి యింకా ఎక్కువ డబ్బు వస్తుందని ఊహిస్తున్నాను. ఆ రకంగా మన ఆర్థిక మంత్రిగారు రాబోయే బడ్జెటు సమావేశంలో గనుల ద్వారా డబ్బు రప్పించి, బంజరు భూములు పేదలకు ఇచ్చి land revenue పెంచి, యీ రకంగా ఆస్తిమీద పన్నువేసి లోటు బడ్జెటు లేకుండా చేస్తారని ఆశిస్తూ మీరీ అవకాశమిచ్చినందుకు హృదయపూర్వక వందన మర్పిస్తూ విరమిస్తున్నాను.

*SRI S. RANGANATHA MUDALIAR (Ramakrishnarajupeta): Mr. Speaker, Sir, this consolidated Bill intended to integrate the laws relating to sales tax obtaining in Telangana and in Andhra, is quite welcome. I feel that this integration is the first step in the integration of other laws and that will be the means of eliminating the distinction that now exists between Andhra on the one side and Telangana on the other. Any continuance of the distinction is, in my humble opinion, an insult to the intelligence and integrity of the people of Telangana. So, the sooner the integration takes place the better for all concerned.

Sir, coming to sales tax proper, I feel that a more invidious legislation was never conceived of by man. It was first imposed in the composite Madras State by Sri Raja gopalachariar, that astute politician who said at the beginning that it was intended only as a temporary measure to make good the loss of revenue consequent on the introduction of Prohibtion. But later on when it was found that it was a most fruitful source of income, Sri C. Rajagopalachariar called it 'kamadhenu' and the same was repeated by his favourite chela, our present Finance Minister. But, whether it is 'kamadhenu' or Peedadhenu' as Mr. Sundarayya wanted to have it– I did not catch Mr. Sundarayya very correctly as I could not follow his Telugu– this measure, as a measure of taxation, has come to stay. Every State has discovered in it an ever-tasting and ever-expanding source of revenue with the result that every State in India has on its Statute Book a measure like this. In line with this discovery, the Andhra Sales Tax Enquiry Committee recommended the adoption of the two

basis systems of tax, viz. the single point and the multi-point tax. They recommended its adoption in stages having special regard for the financial means of the State and for the convenience of trade and sales tax administration. This is a matter which has been inevitably accepted by no less than the leader of the Communist Party. Members of all parties accepted the inevitability of this kind of taxation, as we see from the opening sentence of the Minute of Dissent:

> "We are forced to submit this minute of dissent, as we failed to convince the majority of the necessity to make changes with regard to many drastic provisions in the Bill."

So, the complaint of the Communist Party is with regard to certain provisions in the proposed Bill which they consider to be drastic. They have no objection to the basic principles and the necessity for any State to have a taxation measure like this. Now that sales tax has come to stay, our principal concern should be that the incidence of taxation is equitably distributed, because whatever the basic system adopted–whether it is single point or multi–point tax, the incidence is ultimately on the consumer. The tax will be levied on the minimum out–turn that may be prescribed by the State Government. Now that the incidence has passed on to the consumer, he has to pay the tax and he pays it first to the dealer, and therefore on the dealer rests the important duty of maintaining accounts and complying with the provisions relating to the administration of sales tax. And as sales tax spreads its tentacles, more and more traders will come within its grasp with the result that there will come a time when the minimum out–turn will be a thing of the past. It strikes us very hard that a petty trader should be called upon to maintain accounts. It is hard indeed, but there seems to be no other way of preventing evasion on the part of merchants. And when we speak of evasion, our temptation is only to think of merchants. But I wish to bring to your notice, Sir, that it is not only merchants, but in many cases the consumer also is responsible for evasion. The consumer often–times tells the dealer to sell without issuing bills, particularly where the rate of taxation in respect of a particular commodity is very high, and the merchant has to yield to the temptation offered by the consumer because of the fear that he may lose the customer and the customer may go to some less scrupulous dealer. Therefore, in all such cases the law must insist on the issue of bills. So far as the present enactment is concerned, I find no provision making it

compulsory for the issue of bills, nor does it contain any provision prescribing the particular form in which the accounts are to be kept or the particular form in which the stock registers have to be maintained by the merchants. At the most the Act presupposes honesty, at least as a policy, between the consumer and the dealer and if there were to be conspiracy between the consumer and the dealer, owe unto the State. Therefore, Sir, for the proper administration of the Act the co-operation of the public and the trade interests is most important. Given such co–operation, I am sure the proposed measure will work adequately and the provisions in this regard contained in clauses 28, 29, 34 and 35 are quite adequate.

But the only objection seems to be with regard to clause 30. Clause 30, I am afraid, may have to be amended by removing the odious provision relating to imprisonment from the penalties. In this respect, I would humbly request the Government to adopt wholesale the recommendation of the Andhra Sales Tax Enquiry Committee in paragraph 60 of their Report. They said :

"The Committee is of the view that the penalties provided for offences under the Act have become very inadequate and require revision. The Committee is also of the view that when the dealers are • convicted more than once, for offences of serious nature, like evasion of tax, and wilful suppression of turnover, the punishment awarded should be exemplary, if it is to have any corrective value. Hence, the recommendations are—

(a) that a provision should be made for imprisonment up to 6 months for serious offences of evasion of tax, and wilful suppression of turnover ;

(b) that prosecutions should be launched only in cases where the dealers had been penalised by the Department for such an offence previously; for such prosecutions the previous permission of the Commissioner of Commercial Taxes should be obtained ;

(c) that these cases should be tried by first-class magistrates ;

(d) that the penalties to be levied for the serious types of offences like evasion of tax, and wilful suppression of turnovar should be 1½ times the tax evaded ;

(e) that these penalties should be made recoverable under the Revenue Recovery Act ; and

(f) that the penalties levied may be paid in instalments if so permitted by the Commissioner of Commercial Taxes."

The present clause 30, places the evading dealers on the same category as ordinary felons. After all merchants are merchants and they do not belong to any particular community and members of all communities are merchants and we cannot afford to treat them as ordinary criminals. Though imprisonment is named in the Report of the Andhra Sales Tax Enquiry Committee, it is referred to only as a remedy to be restored to in the last instance as a very, very remote step. Therefore, I would humbly suggest to the Government that Clause 30 may suitably be amended on the lines suggested by the Andhra Sales Tax Enquiry Committee.

One more suggestion I wish humbly to place before the Government is that in regard to the constitution of the Appellate Tribunal, one member at least representing the mercantile interests should be appointed. That would go a long way to allay the fears of the mercantile community. I have no other suggestions to make and I thank you very much, Sir.

SRI MAHBOOB ALIKHAN (Karnool): سیری محبوب علی خان (کرنول)

صدر محترم - گورنمنٹ کی جانب سے جو سیلس ٹیکس بل (Sales Tax Bill) ایوان میں پیش ہوا ہے میں اسکی تائید کرتے ہوئے دو چار باتیں عرض کرونگا - سب سے پہلی بات تو یہ ہے کہ ابھی تک تلنگانہ اور آندھرا کو جدا ہی سمجھا جا رہا ہے کیونکہ سیلس ٹیکس تلنگانہ میں ایک شرح سے ہے اور آندھرا میں دوسری شرح سے - لیکن دونوں کے انضمام کے بعد اسکی مثال ایسی ہے کہ دودھ میں شکر ملا دیجائے - اب یہ نہیں پوچھا جا سکتا کہ شکر کہاں ہے اسیطرح آندھرا اور تلنگانہ کی مثال بھی ہونی چاہئے مگر ابھی تک یہ دیکھا جا رہا ہے کہ تلنگانہ کو علحدہ سمجھا جا رہا ہے اور آندھرا کو علحدہ ، کیونکہ ایک جگہ ساڑھے پانچ ہزار روپیے پر ٹیکس عائد کیا گیا ہے تو دوسری جگہ ساڑھے سات ہزار پر - لیکن بہر صورت دونوں جگہ بھی یہ ٹیکس غریبوں کے لیئے نہایت

تکلیف دہ ہے - بیڑی بیچنے والوں سے بھی یہ ٹیکس وصول کیا جاتا ہے - بیڑی بیچنے والوں کو ٹیکس دینے میں کوئی عذر نہیں ہے لیکن انہیں حقیقی تکلیف اسبات پر ہے کہ وہ اکونٹس (Accounts) میںٹین (Maintain) کریں اور انسپکٹر سے انہیں چیک (Check) کروائیں - یہ امور ان غریب لوگوں کیلئے تکلیف دہ ہیں - انہیں حساب نہیں آتا - وہ خود اکونٹ مینٹین نہیں کرسکتے اسلئے انہیں اب ایک منشی کو رکھنا پڑیگا - حسابات کو باقاعدہ رکھنا پڑیگا اور پھر انہیں چیک کروانا پڑیگا - حالانکہ وہ معمولی طور پر صرف اپنے کاروبار چلانا جانتے ہیں اور جو کچھ ملتا ہے اسمیں اپنی خود بسری کرلیتے ہیں - اسلئے گورنمینٹ دس ہزار سے اوپر کی آمدنی پر ٹیکس عائد کرے تو شائد غریبوں کو اس سے پناہ ملسکتی ہے - اسلئے میری گزارش ہے کہ جب تلنگانہ اور آندھرا ایک ہو گئے ہیں تو ہر علحدہ علحدہ شرح رکھنے کی ضرورت نہیں ہے - صدر محترم نے مجھے اظہار خیال کا جو موقع دیا اسکا شکریہ -

శ్రీ ఎస్. నారాయణప్ప (గూటి-జనరల్) :- అధ్యక్షా, సెలెక్టు కమిటీ వారు దీర్ఘంగా యోచనచేసి యీ సభకు సమర్పించిన జనరల్ సేల్సుటాక్సు బిల్లు మన ఎదుట వున్నది. ఈ బిల్లు విషయంలో కొన్ని సూచనలు చేయవలసిన అవసరం కన్పిస్తున్నది. ఆంధ్ర రాష్ట్రంలో 10 వేల రూ. లకు మించని టర్నోవర్‌పై యింతవరకు సేల్సుటాక్సు విధించడం లేదు. ఐతే తెలంగాణాలో 7వేల 5 వందల రూ. లకు మించితే పన్ను విధిస్తున్నారు. ఆ కారణంచేత రాష్ట్ర మొత్తం మీద యీ 7,500 రూ. ల కనిష్ట పరిమితిని అమలు జరపటానికి యీ బిల్లులో వీలు కలుగజేస్తున్నారు. చిన్న వ్యాపారస్థులకు బాధాకరంగా లేకుండా యీ పరిమితిని 10 వేలకు పెంచినట్లయితే సమంజసంగా వుంటుందని ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. ఆ విధంగా చేసినట్లయితే చిన్న వర్తకులను యిబ్బంది పెట్టకుండా పన్ను వసూలు చేయుటకు వీలుగా వుంటుంది. ఆ వ్యాపారస్థులు సక్రమంగా వ్యాపారం చేసుకోటానికి కూడా వీలుకలుగుతుంది, చిన్న వ్యాపారస్తులు అవినీతికిగాని, అన్యా

యానికిగాని దిగకుండా వుండడానికి టర్నోవర్ పరిమితిని 10 వేలకు పెంచడం ఎంతైనా అవసరం.

తెలంగాణా ప్రాంతంలో ఉర్లగడ్డ, ఉల్లిగడ్డ మొదలైన కాయగూరలపైన పన్నులేదు. ఐతే ఆంధ్రలో యిట్టివాటిమీద పన్ను విధిస్తున్నారు. ఆ పద్ధతినే యిప్పుడు తెలంగాణాలో అమలు పరచటానికి ప్రయత్నిస్తున్నారు. సామాన్య ప్రజలందరూ నిత్యం ఉపయోగించే యీ కాయగూరలపైన పన్ను విధించడం అంత న్యాయంగా వుండదుగాబట్టి ఉర్లగడ్డ, ఉల్లిపాయలపైన పన్ను తీసివేసే ప్రయత్నం చేస్తే బాగుంటుందేమోనని ప్రభుత్వంవారిని యోచన చేయగోరుతున్నాను.

పేదవాళ్ళ దగ్గరనుంచి కోటీశ్వరుల వరకు కూడా అందరూ ఆహార ధాన్యాలను వాడుకుంటారు. ఆహారం లేకపోతే జీవించడమే కష్టం. సామాన్య ప్రజలు ఉపయోగించునటువంటి జొన్న, కొర్ర, రాగి మొదలైన చిరుధాన్యాలపైన పన్ను సింగిల్ ప్లాయింట్ టాక్సుగా మార్చినందుకు చాలా సంతోషం. అది మంచిదే. కొన్ని రాష్ట్రాలలో, ప్రజాసామాన్యం ఉపయోగించే ఆహార ధాన్యాలపైన సేల్సుటాక్సు విధించరాదనే ఉద్దేశంతో ఆ రాష్ట్రాల వారు పన్ను వేయడం మానివేస్తున్నారు. అదేవిధంగా మనరాష్ట్రంలో కూడా ఆహార ధాన్యాలపై సంపూర్ణంగా పన్ను తీసివేసినట్లయితే బాగుంటుందేమో యోచించమని ప్రభుత్వం వారిని కోరుతున్నాను. ఈ విధంగా చేసినట్లయితే పేదప్రజలపై పన్ను భారం తగ్గించినవారమవుతాం. మొట్టమొదట కొత్తగా సేల్సుటాక్సును విధించే సందర్భంలో మద్యపాన నిషేధంవల్ల వచ్చే నష్టాన్ని భర్తీ చేసుకోటానికే ఆ కొత్త పన్నును విధించవలసి వచ్చింది. కాయకష్టంచేసి జీవించే వారిని రక్షించడానికి మద్యపాన నిషేధాన్ని అమలు పరచాం. ఇప్పుడుకూడా కాయకష్టంచేసి జీవించే పేదప్రజలు ఉపయోగించే చిరుధాన్యాలపైన పన్ను పూర్తిగా రద్దుచేస్తే వారి సానుభూతిని, సహకారాన్ని పొందడానికి అవకాశము కలుగుతుంది,

ఇక సేల్సు టాక్సు విధించి వసూలుచేసే సిబ్బంది గురించి మనవిచేస్తాను. వ్యాపారస్థుల లెక్కలను తణిఖీచేసి వారు పన్నులు విధిస్తూ ఉంటారు.

(Sri. S. Ranganatha Mudaliar in the Chair)

యీ బిల్లు రీత్యా జిల్లా కమర్షియల్ ఆఫీసర్ల చేతులలో ఒక అస్త్రం ఉంచారు. అది ఆటంబాంబువంటి అస్త్రం. వ్యాపారంలో దగా, అన్యాయం అరికట్టడానికిగాను యీ దారుణమైన అస్త్రాన్ని ఆ ఉద్యోగుల చేతుల్లో ప్రభుత్వముంచుతున్నది. ఐతే దీనివల్ల అన్యాయాలు జరిగే అవకాశముకూడా వుంది. వర్త

కులు తమ లెక్కలను సక్రమంగా ఉంచుటకు గాను యీ క్లాజును కొంత సవరించవచ్చు. డి. సి. టి. ఒ. లకన్న ఎక్కువ స్థాయిలో ఉండే అధికారుల చేతులలో యీ అస్త్రం ఉంచినట్లయితే న్యాయం జరగటానికి అవకాశముంది. చట్టం సక్రమంగా అమలు జరిపితే ప్రభుత్వానికి, ప్రజలకు కావలసిన ఆదాయమొస్తుంది. వ్యాపార వర్గాలు కూడా యిందుకు తోడ్పడతాయని, ప్రభుత్వంవారు వారి యిబ్బందులను తొలగిస్తారని ఆశిస్తున్నాను.

మన దేశంలో చిన్నచిన్న పరిశ్రమలెన్నో వున్నాయి. ఆలిండియా ప్లానింగ్ కమిషన్‌వారు యీ చిన్న పరిశ్రమలకు రక్షణ కలుగజేయాలని చెప్పారు. రాష్ట్రప్రభుత్వ స్థాయిలోకూడా యీ పరిశ్రమలకు ధనసహాయం, సాంకేతిక సహాయం యిచ్చి కొంతవరకు వాటిని అభివృద్ధి చేస్తున్నాయి. ఆ పరిశ్రమలకు సేల్సుటాక్సు వర్తింపకుండా చేయాలని యీ శాసనము యొక్క బంధనలనుంచి వాటికి రక్షణ కల్పించాలని కోరుతున్నాను. అందువల్ల ఆ పరిశ్రమలలో పనిచేసేవారికి ఉత్సాహం. ప్రోత్సాహం కలుగుతాయి. కాబట్టి చేనేత గుడ్డలపై ఏ విధంగా పన్నులేకుండా వాటిని మినహాయించారో అదే విధంగా యితర కుటీర పరిశ్రమలకు కూడా ప్రోత్సాహం కల్గించ వలసినదని కోరుతున్నాను. యీ కుటీర పరిశ్రమలకు, చిన్న పరిశ్రమలకు ప్రోత్సాహం కలిగించినట్టయితే నిరుద్యోగ సమస్య కూడా కొంతవరకు తగ్గుతుందని మనవి చేస్తున్నాను. ఈ విషయాలన్నీ ప్రభుత్వం గుర్తిస్తుందని ఆశిస్తున్నాను.

తరువాత licences విషయములో దానిని మూడు రూపాయలకు దించారు. అది ఒక విధంగా బాగానే ఉంటుంది. దానివల్ల ప్రతి చిన్న వర్తకుడుకూడా licence క్రిందరావడం, register చేయించుకోవడం ఏదో ఒక వర్తకుడని అనిపించుకోవడం న్యాయంగానే ఉంటుంది. కాబట్టి మూడు రూపాయలు ప్రభుత్వానికి చెల్లిస్తే అంత బాధాకరంగా ఉండదు. అయినా ఈ turnover 7,500 రూపాయలనుంచి 10,000 కు పెంచితే వర్తకునికి కొంత relief ఇచ్చినట్లు అవుతుంది. పైగా sales tax మినహాయించినటువంటి పదార్థాలుకూడా కొన్ని అమ్మకొంటే, ఆ turn overకూడా అందులో కలపి వస్తుంది. కాబట్టి రు. 10,000 వరకు turnover ఉండేటట్లు ఏర్పాటు చేస్తే బాగుంటుంది. దానివల్ల registration పద్ధతి అమలు జరపడానికి ఏమీ ఇబ్బంది ఉండదు. ప్రభుత్వానికి వచ్చే ఆదాయములోకూడా ఇబ్బంది ఉండదు. వర్తకుడుకూడా ఒక licence క్రిందవచ్చి. నేనూఒక వర్తకుణ్ణి. ఈ వ్యాపారం చేస్తున్నానని గుర్తించుకొనేదానికి వీలు పడుతుంది.

ఇక వేరుశనగ, cotton వీటిపైన వేస్తున్నటువంటి taxes కూడా ఒక విధంగా సక్రమంగానే ఉన్నాయి. అయితే వేరుశనగవిషయంలో seed మీద వేసి, ఆ తరువాతకూడా, అది నూనెగా తయారైన తరువాతకూడా, పడుతుంది. ఈ విషయాన్ని గమనించి, కొంత సవరిస్తే బాగుంటుంది. ఇది దేశం మొత్తంమీద ప్రజలు ఉపయోగించేటటువంటి పదార్థం కాబట్టి, ఆ tax ఎక్కువ భారంగా లేకుండా ఉండేటట్లు సవరిస్తే బాగుంటుంది. ఇక, పెద్ద పెద్ద ధనికులుగా ఉండి పెట్టుబడులు పెట్టినటువంటి పరిశ్రమలు, manganese ore, iron ore ఇటువంటివి ఉన్నాయి. ఆ పదార్థాలమీద ఎక్కువ సుంకము వేసేదానికి అవకాశాలు ప్రభుత్వానికి ఎంతవరకు ఉన్నాయో, కేంద్ర ప్రభుత్వము పెట్టినటువంటి నిబంధనలలో మనం ఆ పన్ను వేయవలసినటువంటి అవసరమున్నదో లేదో దానిని బాగుగా యోచించి, maximum ఎంత వేసేదానికి వీలవుతుందో అంత వేసేదానికి ప్రయత్నం చేస్తే దానివలన ప్రభుత్వానికి అదనంగా ఆదాయం రావడానికి వీలుంటుంది. అటువంటి ప్రయత్నం తప్పకుండా చేసి, పన్నులు చెల్లించు కొనేటటువంటి శక్తి, సామర్థ్యాలు కలిగినటువంటి వర్గాలపైన పన్నులు వేసి, పన్ను కట్టేందుకు వెనుక పడేటటువంటి ప్రయత్నం ఎవరుకూడా చేయకుండా శాసనంద్వారా దాన్ని అరికట్టి, ప్రభుత్వానికి పూర్తి ఆదాయం వచ్చేటటువంటి మార్గాలను అన్వేషించడమే పన్ను వేసేటటువంటి విధానము. తరువాత అధికార శాఖలో పనిచేయునటువంటి అధికారులు సక్రమంగా అక్కడకూడ పనిచేయడం లేదని ప్రభుత్వానికి complaints వస్తున్నాయి. మనం ల సిబ్బందిపైన ఎంత నమ్మకము, విశ్వాసము ఉంచినామో వారి చేతుల్లో ఎంత అధికారాన్ని ఉంచినామో, అది అధికారులు బాగా గుర్తించి ప్రజల వద్ద తాము చేయవలసినటువంటి వ్యవహారాన్ని విధిగా నిర్వర్తించి ప్రభుత్వానికి సక్రమమైన ఆదాయాన్ని సంపాదించే విధంగా వారుకూడా పనిచేస్తే చాలా బాగుంటుంది. ఈ శాఖ చాలా ఉత్తమోత్తమమైనటువంటిది. ప్రజలలో వెంట వెంటనే బాధ కల్పించి ద్వేషము వగులు కొల్పేటటుంటి ప్రయత్నాలు చేసేందుకు అవకాశాలు ఇందులో ఎన్నో ఉన్నాయి. అటువంటివాటికి ఉద్యోగులు తావు ఇవ్వకుండా ప్రజలతో సక్రమంగా మెలగి ప్రజాభిప్రాయాన్ని, ఆమోదాన్ని పొంది, ప్రభుత్వమునకు వచ్చే ఆదాయాన్ని పోగొట్టకుండా జాగ్రత్తగా మెలగవలసినటువంటి బాధ్యత అధికార వర్గాలపైన ఉంటుందనే విషయం గమనించి సక్రమంగా దీనిని అమలు పరచి నట్లైతే ప్రభుత్వానికి రావలసినటువంటి 9 కోట్లే కాదు, ఇంకా ఎక్కువ ఆదాయం వచ్చి మన బడ్జెటు లోటును భర్తీ చేసుకొనేందుకు వీలుంటుంది. కనుక అటువంటి

మార్గాలను అన్వేషించి, మంత్రివర్గమువారు పెట్టినటువంటి అభివృద్ధి ప్రణాళికలకు కావలసినటువంటి ధనాన్ని సంపాదించే ప్రయత్నాలు చేస్తారని ఆశిస్తూ శెలవు తీసుకొంటున్నాను.

శ్రీ టి. అంజయ్య (అరమూరు) :- అధ్యక్షా, రెండు రోజులనుంచి ఈ sales tax మీద చర్చలు అవుతున్నాయి. ఈ సందర్భంలో కొన్ని సంగతులు మీ ముందర పెట్టాలని అనుకొంటున్నాను. Sales tax ఎక్కువ చేయాలని, ఈ బిల్లు తీసుకొని రావడం వలన ప్రజలకు చాలా కష్టం కలుగుతుంది. ప్రజలు మమ్మలను అడుగుతారు. "ఏమయ్యా మీకు వోటు ఇచ్చినందుకు మాపైన పన్ను ఎక్కువవేయించారే" అని. దానికి జవాబు చెప్పదానికి మాకు కష్టంగా యుంటుంది. Sales tax లో 9 కోట్ల లాభము రావాలని ప్రభుత్వము ఒక బిల్లు మాముందు పెట్టినది. కాని 9 కోట్లు ఆదాయం ఎట్లారావాలి. దేని మీద పన్నులు వేయాలి. దేనిమీద వేయకూడదు. అనే విషయాలు ఆలోచించవలసి ఉంటుంది. చిన్నచిన్న వస్తువులు, ఉల్లిగడ్డ. బెల్లము, ఇటువంటి వస్తువులమీద కూడ, taxes వేసినట్లైతే చాల కష్టంగా యుంటుంది. పెద్దపెద్ద ఆఫీసర్లజీతాలు, డైరెక్టర్ల జీతాలు. సెక్రిటరీల జీతాలు, మంత్రుల జీతాలు, ఇవేమో అట్లనే ఉంటున్నాయి. కాని ప్రజలమీద మాత్రం taxes ఎక్కువ వేసి డబ్బు సంపాదించాలంటారు. ఈ విధంగా ప్రజలమీద ఎక్కువ taxes వేసే బదులు పెద్దపెద్ద ఆఫీసర్ల జీతాలు ముందు తగ్గించుకొంటే మంచిది. ఆ విధంగా వాళ్ళజీతాలు తగ్గించు కొన్నట్లైతే. ప్రజలముందుకుపోయి మేము చెప్పేదానికి కూడా వీలుంటుంది. ఈ విధంగా దేశ శ్రేయస్సుకై డైరెక్టర్లు సెక్రిటరీలు, మంత్రులు వాళ్ళ జీతాలను తగ్గించు కొన్నారు. కనుక మీరు కూడా కొంతపన్ను ఇవ్వండి, అని ప్రజలతో అనడానికి వీలుంటుంది. తరువాత sales tax విషయంలో మాకు చాలా time ఇవ్వవలసి ఉంటుంది. ఇది ప్రజలముందు పెట్టి వారి అభిప్రాయాన్ని తీసుకోవాలని అభిప్రాయపడుతున్నాము. ఆ విధంగా చేయాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

*శ్రీ రావి నారాయణరెడ్డి:- అధ్యక్షా : దాదాపు రెండు రోజులనుంచి ఈ బిల్లుపైన చర్చ జరుగుతూ వున్నది. ఈ బిల్లు చాలా ముఖ్యమైనదనే విషయంలో ఎవరికీ అభిప్రాయభేదము వుండదు. కాని దృక్పథంలో మాత్రమే భేదము వుంటుంది. మంత్రిగారు ఏ కారణంచేత యిది ముఖ్యమైనదని భావిస్తున్నారో ఆ కారణంచేతనే యిది ముఖ్యమైనదని మేము భావించక పోవచ్చును. ప్రభుత్వము ఈ బిల్లుద్వారా 9 కోట్ల రూపాయలు సంపాదించుకొని ప్రభుత్వ ఆదాయాన్ని పెంచుకునేందుకు యిది చాలా ముఖ్యమైన బిల్లుగా వాదించవచ్చు. దీనిని ముఖ్యమైన బిల్లుగా భావించినప్పటికీ కొంత ఆందోళన చెందవలసి

వస్తుంది. ఎందుకంటే- ఈ 9 కోట్లలో అత్యధిక భాగము బీద ప్రజలనుంచి వసూలుచేయబడుతుంది. అంతేగాకుండా Sales Tax ద్వారా 9 కోట్ల రూపాయలు వసూలు చేయబడుతుంది అంటే దీనిని ఆశ్చర్యంగా చూడవలసి వుంటుంది. తొమ్మిది కోట్ల రూపాయలు సామాన్యమైన మొత్తం కాదు. అంటే భూమిపైన ఎంత పన్ను వసూలు అవుతున్నదో, అంతపన్ను ఈనాడు ఈ Sales Tax నుంచి వసూలుచేసేందుకు ప్రభుత్వము ప్రయత్నిస్తున్నదని దీనివలన తేటతెల్లమవుతున్నది. ఈ విషయంలో ఇంకా కొద్దిగా విపులంగా మాట్లాడేముందు ఒక మిత్రుడు వేసిన ఒక విసురుకు మాత్రం సమాధానం తెలియజేయవలసిన అవసరం ఉన్నదని అనుకొంటున్నాను. అటువైపునుంచి ఒక మిత్రుడు మేము కొందరు • బీదప్రజలయొక్క కష్టాలను తీర్చేందుకు గుత్త తీసుకున్నారనే విధంగా చౌకరకంగా మాట్లాడారు. ప్రతిపక్షం తరపున ముఖ్యంగా కమ్యూనిస్టు- P. D. F. Block తరపున వారికి కలిగిన ఈ అభిప్రాయము సరికాదని మనవిచేస్తున్నాను. ప్రతి విషయంలోనూ ప్రభుత్వాన్ని ఎదిరించడమే కర్తవ్యంగా మేము పెట్టుకోలేదు. బీదప్రజలకు మేము గుత్త తీసుకున్నట్లుగాని, లేక యితర పక్షాల సభ్యులు, కాంగ్రెసు సభ్యులందరు ధనవంతులనిగాని మేము ఎన్నడూ చెప్పలేదు. మా విధానం స్పష్టంగానే వున్నది. ఎప్పుడు మేము ప్రభుత్వాన్ని బలపరచ జాలుతామో అప్పుడు బలపరుస్తాము. ఎప్పుడు ప్రభుత్వాన్ని విధిగా ఎదిరించవలసిన అవసరమున్నదని అనుకొంటామో అప్పుడు తప్పకుండా ఎదిరిస్తాము. కనుక మా policy ఆ విధంగా అర్థంచేసుకుంటారని- అనవసరంగా అటువంటి చౌకరకమైన విసురులు విసరకూడదని మనవి చేస్తున్నాను.

దీనిపైన చర్చలు కొంతవరకు సక్రమంగానే జరుగుతున్నాయని నేను అనుకొంటున్నాను. ఎందుకంటే తమ పార్టీ discipline ప్రకారం బిల్లును బలపరుస్తున్నప్పటికినీ కూడా ఎంతో మంది కాంగ్రెసు మిత్రులు ప్రతిపక్ష సభ్యులు ప్రకటించిన అభిప్రాయాలనే వారుకూడా ప్రకటించారు. అత్యధిక భాగం కాంగ్రెసు మిత్రులు కూడ అదే అభిప్రాయం ప్రకటించారనేది, నిన్నటినుంచి జరిగిన చర్చ స్పష్టం చేస్తున్నది. అయితే ఈ 'బిల్లును మొదటినుంచి చదివి, దీనిని గురించి ఆలోచించినపుడు ఒక విషయం స్పష్టంగా కనబడుతోంది. ఒకటే ఆదుర్దా, పన్నులు ఎలా పెంచాలా అనే ఆదుర్దా, కనబడుతోంది. అంతేకాదు, శ్రీ కళా వెంకటరావు గారు మాట్లాడుతూ చెప్పారు—consolidation మాట అటుంచి, ముఖ్యంగా యిప్పుడు నయాపైసాలు వచ్చిన అవకాశం తీసుకొని, ఆ ప్రకారం మార్పు చేయుటలో 80 లక్షలకు ఆదాయం పెంచుతామని వారి అభిప్రాయం స్పష్టంగా ప్రక

టించారు. అయితే Taxation గురించి ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాన్ని ప్రతిపక్షం తరపున, మా పార్టీ తరపున తప్పకుండా ఖండించక తప్పదు. ఈ ప్రభుత్వ taxation విధానంలో radical గా మార్పు రావలసి యున్న దనేది స్పష్టమైన విషయం. ధనవంతులనుంచి పన్నులు వసూలుచేసి కేంద్ర ప్రభుత్వం వారు తీసుకువెళ్ళుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు బీదప్రజలపైన పన్నులువేసి Budget ను balance చేయుటకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తున్నది. ఈ సందర్భంలో ఒక విషయం ఆలోచించవలసియున్నది. కేంద్రప్రభుత్వంవారు వేసే పన్నులు ధనవంతులపైన పడుతున్నాయనికాదు. పంచవర్ష ప్రణాళికలు చదివి కేంద్రప్రభుత్వంయొక్క taxation policy నేను అర్థంచేసుకున్నంతవరకు, అది equitable distribution అన్నారు. సాధ్యమైనంతవరకు ధనవంతులపైన పన్నులు వసూలుచేయుట వారి పాలసీ అని ప్రకటించారు. అది అమలు జరుగుతున్నదా లేదా అనేది వేరే విషయం. ఆ పరిమితిలో ఉండయినా, రాష్ట్రప్రభుత్వాలకు, పన్నులువేయుటకు వేరే మార్గాలు లేవా అని మంత్రిగారికి సవినయంగా మనవిచేస్తున్నాను. దాదాపు ఈ రు. 9 కోట్లలో ధనవంతులనుంచి ఎంత వస్తున్నది? బీదప్రజల జీవితావసర వస్తువులనుంచి అత్యధికభాగం వసూలు అవుతున్నది. పన్నులు రాబట్టుటకు యింకా వేరే మార్గాలు లేవా? మార్గాలు ఉన్నాయి. దానికి ప్రభుత్వ దృక్ప థములో మార్పురావలసి యుంటుంది. ఈ విధంగా బీదప్రజలమీద పన్నులు వేసి. రాష్ట్ర ప్రభుత్వాలు వారి బడ్జెటును పూర్తిచేసే విధానములో radical గా మార్పు రావలసి యుంటుంది. ఆ మార్పు రానిదే మిత్రులు socialistic pattern of society స్థాపించుటకు ప్రయత్నిస్తున్నారనేది నేను అర్థముచేసు కోలేను. సోషలిస్టు సమాజస్థాపన లక్ష్యమని అందరికీ తెలుసు. కాని ఈ taxation policy లో మార్పు రానిదే, దయచేసి socialism ను గురించి మాట్లాడవద్దని మిత్రులకు మనవిచేస్తున్నాను. ఈ నాడు దేశంలో socialism నెలకొల్పదలచుకుంటే ప్రధాన విషయం ఒకటి ఉన్నది. అది డబ్బు కాదు. ప్రజలయొక్క సహకారం మనం పొందనిదే ఈ నాడు సోషలిస్టు సమాజ మును స్థాపించలేము. మన రాష్ట్రములోనే కాదు. మొత్తం భారత దేశంలో ఇప్పుడున్న taxation policy వల్ల socialism స్థాపించ గలుగుతామా అంటే, నావద్ద negative గా జవాబు దొరుకుతున్నది. మిత్రులు అన్నట్లు బీదప్రజలయొక్క జీవితావసర వస్తువుల మీద. -- ఉప్పు, పప్పు, చింతపండు, బియ్యం వీటిపైన- పన్నులు ఎక్కువ చేసి సోషలిజంను సాధించాలని వారు కలలు కంటూంటే, అవి సక్రమమైన కలలు కావని, ఆ విధానం సరైన పునాదులమీద ఆధారపడి లేదని మనవి చేస్తున్నాను.

ఇంకొక విషయంకూడా నేను ఈ సందర్భంలో మనవి చేయక తప్పదు. విశాలాంధ్ర ఉద్యమము, కాంగ్రెసు మిత్రులు, మనమందరమూ కలిసి నడిపించాము. అది చరిత్రలో ఒక భాగముగా ఉండిపోయినది. అయితే నాకు తెలిసిన విషయం, ఆనాడు మధ్యతరగతి ప్రజలు, ప్రధానంగా ఉద్యోగులు, ఆ ఉద్యమమును వ్యతిరేకించారు. అయితే విశాలాంధ్ర వస్తే, తెలంగాణా రైతులపై పన్నులు తగ్గుతాయని మాత్రం, స్పష్టంగా నినాదం తీసుకు వెళ్ళాము. కాని ఈ నాడు రైతాంగం నిరాశ చెందుతోంది. Consolidation సమస్య వచ్చినప్పుడు–అది అన్ని రంగాల లోను జరగాలి, కాని జరుగుటలేదు. తెలంగాణా రైతాంగం యొక్క పరిస్థితి ఏమిటి ? అది స్పష్టంగా అందరిముందు ఉన్నది. వారు యిక్కడ ఉండిన జాగీర్దారీ, ఫ్యూడల్ విధానముతో నలిగిపోయి ఉన్నారు; ఆర్థికంగా బలహీనంగా ఉన్నారు; అది వ్యవసాయం,తదితర అన్ని రంగాలలో కనబడుతుంది. ఇంతకు పూర్వం ఉండిన రామకృష్ణారావుగారి ప్రభుత్వం, తెలంగాణాలో taxation ఒక saturation point కు వచ్చిందని, కేంద్ర ప్రభుత్వానికి అర్పించిన రిపోర్టు ఉన్నది. తెలంగాణా ప్రజలు పన్నులు భరించే స్థితిలో లేరు. ఇప్పుడు దీనిలో అత్యధిక భాగం రైతాంగంపై పడబోతోంది. అటు వంటప్పుడు ప్రజలముందుకు వెళ్ళి ఏమిచెప్పవలెను ? విశాలాంధ్ర వచ్చింది; దానివల్ల పన్నులు అధికమౌతున్నాయని రైతులు భావిస్తే అది వ్యతిరేక పరిణామాలు కలిగించేదిగా ఉంటుంది. అంటే నా ఉద్దేశ్యం ఆంధ్రప్రజల మీద పన్నులు వేయాలనికాదు. పన్నుల విషయం ఆలోచించేటప్పుడు అక్కడా, ఇక్కడా కూడా ఉండే సామాన్య ప్రజల సంగతి ఆలోచించాలి. సుందరయ్యగారు మాట్లాడు తున్నప్పుడు కొందరు మిత్రులు వారిని అపార్థం చేసికొన్నట్లు కనిపిస్తుంది. ఒక విషయం వారు స్పష్టంగా చెప్పారు. సేల్సు టాక్సు విషయంలో, సామాన్యప్రజలు, బీదప్రజలు, వాడుకునే జీవితావసర వస్తువులను tax చేయవద్దని చెప్పారు. కాని, అసలు సేల్సుటాక్సు ఉండ కూడదని, పూర్తిగా ఆ principles ను వ్యతిరేకిస్తున్నామని వారు చెప్పిన దానిలో నేను అర్థంచేసుకున్నంత వరకు లేదు. సేల్సుటాక్సు ఉండాలి. కాని అది ఎవరిపైన వేయాలి, ? అది వారు స్పష్టంగా చెప్పారు. ఆ సంద ర్భంలో ఒక అమెండుమెంటు కూడా యిచ్చినది ఉన్నది. Luxury goods పైన పన్ను ఎక్కువగా వేయండి. సామాన్య ప్రజల జీవితావసర వస్తువులు బియ్యం, జొన్నలు, ఉప్పు, మిరపకాయలు – వీటిమీద వేసి వారిభారం ఎక్కువ చేయకండి. వారు ఆ బరువును మోయలేరు. వారి ఆర్థిక విధానం చాలా లోపభూయిష్టంగా ఉన్నది, వేస్తే వారిమీద చాలా తక్కువ , వేయాలి.

దానికి ఒక అమెండుమెంట్ పంపారు — ఒక నయాపైసా single point tax వేయాలనే విధంగా సూచించారు.

ఈ జనరల్ విషయాలు ఎక్కువగా మనవిచేయకుండా ఒక విషయం స్పష్టంగా చెబుతాను. మొత్తంపైన ఈ taxation విధానం ఆందోళనకరంగా ఉన్నది. ప్రజాస్వామ్యం వచ్చింది, పన్నులు ఎక్కువ వేస్తున్నారని ప్రజలు అంటున్నారు. గ్రామ పంచాయితీల సమస్య తీసుకుంటే, గ్రామ పంచాయితీలను ఎన్నుకున్నప్పుడు వారికార్యక్రమం పన్నులతో ప్రారంభం అవుతుంది. ఈ పన్నులు అన్ని బీదప్రజల పైన పడుతున్నాయనేది గమనిస్తే, యిదిచాలా ఆందోళనకరంగా ఉంటున్నది. కనుక రాష్ట్ర ప్రభుత్వం యొక్క taxation policy లో fundamental గా మార్పు రావలసి యుంటుందని మనవిచేస్తూ యితర విషయాలకు వెళ్తాను.

ఈ బిల్లులోని ప్రధానమైన విషయాలలో కొన్ని మార్పులు చేయవలసి ఉన్నది. క్లాజువారీ చర్చలలో, మా అమెండుమెంట్సు వచ్చిన సమయములో ఆ విషయాల గురించి వివరంగా మాట్లాడే అవకాశం ఉంది. కాబట్టి కొన్నివిషయాలు మాత్రమే మీకు మనవిచేస్తాను. మొదటి విషయము ఏమిటంటే, యీ మల్టిపుల్ పాయింట్ సిస్టమ్ పూర్తిగా పోవాలి. అది వెంటనే పోవాలని చెబుతున్నాను. నేను టాక్సేషన్ ఎంక్వయిరీ కమీషన్ రిపోర్టు చదివాను. దాంట్లో యీ రెండు సిస్టమ్స్‌పైనా చాలా ఎకాడమిక్‌గా డిస్కస్ చేశారు. సింగిల్ పాయింట్ టాక్సేషన్‌కు అనుకూలమైన వాదనలు ఇవి, వాటికి ప్రతికూలమైన వాదనలు ఇవి, అని వివరంగా ఆ రిపోర్టులో వ్రాయబడినవి. అవంతా చూస్తే నాకు చాలా అన్‌రియల్‌గాను, అర్థం లేనిదిగాను అగుపడింది. ఏ పరిస్థితుల్లో కూడా, మల్టిపుల్ పాయింట్ టాక్సు సిస్టమ్, సింగిల్ పాయింట్ కంటె ఉత్తమమైనది కాదనే నా అభిప్రాయము. కాని సింగిల్‌పాయింట్ టాక్సు సిస్టమ్‌ను ప్రభుత్వం అమలుజరుపలేదు. ఈ ప్రభుత్వం సింగిల్ పాయింట్ టాక్సేషన్ వ్యతిరేకించేందుకు ఒకే ఒక కారణమున్నదనేది నాకు స్పష్టంగా కనిపిస్తోంది. సింగిల్ పాయింట్ టాక్సు వేస్తే ప్రభుత్వానికి పెద్దవర్తకులతో సంబంధం ఉంటుంది. ఈ పన్నులు ఎగవేయకుండా వారి పైన ప్రభుత్వము తీవ్ర చర్యలు తీసుకోవలసి ఉంటుంది. ఈ సిస్టమ్‌లో ఒక ప్రమాదం ఉన్నది. సింగిల్ పాయింట్ సిస్టమ్ ఉన్నప్పుడు, ఒకడు డబ్బు ఎగవేయదలచుకొంటే కొన్ని లక్షలు ఎగవేయజాలతాడు. వాళ్ళకు వ్యతిరేకంగా ప్రభుత్వం చర్యలు తీసుకోలేక తమ అసమర్థతను ఆ స్వరూపంలో కప్పిపుచ్చుకొనేందుకు మల్టిపుల్ పాయింట్ టాక్సు సిస్టమ్ ఒకటి పెట్టారు. ఆ ఎంక్వయిరీ కమీషన్ రిపోర్టును నేను ఎంత చదివిచూచినా, దాంట్లో వాదనలు

తప్ప మరేది నాకు కనుపించలేదు. ఏ పరిస్థితులలో కూడా, యీ మల్టిపుల్ పాయింట్ టాక్సు పద్ధతి ఆచరణ యోగ్యమైనది కాదని చెబుతున్నాను. పైగా అది ప్రజలకు కూడా చాలా నష్టదాయకమైనది. సామాన్య వర్తకులకు కూడా చాలా నష్టదాయకమైనది. వారిపైన చాలా రిప్రషన్ వచ్చేఅవకాశం ఉన్నది. రిప్రషన్ వస్తే అది వర్తకులపైననే రావాలి. పన్నులు ఎగవేయకుండా ప్రభుత్వం వారిపైన తీవ్రమైన చర్యలు తీసుకోవాలి.

పోతే టర్నోవర్ విషయం ఒకటి ఉన్నది. ఈ టర్నోవర్ రు. 7,500కు దింపటం సరైనది కాదు. ఇదివరకు పదివేలు ఉంటే ఇప్పుడు రు. 7,500 కు దింపటం చాలా అన్యాయమని భావిస్తున్నాను. దీనివలన సామాన్య వర్తకులకు అన్యాయము జరగటానికి అవకాశము ఉన్నది. అందువలన టర్నోవర్‌ను 20 వేల వరకైనా పెంచవలసి ఉంటుంది. యీ సంగతి నిన్న సుందరయ్యగారు చెప్పారు. అదే సంగతిని నేను తిరిగి చెబుతున్నాను.

ఇంకొక విషయమేమిటంటే, జీవితావసరవస్తువులమీద పన్నులు వేయవద్దని అంటున్నాను. నా ఉపన్యాసముయొక్క భావము అదే. బియ్యముపైన పన్ను మినహాయించే అవకాశం లేదు. అట్లాకాకుండా వాటిమీద పన్ను బొత్తిగా లేకుండా పోవాలి. కనీసం నామమాత్రమైన పన్నును వేసి వాటిని చౌకగా బీదప్రజలకు లభించేటట్లు ప్రయత్నం చేయవలసి ఉన్నది. ఈ విషయం గురించి నేను ఇదివరకే మనవిచేసియున్నాను కాబట్టి, తిరిగి ఇప్పుడు దీనిని గురించి వివరంగా చెప్పవలసిన పనిలేదు. కాబట్టి ప్రభుత్వముయొక్క టాక్సేషన్ పాలసీలో చాలా తీవ్రమైన మార్పు రావలసి యుంటుంది.

తరువాత విషయం, పీనల్ క్లాజెస్ గురించి చెబుతాను. ఈ పీనల్ క్లాజెస్ గురించి ప్రభుత్వం చాలా జాగ్రత్తగా ఆలోచించాలి. దానిని గురించి మా పార్టీ తరఫున సుందరయ్యగారు వివరంగా మాట్లాడారు. దానికి సంబంధించిన ఒక అమెండ్‌మెంటుకూడా పంపించారు. ఏదో ఒక ప్రత్యేకమైన పరిస్థితులలో ఒక ప్రత్యేకమైన నేరమునకు జైలు శిక్ష పెట్టవలసినదే గాని, సామాన్య పరిస్థితులలో జైలు శిక్ష ఉండటం సరైంది కాదు. పేద వర్తకుల మీద కానీండి, చిన్న వర్తకులమీద కానీండి, లేక సామాన్య ప్రజానీకంమీద కానీండి, ప్రతి చిన్నదానికీ జైలు శిక్ష అని అంటే, మనము వాళ్లను చాలా అన్యాయము చేసినవారమవుతామని నేను ఖచ్చితంగా అభిప్రాయపడుతున్నాను. కాబట్టి నేను మంత్రిగారిని ఒకటి ప్రార్థించదలచుకొన్నాను. ప్రభుత్వం ఎంతవరకు ప్రజలకు మేలు చేస్తారు, "ఎంతవరకు ప్రభుత్వముయొక్క పాలసీ మారుతుంది", అనేది నాకు విశ్వాసం లేదు గాని, మొత్తం మీద ప్రభుత్వంయొక్క విధానం సక్రమంగా నడవాలంటే- దేశం ఉన్నతి

కావాలంటే, ఏ ఆదర్శం కొరకైతే మీరు మేము పోరాడుతున్నామో, ఆ సోషలిజం భారతదేశంలో స్థాపించబడాలంటే, యీ రాష్ట్ర ప్రభుత్వంయొక్క టాక్సేషన్ విధానంలో చాలా రాడికల్‌గా, తీవ్రమైన మార్పులు రావలసి ఉంటుంది. ప్రభుత్వం ఇటువంటి బిల్లులను తెచ్చేటప్పుడు ప్రజలను దృష్టిలో పెట్టుకోవలసి ఉంటుంది. బీద ప్రజలు అసలు పన్నులే చెల్లించకూడదని నా అభిప్రాయం కాదు. బీద ప్రజలు ఇవాళ పన్నులు చెల్లిస్తూనే ఉన్నారు. అబ్కారీ పన్ను చెల్లిస్తున్నారు. భూమి పన్నుకూడ అత్యధిక భాగము గానే చెల్లిస్తున్నారు.

ప్రభుత్వం ఆదాయాన్ని పెంచుకొనేదానికి చాలా మార్గాలున్నాయి. నేను ఒక విషయం మనవి చేస్తాను. ఎగ్రికల్చరల్ ఇన్‌కంటాక్సు తెలంగాణాలో వేశారు. అది ఆంధ్రలో లేదు. ఈ ఎగ్రికల్చరల్ ఇన్‌కంటాక్సు తెలంగాణాలో అమలు జరుపబడుతోందా అంటే లేదు. బీద ప్రజలమీద పన్ను వేయడానికి ప్రభుత్వం ఎంత ఆదుర్దా చూపిస్తున్నారో, అంత ఆదుర్దా ఎగ్రికల్చరల్ ఇన్‌కంటాక్సు వసూలు చేసేదానికి చూపించడం లేదు. తెలంగాణాలో అది దాదాపు అమలు జరగటం లేదు. గత సంవత్సరం ఎగ్రికల్చరల్ ఇన్‌కం టాక్సు ఎంత వసూలు అయిందో మంత్రిగారు చెప్పగలరా. తెలంగాణాలో ఎగ్రికల్చరల్ టాక్సబుల్ కెపాసిటీ గలవారు లేరు అని అంటే నేను ఏకీభవించలేను. తెలంగాణాలో ఎగ్రికల్చరల్ టాక్సును పేరుకు మాత్రమే పెట్టారు. అది ఏ మాత్రం అమలు జరగటం లేదు. కాని భూస్వాములు బాగానే పండించుకొంటున్నారు. ఎంతైతే లిమిట్ పెట్టారో దానికి నాలుగు రెట్లు పండించి ఆదాయాన్ని సంపాదించుకొంటున్నారు.

డాక్టర్ బి. గోపాలరెడ్డి:- ఎగ్రికల్చరల్ ఇన్‌కంటాక్సువల్ల 5 లక్షల రూపాయలు వస్తున్నవి.

శ్రీ రావి నారాయణరెడ్డి :- ఐదు లక్షలు ఒక పెద్ద విషయం కాదు. తొమ్మిది కోట్ల రూపాయలు ఈ సేల్సుటాక్సువల్ల సంపాదిస్తున్నారు. ఆ ఎగ్రికల్చరల్ టాక్సులో ఎంత ఇవేజన్ జరిగిందో మాకు తెలుసు. జిల్లాలో ఒక చిన్న ఆఫీసరు ఉంటాడు. ఆయనకు ఏమి జరుగుతుందో తెలియదు. ఐదు లక్షలు ఆదాయం వస్తోందంటే నాకు చాలా ఆశ్చర్యం వేస్తుంది. మంత్రిగారు ఎగ్రికల్చరల్ ఇన్‌కం టాక్సు ఐదు లక్షలు వస్తోందని చెప్పే బదులు ఐదు కోట్లు వస్తోందని చెబితే చాలా బాగుండేది. ఎగ్రికల్చరల్ ఇన్‌కంటాక్సు ద్వారా నిజంగా ఐదు కోట్ల రూపాయలు వచ్చే అవకాశాలు ఉన్నాయి. సరిగ్గా, సక్రమమైన లెక్కలు తయారుచేస్తే, వసూలుచేస్తే ఐదుకోట్ల రూపాయలు వచ్చే అవకాశం

వున్నది. ఆంధ్రలోకూడ యీ ఎగ్రికల్చరల్ ఇన్‌కంటాక్స్ ప్రవేశపెట్టడం గురించి ఎందుకు ఆలోచించలేదో తెలియదు. ప్రభుత్వం తలచుకొన్నట్లయితే తాము అనుసరించే విధానములో ఒక విధమైన రాడికల్ మార్పులు తేదలచు కొంటే, మార్గాలు లేకపోలేదు. ఆదాయాన్ని పెంచటానికి సేల్సు టాక్సు వేయటం మార్గమన్న విషయాన్ని మేము మాత్రము అంగీకరించటము లేదు. అందుచేత మంత్రిగారు యీ విషయాలన్నీ శ్రద్ధగా ఆలోచించాలని సవిన యంగా మనవిచేస్తూ, నాకు మాట్లాడేందుకు యీ అవకాశం యిచ్చినందుకు అధ్యక్షులకు నా కృతజ్ఞతలు అర్పిస్తూ నా ఉపన్యాసమును ముగిస్తున్నాను.

*శ్రీ డి. రామబ్రహ్మం(కుప్పం):- అధ్యక్షా ! నేడు చర్చింపబడుతున్నటువంటి యీ సేల్స్ టాక్స్ బిల్లును ఆమోదిస్తూ దీనిలో కొన్ని సూచనలు చేయదలచు కొన్నాను. ప్రస్తుతం యీ సేల్స్ టాక్స్ సిబ్బంది వర్తకులను పెడుతున్న బాధలు అందరూ ఎరిగినదే. ఈ విషయం గురించి ప్రభుత్వపక్షంవారు, ప్రతి పక్షంవారూ కూడ యీ సభలో చెప్పటం జరిగింది. ముఖ్యంగా ఇప్పుడు మన ప్రభుత్వానికి రావలసినటువంటి ఆదాయమును ఎవరైతే ఎగగొట్టు తున్నారో, వారిని శిక్షించడానికిగాని, వారినుంచి ఆదాయాన్ని రాబట్టడానికిగాని, ప్రభుత్వ సిబ్బంది ఏ మాత్రం శ్రద్ధ చూపటంలేదు. సంతలలో చిన్న చిన్న అంగళ్ళు పెట్టుకొని అమ్ముకొనేటటువంటి చిన్న వర్తకులను వీరు బాధిస్తు న్నారు. ఈ బాధకు తట్టుకోలేక చిన్న వర్తకులు ప్రభుత్వంపైన అనేక విమ ర్శనలు చేస్తున్నారు. రోజుకు అయిదు రూపాయలు మొదలుకొని పది రూపా యల వరకు అమ్మకొనే చిన్నచిన్న వర్తకులను యీ బిల్లులో ఎగ్జంప్ట్‌చేయ మని చెబుతున్నాను.

ఇంకో సంగతేమంటే, పదివేలు ఆదాయం కాకుండా పదిహేను వేలకు దానిని పెంచే అవకాశాన్ని కల్పించాలని నేను ప్రభుత్వానికి మనవి చేసు కొంటున్నాను. జొన్నలు, రాగులు, సజ్జలు మొదలైన వాటిపైన కూడ రెండు నయాపైసలు సేల్సుటాక్సు విధించిఉన్నారు. దీనిని మన ప్రభుత్వము ఎగ్జంప్ట్ చేయాలని కోరుతున్నాను. మన ప్రక్కన ఉన్న మైసూరు ప్రభుత్వము కూడ మిల్లెట్స్‌పైన సేల్సుటాక్సు లేకుండా మినహాయించారు. మన ప్రభుత్వంకూడ బీద ప్రజానీకం వాడుకొనే మిల్లెట్స్‌ను ఈ సేల్సుటాక్సు నుంచి మినహాయిం చాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. లగ్జరీ గూడ్సుపైన పన్ను విధించారు. వీటిపైన ఇంకో నయాపైస ఎక్కువ వేసినా ఫరవాలేదు. వంటచెఱకు పైన. మిల్లెట్స్‌పైన సేల్సుటాక్సు మినహాయించి, అందుకు పరిహారంగా ఈ లగ్జరీ గూడ్సుమీద ఎక్కువ పన్ను వేస్తే బాగుంటుంది. ఆ విధంగా మిల్లట్స్‌ను సేల్సుటాక్సు నుంచి మినహాయిస్తే బాగుంటుందని నా అభిప్రాయము. ఇప్పుడు

కొబ్బరికాయల మీద సేల్సుటాక్సు ఉన్నది. సింగిల్ పాయింటు టాక్సును కొబ్బరికాయలమీద వేశారు. కొన్ని ప్రాంతాల్లో ఈ కొబ్బరికాయలు ఎక్కువగా పండుతాయి. అటువంటి జాగాల్లో ఈ పన్ను పర్తించేటట్లు చూడాలిగాని, చిన్నచిన్న దుకాణములలో కొబ్బరికాయలు అమ్ముకొనేవారికి లెక్కలు కట్టే విధానంలో చాలా చిక్కులు ఏర్పడుతున్నాయి కాబట్టి కొబ్బరికాయలమీద సేల్సుటాక్సు మినహాయించాలని నేను మనవి చేస్తున్నాను.

మోటారు వెహికిల్సు మీద ప్రభుత్వం sales tax విధిస్తున్నారు. ఈ టాక్సు విధించడములో మన పొరుగు రాష్ట్రములను గూడ సంప్రదించి ఆ రాష్ట్రములలోను, ఈ రాష్ట్రములోను ఒకేవిధమైన టాక్సు ఉండేటట్లుగా చేయవలసి ఉంటుంది. కాకపోతే ఒక రాష్ట్రములో ఉన్న టాక్సుకు ఇంకొక రాష్ట్రములో ఉన్న టాక్సుకు తేడాలు ఉండేటట్లయితే ఒక రాష్ట్రములో కొని ఇంకొక రాష్ట్రమునకు తెచ్చి, టాక్సునుంచి తప్పించుకోటానికి ప్రయత్నిస్తారు. ఉదాహరణకు మనకు పొరుగు రాష్ట్రము అయిన మైసూరు రాష్ట్రములో ఉన్న బెంగుళూరులో మోటారును కొని, మన రాష్ట్రములోనికి తెచ్చి sales tax నుంచి తప్పించుకోటానికి ప్రయత్నించటానికి వీలు అవుతుంది గనుక, అన్ని రాష్ట్రములలోను సరిసమాన టాక్సు ఉండేటట్లు చూడాలి. పొరుగు రాష్ట్రములో ఈ టాక్సురేటు తక్కువగా ఉంటే. మన రాష్ట్రములో ఎక్కువగా ఉంటే, ఈ హెచ్చుటాక్సు కట్టకుండా తప్పించుకుంటారు గనుక టాక్సు అన్నిచోట్లలోనూ ఒకేవిధముగా ఉండేటట్లు చేయడము మంచిది.

ఇదిగాక రాష్ట్రములో చిన్నచిన్న వ్యాపారస్తులకు licence fees మూడు రూపాయలు పెట్టియున్నారు. నిజానికి ఈ చిన్నచిన్న వ్యాపారస్థులు labour colonies లో కొట్లు తీసుకొని, అక్కడకు సరకులు తీసుకొనిపోయి అణా, బేడా లాభము సంపాదించుకుని జీవిస్తున్నారు ఇలాంటివారికి account maintain చేయటానికి శక్తిసామర్థ్యములు సాధారణముగా ఉండవు. ఏదో చిల్లర సరకులు అమ్ముకుని జీవించేవారు అయినందునను, కొద్దిగా సరుకులు నెత్తి మీద పెట్టుకొని మోసుకునిపోయి అమ్ముకునేవారు అయినందునను, వారిని ప్రభుత్వానికి కావలసిన విధముగా accounts పెట్టి చూపమని కోరడములో న్యాయము లేదు. అందువల్ల అలాంటివారిని ఈ యాక్టునుంచి మినహాయింపు చేయాలని అంటున్నాను. వారు చేసేది చిన్న వ్యాపారము కనుక, వారిని ఈ licence fees కట్టమని అడగడము, accounts తెమ్మని కోరడము, ఇది చేయకపోతే వారిని harass చేసి ఇబ్బందిపాలు చేయడం బదులు ఏదో wholesale గా ఇంత అమ్మకము అని గాని, మరొక విధముగా గాని వారికి ఒక విధమైన relief ఇవ్వడము న్యాయముగా ఉంటుందని సూచిస్తూ, అధ్య

శీలవారు నాకు ఈ అవకాశము ఇచ్చినందులకు వారికి నా కృతజ్ఞత తెలుపుతూ విరమిస్తున్నాను.

శ్రీ పి. శ్రీరాములు (దుగ్గిరాల) :- అధ్యక్షా, ప్రస్తుతము ఈ సభవారి ఎదుట ఉన్న ఈ Sales Tax Bill ను ప్రత్యేక బిల్లుగా మంత్రిగారు తేవడములో, సోదర సభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయలు చూస్తే, ఎవరికినీ ఎట్టి భేదాభిప్రాయాలు లేవు. అయితే ఈ tax ను పెంచే విషయములోగాని, వేసే విషయంలో గాని ఉత్పత్తిదార్లకు గాని, dealers కు గాని sales tax కట్టేటప్పుడు ప్రభుత్వము చూపవలసిన వ్యత్యాసమును గురించి మాత్రమే మనము ఆందోళన పడుతున్నాము. మన ఆర్థిక మంత్రిగారికి ఈ ఆర్థిక శాఖ ఉన్నప్పటినుంచి, వారికి ఈ టాక్సులను విధించడము ఒక hobby గా ఉంటూఉన్నది. వారు తెచ్చే ప్రతి tax bill కూడా hobby గానే ఉన్నట్లే కన్పిస్తున్నది. ఈ విషయము వారికి hobby గానే వుంటుందని అందరికినీ తెలిసిన విషయమే.

డాక్టర్ బి. గోపాలరెడ్డి :- Hobby కాదు. అది నా profession.

శ్రీ పి. శ్రీరాములు :- వీరు ఈ బిల్లును ప్రతిపాదించడములో వారి కోరిక ప్రకారము వారి ఆధ్వర్యము క్రిందికి ఈ శాఖ రావడము సంతోషకరమైన విషయము. ఇటీవల వారు Home Minister గా ఉన్నను, మరల వారి క్రిందికే ఈ ఆర్థిక శాఖ రావడము వారిని అభినందించ వలసియున్నది. ఈ sales tax వేసే సందర్భములో, అది పెంచడములో రాష్ట్రములో ఉత్పత్తి అయ్యే, ప్రజలకు అవసరమైన వస్తువులు ఏవేవి అయితే ఉన్నవో వాటిమీద పన్ను వేసేముందు, ఈ వస్తువులు ఉత్పత్తి అయ్యే ప్రాంతములలో మంత్రిగారు ఒక పర్యాయము పర్యటన చేసి, ఉత్పత్తిదార్లు, ముఖ్యంగా చిన్నచిన్న వర్తకులు పడేటటువంటి అగచాట్లు, ఉత్పత్తిదార్లు ఎకరానికి ఎంతెంత పెట్టుబడి పెట్టితే, ఈ వస్తువులు ఉత్పత్తి అగుచున్నవో, వారికి ఏవిధంగా ఆ యా సమయములలో ఉండే ధరలనుబట్టి ఎంతెంత గిట్టుబాటు అవుతున్నదో, ఉత్పత్తిదార్లకు dealers కు ఉండేటటువంటి కష్టనిష్ఠూరములు అన్నివిధాల పరిశీలించి, వారి అనుభవమును గ్రహించి ఈ టాక్సును విధించడము మంచిది. కనీసము ఏ సంవత్సరమునకు ఆ సంవత్సరము కాకపోయినను, కనీసము గత మూడు సంవత్సరములలోనో, అయిదు సంవత్సరములలోనో వారుపడిన అగచాట్లు దర్యాప్తుచేసి ఆ కష్టముల దృష్ట్యా ఒక నిర్ణీతమైన అభిప్రాయమునకువచ్చి ఈ tax ను విధిస్తే మంచిది. వాస్తవానికి నాకుముందు మాట్లాడిన శ్రీ రావి నారాయణరెడ్డిగారు చెప్పినట్లు, luxury articles కు సంబంధించినంతవరకు, వాటిపైన ఎక్కువగా టాక్సు విధించి ప్రజలు ప్రతిదిన

మనూ ఉపయోగించే వస్తువులమీద తగ్గిస్తే మంచిది. ఆ విధముగా చేస్తే ప్రభుత్వానికి వచ్చే పెద్దనష్టము ఏమీఉండదు. ఇదిగాక నేనొక ఉదాహరణ చెప్పదలచాను. ప్రజలు ముఖ్యావసరముగా ఉపయోగించే కాఫీ గాని, పోక చెక్క, నశ్యము, పొగాకు, సిగరెట్లు, చుట్ట ఇలాంటివి పేదవారి దగ్గరనుంచి భాగ్యవంతులు కూడా ఉపయోగించే వస్తువులే. ఇలాంటి వాటిమీద ప్రభుత్వము హెచ్చుగా టాక్సు విధించినట్లయితే, ముఖ్యంగా చుట్ట, సిగరెట్లు, నశ్యము ఇవి ఉపయోగించేవారికి కొంతవరకైనా దురభ్యాసములైనను అరికట్ట జేసిన వారమగుదుము. ఇలాంటివి ఆరోగ్యానికి భంగకరమే గనుక వీటిమీద ఎక్కువ టాక్సు వేసినను ఎవరికినీ ఎట్టి అభ్యంతరము ఉండదని నా నమ్మకము. ఇవి తప్ప నిత్యము వాడుకొనే వస్తువుల మీద టాక్సు తగ్గించాలని నా అభిప్రాయము. ఈ విధముగా చేస్తే, పేద ప్రజలకు సహాయము చేసినట్లవుతుంది. అంతేకాని గోపాలరెడ్డిగారికి ఇష్టమని చెప్పి ఉల్లిపాయలమీద ఎక్కువ పన్ను వేశామని చెబితే, అది కొంచెము క్షమించటానికి వీలు లేనటువంటి విషయముగా ఉంటుంది. ఉల్లిపాయలే కాదు, కూరగాయలు, ఉర్లగడ్డలు, వీటి అన్నింటిమీద ఈ sales tax పెంచుతూపోతూ ఉంటే, సామాన్య ప్రజలలో ఆందోళన పెరగటానికి అవకాశము ఉంటుంది. అయితే ప్రభుత్వానికి ఆదాయము పెంచవలసిన అవసరమున్న మాట నిజమే కాని, మనకు ఉన్న అన్ని కోరికలు తీరటానికి ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా అవకాశము లేదు. నేను చెప్పేది Luxury articles మీద ఎక్కువగా tax వేసి, తక్కిన వాటిమీద తగ్గించమని అంటున్నాను, అందుకు మేమందరము అంగీకరిస్తున్నాము. ఒక్క విషయము మాత్రము ఈ సందర్భములో చెప్పదలచాను. ఈ బిల్లులో పసుపుమీద రూపాయకు ఆరు నయాపైసలు విధిస్తున్నారు. ఇటీవల ఆర్థిక మంత్రిగారు పసుపు పండే ప్రాంతాలలో పర్యటన చేసివచ్చారు. పసుపు పండించేవారి యొక్క కష్టములను ఇదివరకే వారిదృష్టికి తేవడమైనది. గత మూడు సంవత్సరములలో పండిన పసుపు ఎంతో, ఈ సంవత్సరము పండిన పసుపు ఒక్కొక్క ఎకరములో ఎంత తేడాతో పండినదో గుర్తించవలసి యున్నది. ఇదివరకు పసుపు ధర ఎంతఉన్నదో, ఈ సంవత్సరము ఎంత ఉన్నదో గుర్తించాలి. ఈ సంవత్సరము ధర బొత్తిగా పడిపోయినది. ఒక్కొక్క ఎకరములో పండించే పసుపుకు ఎంత పెట్టుబడి పెట్టవలసి యున్నదో కూడ గుర్తించి, దానికి తగిన పంట, దానిమీద ఖరీదు ఎంతెంత వ్యత్యాసములతో ఉన్నదో చూడండి. ఇలాంటి దానిమీద ఎక్కువగా టాక్సు వేస్తే, ఉత్పత్తిదార్లు భరించలేరు. పెట్టుబడికి తగిన పంటగాని, ధరగాని లేదు. ఇలాంటి అనుభవములన్నీ మంత్రిగారి దృష్టికి తెచ్చాము. అయితే ఆర్థిక

మంత్రిగారి ధోరణి అంతాచూస్తే, "ఎక్కడైనా బావ అని అనండి కాని, పసుపు దగ్గరకు వచ్చేటప్పటికల్లా బావ అని అనవద్దని" అంటున్నారు. ఇది వారియొక్క సహజ గుణముగ కన్పిస్తున్నది. ఇప్పటికి మూడు సంవత్సరముల నుంచి పసుపు ఎకరమునకు ఒక్కొక్కటికి రెండుపుట్లు, మూడుపుట్లు పండటమే కాకుండా ఖరీదు కూడ పుట్టి ఒకటికి ఇదివరలో 300 రూపాయలు ఉంటే అది ఈ సంవత్సరము 90 రూపాయలు, నూరు రూపాయలకు తగ్గిపోయింది. ఉత్పత్తిదార్లు ఈ నష్టము భరించే స్థితిలో లేకుండా ఉన్నారు. ఒక్కొక్క సంవత్సరము రెండు మూడు పుట్లే కాదు, పది పుట్లవరకు పండేది. అలాంటిది ఈ సంవత్సరము బొత్తుగా తగ్గిపోయింది. ధరకూడా పడిపోయింది. ఎంత పెట్టుబడి పెట్టితే, అంత ఆదాయము వస్తూంటే, ప్రభుత్వము ఎంత పన్ను వేసినా అభ్యంతరము ఉండదు. కాబట్టి ఈ విషయములన్నీ ఆర్థిక మంత్రిగారు గుర్తించవలసిన అవసరమున్నది. ఈ టాక్సు విధించడములో ఈ పంటనుబట్టి, ధరనుబట్టి విధించవలెను గాని, కేవలము గుడ్డితనముగా రూపాయికి ఆరు నయాపైసలు అని ఒక uniform rate విధిస్తే, రైతులు ఎంతదెబ్బ తింటారో గుర్తించాలి. ఈ టాక్సు కేవలము ఉత్పత్తిదార్లే చెల్లించవలసి యుంటుంది గనుక, రైతులు పడే కష్టములదృష్ట్యా, ఈ టాక్సును కొంతవరకు తగ్గిస్తే మంచిదని మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. ఉత్పత్తి అయ్యే ప్రతి వస్తువుమీద టాక్సు విధించేది ఉత్పత్తినిబట్టి టాక్సు వేస్తే, కొంతవరకు సహాయకారిగా ఉండగలదు. ధరల స్థిరీకరణ జరిగేటంతవరకైనా గత మూడు సంవత్సరముల పంట దృష్టిలో పెట్టుకుని ఈ టాక్సును విధించేటప్పుడు సమగ్రమైన దృష్టితో ఆలోచించి విధించవలసిందిగా కోరుతున్నాను. కాబట్టి ఈ టాక్సును తగ్గించటానికి పునఃపరిశీలన చేయవలసిందిగా కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీ బి. రత్నసభాపతి (బద్వేలు):- అధ్యక్షా, ఈ Sales Tax Bill పైన యిప్పటికి రెండు రోజులుగా చర్చలు జరుగుచున్నవి. ఈ tax విధించడములో దీని యొక్క స్వభావము, ప్రభుత్వముయొక్క విధానము భారతదేశము మొత్తము మీద నైతేనేమి, పూర్వము ఆంధ్రరాష్ట్రములోనైతే నేమి యిది సమగ్రంగా ఉండేటట్లుగా మార్చాలనే ఉద్దేశ్యంతో ఎన్నో విచారణలు జరిగినవి. ఇదివరకు మనము ఆంధ్రరాష్ట్రములో ఉండగా ఒక బిల్లును తేవడమైంది. దానిపైన కొంత చర్చ జరిగింది. ఇంకను దీనికి ఒక సమగ్రమైన విధానము కుదిరినట్లు కన్పించదు. ఇంకను చర్చలు జరుగుచునే యున్నవి. చర్చలు జరుగుచున్నప్పటికినీ సభ్యులు కాని, రాష్ట్రములో ఉన్న వాణిజ్య సంస్థలుకాని, లేకపోతే దానికి సంబంధించిన శాస్త్రజ్ఞులుకాని, మేధావులుకాని, ఏవో చర్చలు రజప

డమే కాని దీనికి ఒక నిర్దుష్టమైన నిర్ణయానికి రాలేకపోతున్నారు. ఏదైనా ఒక మూలసూత్రమును నిర్ణయించి, దాని కనుగుణముగా ఒక బిల్లును తయారు చేసి యింతవరకు ప్రభుత్వం తీసుకుని రాలేదు. దేశము మొత్తముమీద ప్రభుత్వపక్షనాయకులు, అనగా కాంగ్రెసు నాయకులు అనుకోండి, వారు దీనికి రాజకీయంగా కావలసిన సిద్ధాంతాలను ఉపన్యాసములద్వారా తెలియ జేస్తున్నారు. దేశములో Socialistic Pattern of Society స్థాపించుకొనడానికి యిది ఒక నమూనా అని మౌలానా ఆజాద్ సాహెబుగారు చెప్పినట్లుగానైనా ఆ వ్యవస్థను స్థాపించుకోటానికి ఒక నిర్ణీతమైన సిద్ధాంతమును మనము ఏర్పాటు చేసుకోలేకపోతున్నాము. ఈ వ్యవస్థస్థాపనకొరకు ప్రజలు దినదినము ఎదురుచూస్తూ, ఘోషిస్తున్నారు, కాని నా అభిప్రాయములో త్వరితగతిని ఆ వ్యవస్థను స్థాపించుకునేటట్లు కన్పించడములేదు. భారతప్రభు త్వముకాని, రాష్ట్రప్రభుత్వాలుగాని యీ వ్యవస్థస్థాపనకు చేసిన ప్రయత్నము ఏమీ లేదని స్పష్టముగా కన్పిస్తున్నది. అసలు మొట్టమొదట యీ పన్నులు వేసే విధానములో కొన్ని ముఖ్యమైన మూలసూత్రాలు మనకు అవసరమని అందరికీ తెలిసిన విషయమే. అందులో ప్రత్యేకించి మనదేశములో సాంఘిక వ్యవస్థను, ఆర్థిక వ్యవస్థను చూస్తే, ముందు వ్యక్తులయొక్క ఆదాయములో హెచ్చు తగ్గులు చాలా ఉన్నవి. వీటిని ముందు మనము సరిజేసుకోవలసి యున్నది. వ్యక్తులయొక్క ఆదాయములో హెచ్చు తగ్గులు లేకుండా Socialistic Pattern of Society స్థాపనకు అనుగుణముగా ఒక సిద్ధాంతమును సమ కూర్చుకోటానికి ముందు, యీ పన్నుల విధానము సరిదిద్దుకోవలసియున్నది. మనదేశంలో ఉన్నటువంటి జాతీయ ఆదాయంలో ఒకభాగం జనాభా లోని 62°/。కు, ఇంకొక భాగం 33%కు, మిగిలిన ఒక భాగం తక్కిన 5°/。కు వస్తున్నది. మన జాతీయ ఆదాయాన్ని 3 భాగాలుగా చేస్తే, జనాభాలో 62°/。 ఒక భాగంపైన ఆధారపడి ఉన్నది. 33°/。 ఇంకొకభాగంపైన ఆధారపడి ఉన్నది. ఇకమిగిలిన 5°/。 మూడవ భాగమును అనుభవిస్తున్నారు. జాతీయాదా యంలో రెండు భాగాలు కలిసి 95°/。కు వుంటే, మన economic strings అన్నీ మిగిలిన 5°/。 చేతులలో ఉన్నవి. ఇది ఈ రోజు ఉన్నటువంటి distribution of national income. Socialistic Pattern of Society ని స్థాపించాలనే ఉద్దేశ్యము ఉన్నట్లయితే ఈ disparty ని తగ్గించాలి. ప్రజ లలో అత్యధిక సంఖ్యాకులు కష్టపడి సంపాదిస్తున్నారు. వారియొక్క జీవిత ప్రమాణాన్ని పెంచడానికిగాను ఏ విధమైనటువంటి ప్రయత్నము జరగలేదు. ఇటువంటి ప్రయత్నం జరగడానికి ప్రధమంగా మనకు ఉన్నటువంటి అవ కాశం ఏమిటంటే tax లు వేయడం. ఈ tax లు వేసే విధానాన్ని పూర్తిగా

సమీక్షచేసి చూస్తే, ఆ విధమైనటువంటి ఆర్థిక వ్యవస్థను స్థాపించేదానికి ఏ విధంగాను ఉపయోగ పడకపోవడం అటుంచి, 100కి 95 మంది కష్టపడే వాళ్ళకు, మధ్యరకం వారికి, పేద ప్రజలమీద పన్నులు ఎక్కువగా వేయ డానికి ఉపయోగపడుతోందేగాని 5% national economy అంతా చేతులలో పట్టుకున్నవాళ్ళమీద ఏ విధంగా కూడా పన్నులు పడడంలేదు. ఒకవేళ పడినా అది ఈ 95% వాళ్ళకే shift చేస్తున్నారు. వాళ్ళు స్వంతంగా income tax కట్టుకున్నా గవర్న మెంటు తరఫున వాళ్లు ఎంత కడుతున్నారో అంతకు నాలు గింతల ఆదాయం వస్తున్నది. Financial corporations, Industrial trusts వంటి వాటిద్వారా వాళ్ళకు కావలసినటువంటి ధనసహాయం వస్తోంది. కనుక ఈ ఆర్థిక విధానాన్ని మార్చడానికి మీరు చేసినది ఏమీ లేకపోగా, Socialist సిద్ధాంతాన్ని స్థాపించాలనేటటువంటి దాంట్లో వున్న నిజం బైటపడు తోంది. చాలమంది ప్రభుత్వపార్టీ సభ్యులు చెప్పారు- ప్రతిపక్షపార్టీ వారంతా మాట్లాడినది కేవలం రాజకీయ ఉదేశ్యంతోనని, రాజకీయ అభిప్రాయాలు ప్రచారం చేసుకోడానికిగాను ప్రజలను గురించి మాట్లాడుతున్నారు అని. మళ్లీ వారే "మేముకూడా ప్రజల కొరకే ప్రయత్నం చేస్తున్నా"మని చెప్పారు. కేవలం విమర్శన చేయాలనే ఉద్దేశ్యంతో చేస్తే దానికి ఎవరూ అభ్యంతరం చెప్పరు. ప్రతిపార్టీవాళ్లు కూడా అధికారపార్టీవారి సూచనలను మొట్టమొదట బలపరిచినా తరువాత చేసినటువంటి విమర్శనలన్నీ వున్నాయి, అవన్నీ Sales Tax Bill లో ఉన్న Provisions నన్నిటినీ oppose చేస్తూ వాటన్ని టిని సవరించాల్సిందని తెలియజేశారు. ఎవరెన్ని విమర్శనలు చేసినా ఈ Provisions లో ఎన్ని ఇబ్బందులు ఎన్ని కష్టాలు ఉన్నాయో, ఏ విధంగా ప్రజాస్వామ్యానికి దెబ్బ తీస్తుంది, దీనివల్ల వాళ్ళ సిద్ధాంతాన్ని నెరవేర్చడానికి వారాశించినటువంటి వ్యవస్థను స్థాపించడానికి ఉపయోగ పడుతుందా లేదా అని ఆలోచన చేయాల్సిఉన్నది. గోపాలరెడ్డిగారు ఆర్థిక మంత్రిగా ఈ బిల్లు తీసుకొచ్చినా వారుచెప్పే argument ఒక్కటే. మనకు budget కొరతగా ఉన్నది. దానిని భర్తీ చేసుకోవాలి. అభివృద్ధి కార్యక్రమాలను పెంచాలి అంటే డబ్బుకావాలి. అందువలన ఈవిధంగా భూమిపన్ను, Sales Tax వేయడం తప్ప మరోమార్గం కన్పించడంలేదు అన్నారు. ఈ taxation విధానాన్ని సమీక్షచేసి ఒకపథకాన్ని ఏర్పాటుచేయటంకొరకు చాలామంది వ్యక్తులను, మేధావులను విదేశాలనుంచి పిలిపించారు. వారిలో కార్లీ డార్లిన్ ఒకరు. అంతకు మునుపుకూడా చాలామంది వచ్చారు. వారందరు విమర్శ చేసి చూశారు. వారేమిచెప్పారో గమనించారా అని నేనుప్రశ్నిస్తున్నాను. ఈ ప్రభుత్వం గాని, మరేప్రభుత్వంగాని, పూర్వకాలంనుంచి శతాబ్దాల తరబడి

విధిస్తున్నటువంటి ఈ పన్ను విధానమును పూర్తిగా సమీక్షచేసి. అందులో ఉన్న లోటుపాట్లను గమనించి వాటిని సవరించి ఇప్పటి ఆధునిక పరిస్థితులలో ఏవిధమైనటువంటి విధానం అవసరమో ఆలోచించి అటువంటి దానినితయారు చేయుటకు ఏమైనా ప్రయత్నం చేసినదా ? అంటే అటువంటిదేమి కన్పించ డంలేదు. ఇప్పుడు గోపాలరెడ్డిగారు చెప్పినట్లు Planning Commission వారుగాని, Government of India వారుగాని "డబ్బుకావాలి, ధనం సేకరిం చాలి" అని అనడం మనం వింటున్నాం. రెండవ పంచవర్ష ప్రణాళికకు కావల సినటువంటి ధనంలో 450 కోట్ల రూపాయలు పన్నులమూలంగా రావలెనని వారు తెలియజేశారు. పన్నుల మూలకంగాను, deficit financing వల్లను ఇంకా ఇతర sources వల్లను వచ్చేడబ్బుకాక ఇంకా 450 కోట్ల రూపాయలు కొరతఉంటుందని చెప్పారు. దీనినంతా అధికంగా పన్నులువేసి సేకరించాలి అన్నారు. మొత్తం 850 కోట్ల రూపాయలు పన్నులమూలకంగా రావలెనని Covernment of India వారు Planning Commission వారు చెబుతు న్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థికమంత్రిగారైన గోపాలరెడ్డిగారు "budget లో ఇంకా కొరతఉన్నది, అదికూడా తీర్చాలి" అంటున్నారు. వీటన్నింటికి కావలసిన ధనాన్ని సేకరించడానికి మార్గం ఒకటే వారికి కన్పిం చింది. అవి పన్నులు ఎక్కువ వేయడం. Budget కు, అభివృద్ధి కార్య క్రమాలకు కావలసినది, Planning Commission వారు కోరినది అంతా కూడా ఈ పన్నుల మూలకంగానే వసూలు చేయదలచుకున్నారు. పన్నులు మూలకంగా వసూలు చేయదలచుకున్నారేగాని, చేసినందువల్ల కలిగే కీడు లేమైనా ఆలోచనచేశారా అని అడుగుతున్నాను. ప్రభుత్వానికి కావలసినది ధనం, దానిని సేకరించడానికి చేసేటటువంటి ప్రచారాలలో, ప్రయత్నాలలో మొట్టమొదటిది Small Savings Schemes. ఈ విషయంలో ప్రతి Minister గాని, వాళ్ళ యంత్రాంగానికి సంబంధించిన వారుగాని ప్రతిచోటకుపోయి మధ్యతరగతివాళ్ళను, రైతులను "అందరుకూడా savings చేయాలి. Savings చేసి దానిని ప్రభుత్వానికి అందచేసి దానివల్ల అభివృద్ధి కార్యక్రమాలకు పెంపకం చేసుకోడానికి ప్రయత్నంచేయాలని" చెబుతున్నారు. వేసేటటువంటి ప్రతిపన్నుకూడా మధ్యతరగతి వాళ్ళపైన చిన్నచిన్న రైతులపైన పడుతోంది. వాళ్ళు కొనుగోలు చేయవలసిన వస్తువులధరలు పెరిగిపోతున్నాయి. కోతలు అయి పంట పూర్తిఅయినతరువాత చాల తక్కువధరకు ధాన్యం అమ్మడు పోతోంది అప్పుడు అతనికి ఎక్కువధర రావడంలేదు, అమ్మకం అయిన తరువాత నిలవచేసి వర్తకులు ధరలుపెంచి పట్టణాలలో ఉండే consumers కు ఎక్కువధరకు అమ్ముతున్నారు. అందువలన పట్టణాలలో ఉండే మధ్యతర గతి వాళ్లు ఎక్కువధరలుపెట్టి ధాన్యం కొనాల్సివస్తున్నది. వాళ్ళకు వచ్చేఆదా

యం సరిపోకుండా ఉన్నది. ఇప్పుడు రైతుకు రావలసినటువంటి ఆదాయం రాకుండా తక్కువ ఆదాయం వచ్చినందువల్ల వాళ్ళకు కావలసినటువంటి ఖర్చులకే సరిపోతుంది. మధ్యతరగతివాళ్లు, towns లో ఉండేటటువంటివాళ్ళు, రైతులు ఆవిధంగా కష్టపడుతూఉంటే వాళ్ళు కొనుక్కోవలసిన వస్తువుల మీదే ఎక్కువగా పన్నులు వేయడంవల్ల వాళ్లకు మిగలబోయేది యేమిటి? ఈ రోజులలో towns లో ఉండే మధ్యతరగతి వాళ్ళకుగాని, రైతులకుగాని మిగిలేవంటూ ఏమిలేకుండా ఉండటం జరుగుతోంది. ఈ small savings లో complete గా thorough failure అని ప్రభుత్వ పక్షమువాళ్ళే చాలామంది ఒప్పుకుంటున్నారు. ఆవిధంగా Capital accumulation కావాలనుకునేటట్లయితే పన్నులవిధానంలో కొంతమార్పు తీసుకువచ్చి, మధ్యతరగతి వాళ్ళపైన, చిన్నరైతులపైన పన్ను పడకుండా ఉండే అవకాశం కల్పించాలి. పెద్దపెద్ద శాస్త్రజ్ఞులుకూడా విమర్శచేసి higher rate of taxation వల్ల Capital accumulation దెబ్బతీస్తుందని తెలియజేశారు. 1948 వ సంవత్సరం నుంచి 1953 వరకు ప్రైవేటురంగంలో Industrialists కు వచ్చినటువంటి లాభాలను లెక్కవేశారు. 1948 వ సంవత్సరంనుంచి 1953 వరకు వాళ్లకు వచ్చినటువంటి లాభంలో 18% ఎక్కువ పెరిగిందని వారు తెలియజేశారు. ఇది నిజమే కావచ్చు. ఈ 18% కూడా industrialisation expansion కు వినియోగించాలని చెప్పి అందులో ఏ ఒక పర్సంటో, 1–1/2 పర్సంటో తప్ప మిగతా అంతా కూడ పారిశ్రామికాభివృద్ధికి ఉపయోగించకుండా దాచి పెట్టడంజరిగింది. దానికి ఒక్కటే కారణమని శాస్త్రజ్ఞులుచెప్పారు. మిగతా కారణాలు చాలవుండవచ్చు. అందులో ముఖ్యంగా "rate of taxation ఎక్కువ అయినందువల్ల గిట్టుబాటు కావడంలేదు. కనుక expansion చేయాల్సిన అవసరంలేదు. మనకులాభాలురావు కనుక ఎందుకు చేయాలి" అనే ఉద్దేశ్యంతో చాలామటుకు capital రావడంలేదు, అని కూడా వారు తెలియజేశారు. ఈ కారణమును ప్రభుత్వంగాని, లేక Enquiry Commission గాని, examine చేసినట్లు కన్పించడంలేదు. దీనివల్ల ప్రభుత్వానికి కావలసిన ధనం రాకుండా పోవడానికి కూడా చాల అవకాశం ఉన్నది. కనుక ఇది Government జాగ్రత్తగా ఆలోచన చేయాల్సినటువంటి విషయము.

శాస్త్రజ్ఞులు ఇంకొక విషయంగూడా చెబుతున్నారు. అది ఏమిటంటే "సాధ్యమైనంతవరకు అధికసంఖ్యాకులు ఉపయోగించేటటువంటి వస్తువులపైన చాల తక్కువరేట్లతో tax వేయాలి. తక్కువరేట్లు వేయడంవల్ల consumption దెబ్బతినదు. ఎక్కువ consumption వస్తుంది. consumption

ఎక్కువఅయ్యేకొద్దీ ప్రభుత్వానికి ఎక్కువ ఆదాయం రావడానికి అవకాశం ఉన్నది". ఆ సిద్ధాంతాన్ని, ఆ సూత్రాలను పేటినీకూడా ప్రభుత్వంవారు అమలు జరుపలేదు. ఈ విషయం ప్రభుత్వంవారు పూర్తిగా examine చేయవలసిన అవసరమున్నదని తెలియజేస్తున్నాను. అనేకమైన చిన్నచిన్న వస్తువులున్నాయి. Sugar ఉన్నది. ఇది ప్రతి సామాన్యమానవునికీ అవసరమైన వస్తువు. అందరూ చక్కెర కావాలని అంటున్నారు. దేశం మొత్తంలో మధ్యతరగతివారుకూడా చక్కెరను ఎక్కువగా ఉపయోగించడం జరుగుతున్నది. ఇప్పుడు ఈ sugar పైన ప్రభుత్వంవారు వేసిన పన్నును లెక్కచూస్తే, ఇప్పటి రేటుప్రకారం 200 పౌన్లుగల bag కు 7 రూ॥లు పడుతున్నది. దీనిపైన మళ్ళీ 11.25 రు॥లు excise duty పడుతున్నది. ఒక sugar bag ఖరీదు 95 రూ॥లు అయితే అందులో 26 రూ॥లు excise duty గానూ, సేల్సుటాక్సు ద్వారానూ పోతోంది.అంత ఎక్కువపన్ను వేసినందువల్ల consumption దెబ్బ తింటుందా లేదా అనేదికూడా ఆలోచించాలి ముఖ్యంగా చక్కెరను అన్నితరగతులవారు ఉపయోగిస్తున్నారు. కనుక దానిపై పన్ను ఎంత తక్కువఅయితే consumption అంత ఎక్కువ కావడానికి అవకాశం ఉటుంది.

మన దేశములోని అధిక సంఖ్యాకులు తీసుకొనే ఆహారంలో nutrition value చాలా తక్కువగా ఉన్నదని, మనం తీసుకునే diet లో చక్కెర చాలా తక్కువగా ఉన్నదని, Health Experts పరిశోధనలు చేసి తెలియజేశారు. Nutrition value ను ఎక్కువ చేయాలంటే, చక్కెర ఉపయోగాన్ని ఇంకా ఎక్కువ చేయాలంటే, ప్రజల అందరకూ అందుబాటులో ఉండే ఖరీదులో ఉండేటట్లు చేయవలసిన అవసరం ఉన్నది. 95 రు. ల ఖరీదు గల bag లో Central Government కు Sales Tax 26 రు. లు పోతుంది. ఇటువంటి పరిస్థితులలో ఇది ప్రజలకు అందుబాటులో ఉండే రేషన్ అవుతుందా అని నేను ప్రశ్నిస్తున్నాను. Rate of taxation తక్కువైనకొద్దీ ఎక్కువ consumption కావడానికి అవకాశం ఉంటుంది. ఎక్కువ ఖరీదు కావడానికీ, ఖర్చు కావడానికీకూడా అవకాశం ఉంటుంది. దానివల్ల ఎక్కువ ఆదాయం రావడానికి కూడా అవకాశం ఉంటుందని తెలియజేస్తున్నాను. Rate of taxation చాలావాటిల్లో అనగా Sugar, Kerosine వీటిల్లో, చాలా ఎక్కువగా ఉన్నది. Rate of taxation తగ్గించినంతమాత్రాన ప్రభుత్వానికి నష్టం రాకుండాఉండడమే కాకుండా, ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలియజేస్తున్నాను. దీనిని ప్రభుత్వంవారు గుర్తించకపోవడం చాలా ఆశ్చర్యకరం. కాబట్టి దీనిని దీర్ఘంగా ఆలోచించవలసి ఉంటుందని మనవిచేస్తున్నాను.

Finance Commission Chairman గారైన సంతానంగారు మొన్న మైసూరురాష్ట్రంలో ఒక స్టేట్‌మెంటు ఇచ్చారు. వారు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, మనం వసూలుచేసే tax అంతాకూడా ఎందుకోసం ఉపయోగిస్తున్నామనేది ఆలోచించుకోవాలి అని చెప్పారు. ఆ tax ఎందుకుఉపయోగ పడుతున్నదనే విషయం ప్రజలు పరిశీలిస్తున్నారని కూడా తెలియజేశారు. ఈ Sales tax రూపంలో వసూలుచేసే డబ్బంతాకూడా, ఆ tax ను కట్టేవారికే ఉపయోగిస్తున్నామా అనేది ఇప్పుడు ఉన్నటువంటి ప్రశ్న. సంతానంగారిచ్చిన statement లో ఈ విషయం స్పష్టంగా కనబడలేదు. దుర్వినియోగ మవుతున్నది. అంతేకాకుండా tax కట్టేవారికి proportionate గా ఏమైనా లాభం కలుగుతున్నదా అంటే ఏమీలేదని తేలిపోయింది. ఇప్పుడు ఇతర దేశాలతో మనదేశమును పోల్చిచూస్తే, ఇతర దేశాలలో వలెనే మనదేశంలోకూడా పెద్దపెద్ద షావుకారులు, పెట్టుబడిదారులు ఎక్కువగానే పన్నులు కడుతున్నారు. ఇతరదేశాల వారితో సరిసమానంగా మన దేశంలోని పెట్టుబడిదారులు కడుతున్నారు. పెట్టుబడిదారులకు సహాయం వస్తోందనడంలో సందేహంలేదు, కాని మనవారిలో ఎక్కువ పెట్టుబడిదారులు కాకుండా పేదలున్నారు. వారందరివల్ల వచ్చే పన్ను, ప్రభుత్వం నుంచి వచ్చే సహాయం రెండూ, proportionate గా ఉన్నాయా? అని నేను అడుగుతున్నాను. దానివల్ల పన్నులు ఎక్కువవేసే విధానం గురించి అధిక సంఖ్యాక ప్రజలు అసహ్యించుకోవడమే కాకుండా, అసలు పన్నులు కట్టకుండా ఉండడానికి ఒక ఉద్యమం ఏర్పాటు చేయడానికి కూడా అవకాశాలు కలుగుతున్నాయి. ప్రజలు సంతృప్తితో పన్నులు కట్టాలంటే, దానివల్ల వారికి చాలా లాభం కల్గుతోందనేభావం వారిలో ఏర్పడేట్లు చేయాలి. అంతవరకు పన్నులు వసూలు చేసినా దానివల్ల కలిగేలాభం, అధిక సంఖ్యాకులకు, ప్రజాస్వామికంలో విశ్వాసమున్నవారికి ఎలాంటి లాభం కలగదని నేను హెచ్చరిస్తున్నాను. పన్నులవల్ల వచ్చే డబ్బును ఏవిధంగా వినియోగించాలనేది కూడా దీర్ఘంగా ఆలోచన చేయాలి. ఇప్పుడు కొన్ని ఉదాహరణలున్నాయి. హైదరాబాదులో Industrial Trust Fund ఉన్నది; Financial Corporation ఉన్నది. అది పెద్దపెద్ద పెట్టుబడిదారుల చేతులలో ఉన్నది. Members అందరూవాళ్లే. వారు ఈ Fund ను తీసుకుపోయి పరిశ్రమలను అభివృద్ధి చేసుకోడానికి ఖర్చుపెడుతున్నారు. ఈ డబ్బంతా tax ల మూలంగా ప్రజల నుంచి వసూలుచేసి తీసుకొని వస్తున్నారు. పెట్టుబడిదారులకు కావలసిన డబ్బు ఉన్నది. ఇప్పుడు నేనిచ్చిన లెక్కల ప్రకారం 1948 వ సం.రం నుంచి 1953 వ సం. రం వరకు 18% increased profits వచ్చాయి. వారు ఈ profits ను

expansion లో పెట్టి ఎక్కువగా అభివృద్ధి చేసుకోడానికి వినియోగించడంలేదు. Industrial Trust Fund నుంచి, Finance Corporation నుంచి వచ్చిన ధనంతో అభివృద్ధిచేయడానికి పూనుకొంటున్నారు. ఈ డబ్బు వారి profits ను ఎక్కువచేసుకోడానికి ఉపయోగపడుతోంది. అనేక నిదర్శనా లున్నాయి. బోధన్ చక్కెరమిల్లు, HACA, వంటి వాటిల్లో ఏ విధంగా జరిగినదో తెలుస్తోంది. Profits ఇంకా ఎక్కువ అవుతాయి. ఆఖరికి వచ్చేటప్పటికి లెక్కలలో నష్టాలు కలుగుతుంటాయి. ప్రభుత్వం చేయగల్గినది, వచ్చే డబ్బునంతా write off చేయడం తప్ప మళ్ళీ వెనక్కు డబ్బువచ్చే మార్గం లేదు. ప్రజలకు ఉపయోగపడే మార్గంలేదు. ఈ పన్ను కట్టేవారంతా పేద వాళ్ళు, మధ్యతరగతి వారు. వారంతా కట్టిన tax, పెట్టుబడిదారులు profits సంపాదించుకొనడానికి ఉపయోగపడుతోంది. కనుక ప్రజలదగ్గర నుంచి తీసుకువచ్చిన డబ్బును ఏవిధంగా సద్వినియోగంచేస్తే ఇచ్చినవారికి లాభం కలుగుతుంది అనే విషయంగూడా ఆలోచించవలసిన అవసరం ఉన్నది. Taxation విధానంలో ఇవి ముఖ్యమైన సూత్రాలు. ఈ సూత్రాలన్నింటినీ జాగ్రత్తగా ఆలోచించి సక్రమంగా అమలు జరపడానికి ప్రయత్నంచేస్తే, మనమంతా ఆశించేటటువంటి సోషలిస్టు సామాజిక వ్యవస్థను స్థాపించడానికి కొంతవరకు ఉపయోగ పడుతుంది. ఇంతవరకు భారత ప్రభుత్వంగాని. లేదా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంగాని ఈ సిద్ధాంతాలను అమలు జరిపి, ఒక వ్యవస్థను స్థాపించడానికి ఎలాంటి చర్యలు తీసుకున్నట్లు కనుపించకపోవడం చూస్తే చాలా ఆశ్చర్యం కలుగుతున్నది.

[Mr. Speaker in the Chair.]

ఈ బిల్లులో కొన్ని provisions ఉన్నాయి. వీటిలో అన్ని provisions కంటె ముఖ్యమైనది evasion గురించి. దానిని ఏవిధంగా check చేయాలనేది చాల ముఖ్యమైన విషయం. ఇదివరకు ఆంధ్ర రాష్ట్రంలో Sales Tax Bill గురించి చర్చ జరిగినప్పుడు Enquiry Commission వారు చేసినటువంటి శిఫార్సులలో evasion లేకుండా పన్నులు వసూలయ్యే విధానాన్ని అనుసరించామంటే ఒక్క ఆంధ్ర రాష్ట్రంలోనే సుమారు 1½ కోట్ల రూపాయలు మనకు ఎక్కువ రావచ్చునని చెప్పారు. అది ఒక్క ఆంధ్ర రాష్ట్రానికి సంబంధించి మాత్రమే. దేశం మొత్తంమీద evasion చాలా జరుగుతున్నది. సుమారు 570 కోట్ల రూ॥లు income tax కట్టకపోవడం మూలాన పోతోంది అన్నారు. ఇంటువల్ల సుమారు 200 లేక, 300 కోట్ల రూ॥లు ఆదాయం evasion అయిపోతోంది. దానిని సక్రమంగా వసూలు చేసినట్లయితే ప్రభుత్వమునకు వచ్చినటువంటి లోటు పూడిపోతుందని శిఫార్సు

చేశారు. దీనికి ఈ బిల్లులో కొన్ని provisions ఉన్నాయి. ఏ విధంగా ఈ evasion ను అరికట్టాలి, ఏ విధంగా పన్నులు సక్రమంగా ప్రభుత్వానికి వచ్చేటట్లు చేయాలి అని. అవి బాగానే ఉన్నాయి. కాని ఇటువంటి Penal Procedure అవసరమేమో నాకు తెలియదు. ఇదివరకు ఆంధ్ర రాష్ట్రంలో ఉన్నప్పుడు ఈ బిల్లు pass చేసినప్పటినుంచీ ఇంతవరకు ఎన్ని కేసులను book చేశారో, ఎంతమందిని శిక్షించారో, ఎంతడబ్బు వచ్చిందో ఇప్పుడు నావగ్గర statistics లేవు. నాకు తెలిసినంతవరకు వారు చూపించినంత మొత్తం రాబట్టే ప్రయత్నం జరిగినట్లు లేదు. 1½ కోట్ల రూపాయల ఆదాయాన్ని evade చేస్తున్నారని చెప్పారు. ఇందులో ఎంతవరకు realise చేశారు? ఏ విధమైన చర్య తీసుకున్నారు? Evade జేసిన వారిని ఏవిధంగా శిక్షించారు? దీని వల్ల ఎంతడబ్బు వచ్చినది? ఈ విషయాల గురించి నాదగ్గర అంకెలు లేవు. కాని ఒకటి చెబుతున్నాను. ఈ evasion కు వర్తకులు ఒక్కరే కారణం కాదు. ఉద్యోగస్థులుకూడా కారణమే. వర్తకులు, ఉద్యోగస్థులు కలిస్తేనే గాని evasion జరగడానికే అవకాశం లేదు. ఇటువంటి evasion చాలాచోట్ల జరుగుతోంది. 125, 200 రూపాయలు జీతంవచ్చే Inspectors వంటి ఉద్యోగులకు ఎక్కువ అధికారాలు ఇచ్చారు. వీటిని ఉపయోగించిన సందర్భాలు లేవు. నెల్లూరు జిల్లాలో ఒక సంఘటన జరిగింది. కోవూరునుంచి ప్రతిరోజూ 10, 15 లారీలు నెల్లూరు వెడతాయి. ప్రతి లారీకి పర్మిటు తీసుకోవాలని చట్టం ఉన్నది. కాని ఒక లారీకి పర్మిటు తీసుకుని, ఆ పర్మిటుతోనే రోజుకు 10 లారీలు తోలుతుంటాడు. ఇది ఉద్యోగి వర్తకుడు కలిసి చేయకపోతే ఎట్లా జరుగుతుంది? ఉద్యోగి చేసేదానిని కప్పిపెట్టి వర్తకుడు చేసేదానిని బయటపెడుతున్నారు. ఇదే నేననేది. 1½ కోట్ల రూపాయలు evade అవుతోందని చెప్పారు కదా! అందులో ఎంత పట్టుకున్నారు? ఈ విషయమై ఖచ్చితమైన అంకెలు లేకపోయినా ఏమీ పట్టుకొని ఉండరని నేను చెప్పగలను. ఉద్యోగి, వర్తకుడు కలిస్తేనే కాని evasion ఉండదు. ఉద్యోగులలో corruption ను పూర్తిగా నిర్మూలించడానికి మార్గాన్ని అనుసరిస్తే తప్ప, ఏమీ ప్రయోజనం ఉండదు. Evasion కాకపోయినా, దానికి సంబంధించిన సంఘటన ఒకటి, హైదరాబాదులో జరిగినది, నావృష్టికి వచ్చినది. చట్టాలలోని Penal Provisions, పెద్దవారిని తప్పించి చిన్నవారిని మాత్రమే harass చేయడానికి ఎట్లా ఉపయోగిస్తాయో దీనినిబట్టి తెలుస్తుంది. మునిసిపాలిటీలలో water rates వసూలు చేస్తుంటారు. ఇక్కడ Khan Bahadur Allauddin & Co. అని పెద్ద industrialist ఉన్నాడు. ఆయన 50 వేల రూపాయలవరకు water rates

మునిసిపాలిటీకి కట్టవలసి వచ్చింది. ఇంత సొమ్ము ఎన్ని సంవత్సరాలనుంచి accummulate అయినదో తెలియదు. నోటీసులు వెళ్ళివుంటాయి. కాని ఆ డబ్బును కట్టలేదు. Water supplv నిలిపి వేయనూలేదు. అతడు కట్టవలసిన పన్ను 50 వేల రూపాయలు కట్టకపోయినా, నీటి సప్లయి జరుగుతూనేఉన్నది. ఇప్పటికైనా ఆపన్ను కట్టారో లేదో నాకు తెలియదు. దీనికి సంబంధించిన మంత్రిగారు ఇక్కడ ఉంటే ఖచ్చితమైన సమాధానం ఇచ్చివుండేవారు. పెద్ద వాళ్ళు ఎంతపన్ను ఎగవేసినా ఏమి చేయడానికి లేదు. వారిని పట్టుకోడానికి ఏ ఉద్యోగి వెళ్ళినా వానిని కూడా బుట్టలో వేసుకోగలరు. ప్రభుత్వం కూడా మద్దతు ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నది. ఒక చిన్న Press యజమాని విద్యుచ్ఛక్తి పన్ను ఒక్కరోజు కట్టకపోతే మరునాడు cut చేసివేసినారు. ఎన్నో పెనాల్టీలను వేశారు. ఈ బిల్లులో చూపించిన Penal Provsions ఎందుకు ఉపయోగపడలాయంటే చిన్న వ్యాపారస్థులను, చిన్న దుకాణాలు పెట్టుకున్నవారిని, కొద్ది పెట్టుబడితో వ్యాపారం చేసుకునే వారిని harass చేయడానికి, వారినుంచి డబ్బు లాగడానికి ఉపయోగపడతాయే తప్ప, పెద్దవారిని పట్టుకోడానికి ఉపయోగించవు. వారికి కావలసిన మద్దతు రక్షణ ఉన్నది. ఒక వైపు 50 వేల రూపాయలవరకు accumulate అయితే ఏమి చేశారో తెలియదు. మరొకవైపు ఒకరోజు విద్యుచ్ఛక్తి బిల్లు కట్టడం ఆలస్యమయితే cut చేసివేశారు. ఏబిల్లులో ఏ నిబంధన చేసినా, పేదవారిని, మధ్యతరగతి వారిని harass చేయడానికే ఉపయోగిస్తున్నది. పెద్ద షాపుకార్ల దగ్గరినుంచి డబ్బు వసూలు చేయదానికి ఉపయోగపడడం లేదు. చాలా వస్తువులపై పన్నులు వేశారు. ఇతర రాష్ట్రాలలో ఏ వస్తువులపై పన్ను వేస్తున్నారనేది ఆలోచించాలి. ఇతర రాష్ట్రాలలో కొన్ని వస్తువులపై ఇంత పన్ను లేదు. ఇప్పుడు ఒక మిత్రుడు చెప్పినాడు. మైసూరు రాష్ట్రంలో millets పై అమ్మకం పన్ను లేదు అని. బొంబాయి రాష్ట్రంలోను, ఒరిస్సా రాష్ట్రంలోను ఉన్నదో లేదో నాకు తెలియదు. చుట్టుప్రక్కల రాష్ట్రాలలో పన్నులేని వస్తువులపై ఇక్కడ పన్నువేస్తే లాభం ఏమీ ఉండదనుకుంటాను. ఈ విషయమై ఇదివరకే మన కొక అనుభవమున్నది. ఆంధ్ర రాష్ట్రంలో మనం సిగరెట్లమీద పన్ను వేశాము. గోల్డుఫ్లేకు 15 అణాలు. కాప్స్టన్, ప్లేయర్సు 14 అణాలు. 13 అణాలు అమ్ముతోంది అప్పుడు హైదరాబాదు రాష్ట్రంలో వాటిపై పన్నులేదు. ఆంధ్ర రాష్ట్రంలో కొనుగోలుచేసి పన్ను తోసహా ఆంధ్ర రాష్ట్రంలోనే అమ్మిన సిగరెట్టు పెట్టె ఒక్కటీ లేదని ప్రభుత్వానికి తెలుసును. ఆ విషయాలన్నీ సేకరించినవారికి తెలుసును. ఆ బిల్లుపై ఆంధ్రరాష్ట్ర శాసన సభలో మాట్లాడుతూ నేను చెప్పాను. వ్యాపారస్థులు ఖాజీపేట రావడం, అక్కడే సిగరెట్లను కొను

గోలుచేసి దొంగతనంగా ఆంధ్రరాష్ట్రం తీసుకువెళ్ళి అమ్మకం పన్నుతోసహా అక్కడ అమ్మడం జరిగింది. ప్రభుత్వానికి పన్నురాలేదు. వినియోగదారు పన్నుతోసహా చెల్లించవలసివచ్చింది. ఆరోజున తెలియజేశాను ఈ విషయం అంతా. ఈ రోజునకూడా అటువంటి వ్యవహారమే మరల జరుగుతున్నది. వ్యాపారస్థులు ఇతర రాష్ట్రాలకు పోయి సరుకులను తీసుకురావడానికి ఉద్యోగస్థుల మద్దతు, సహకారం ఉన్నది. నిబంధన లేమైనా ఉన్నా అవి మధ్య తరగతి వ్యాపారస్థులను harass చేయడానికితప్ప పెద్దవ్యాపారస్థులు ఎగవేసే పన్నును రాబట్టడానికి ఉపయోగపడవు. నిజానికి ఇటువంటి వ్యవహారాలు వచ్చినపుడు ప్రక్కరాష్ట్రాల ప్రభుత్వంతో సంప్రదిస్తే మంచిది. ఏ article మీద ఇటువంటి పన్ను వేయదలచుకున్నా, ప్రక్కరాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి యోచించి, ఒకే పద్ధతి ప్రకారం చేస్తే evasion కు వీలు తగ్గుతుంది. ఆ రకంగా చేయకపోవడం ఆశ్చర్యంగానే ఉన్నది. ఇదివరకే మేము అనేక సలహాలు ఇచ్చాము. చాలామంది ఆర్థిక శాస్త్రజ్ఞులుకూడా సలహాలు ఇచ్చారు. ఈ చట్టంవల్ల దొంగవ్యాపారంచేసే ఒక విధమైన tendency create అవుతుంది. అది సంఘానికి ప్రమాదం అని మనవిచేస్తున్నాను. మేము చాలా సవరణలు ఇచ్చాము. ప్రతి క్లాజుమీద ఇచ్చిన ప్రతి సవరణను ఎంతో దీర్ఘంగా ఆలోచించి ఇచ్చామని మనవిచేస్తున్నాను. సవరణలు వచ్చినపుడు వాటిపై చర్చించవచ్చును. ఇప్పుడు ఇంక ఏమీ చెప్పను. ప్రభుత్వానికి మనవిచేసేది ఒకటే: కేవలం ఒక రాజకీయ పార్టీగా విమర్శిస్తున్నాము అనుకోకండి. ప్రభుత్వంపార్టీవారు కూడా చాలామంది సలహాలు ఇచ్చారు. ఆహార ధాన్యాలపై పన్నువేయడం అన్యాయం అని చాలామంది చెప్పారు. ఆహార ధాన్యాలనేవి ప్రజలకు అత్యవసర వస్తువులు. వాటిపై ఇదివరకు పన్నులేదు. ఇపుడు విధించడం చాలా అన్యాయం ఈ విషయం దీర్ఘంగా ఆలోచించండి. దీనివల్ల వచ్చేలాభం కొద్దిపాటేఅయినా తీసివేసినందువల్ల వచ్చేనష్టం ఏమీలేదు. ఇంకా luxury goods మీద ఎక్కువ చేయడానికి ప్రయత్నించండి. వాటిపై ఎంత ఎక్కువచేసినా కొనేవారికి తాహతుఉన్నది; డబ్బు ఉన్నది; కొంటారు. ఆహార పదార్థాలపైన పూర్తిగా తీసివేయగలిగితే మరీ సంతోషం. లేకపోతే తగ్గించ గలిగినంత వరకైనా తగ్గించి వాటిని ఉపయోగించే వారిపై భారం పడకుండా చేస్తారని ఆశిస్తూ విరమిస్తున్నాను.

శ్రీ బసవమానయ్య (అంధోల్) :- నేను ప్రథమంలో తమ దగ్గరకు చీటీ పంపించుకున్నాను. నా తరువాత చీటీ పంపించిన ఆ మౌలానాగారు మొదలైనవారికి అవకాశం వచ్చింది. నేను వారికంటే ముందుగా చీటీ పంపించుకున్నాను తమ ఆస్థానానికి.

మిస్టర్ స్పీకర్ :- ఇది అస్థాన పండితుల విషయం కాదు. ముందు చీటీ మీరే పంపించారని అక్కడ కూర్చున్న మీకు ఎట్లా తెలుసును ? ఉన్నకాలాన్ని బట్టి వీలయినంత మందికి అవకాశం ఇవ్వబడింది. ఇప్పుడీ చర్చ ముగిస్తూ మంత్రిగారు మాట్లాడుతారు,

డాక్టర్ బి. గోపాలరెడ్డి :- అధ్యక్షా, రెండు దీర్ఘ దివసాలు ఈ సెలెక్టు కమిటీ నివేదిక మీద చర్చ జరిగింది. 1948 లో సెలెక్టు కమిటీ నివేదిక వచ్చిన తరువాత, చాలా పెద్ద మార్పులు జరిగిన తరువాత కూడా, మద్రాసు అసెంబ్లీలో గంటలోపల - 40 నిముషాలు కాబోలు - సెలెక్టు కమిటీ నివేదికపై చర్చ, బిల్లు 3 దశలు (3 readings) అయిపోయినవి. ఈ రెండురోజుల చర్చ చూస్తే ఆనాటికి ఈనాటికి దేశం ఎంత ముందుకు వచ్చిందో తెలుస్తుంది. సెలెక్టు కమిటీ నివేదిక వచ్చిన తరువాత కూడా, రెండుదినములు సాధారణ చర్చ మీదనే గడిచాయంటే, ప్రజలలో ఎంత చైతన్యం వచ్చిందో, విషయాలు తెలుసుకోవాలని ప్రజలు ఎంత కుతూహల పడుతున్నారో దిఙ్మాత్రంగా తెలుస్తున్నదనుకుంటున్నాను. అంతేకాకుండా మరల clause by clause చర్చలకు రెండుదినములు వేసుకున్నాము కాబట్టి బిల్లు ఏడవ తేదీకయినా పూర్తవుతుందని ఆశిస్తున్నాను. ఆరు, ఏడు తేదీలలో clause by clause చర్చ చేసుకొని, ఏడవ తేదీకయినా పూర్తి చేస్తారని ఆశిస్తున్నాను. దానికీ దీనికీ ఏమాత్రం తేడా నామనస్సుకు కనపడడం లేదు. ఇంతకుముందు అనేక సూచనలు చెప్పినారు; అనేక ఆక్షేపణలు చెప్పినారు; సందేహాలు వెలిబుచ్చారు. ఇవన్నీకూడా ఆలోచించుకుంటూ ఉంటే. వీరందరూ చెప్పినవాటిని అనుసరించడానికి ఏమాత్రం ప్రయత్నం చేసినప్పటికీ, ఈనాడు వస్తున్నటువంటి ఆదాయం పోతుందేమోననిపిస్తుంది. ఏదో ఒకబిల్లు సభముందు ప్రవేశపెట్టినప్పుడు- మంత్రివర్గంలో ఆలోచించి, సెలెక్టు కమిటీలో ఆలోచించి ఇక్కడకు తీసుకువచ్చినప్పుడు - ఆ ప్రయత్నానికైనా, ఆ కృషికైనా, ఫలితం ముట్టవలె. ఆ ఫలితం కూడా ముట్టకుండా పోతుందేమోననిపిస్తున్నది. ఇచ్చిన సలహాల ననుసరించడానికి ఏమాత్రం ప్రయత్నించినా మనం నేటి పరిస్థితులలో ప్రభుత్వాన్ని సాగించడానికి వీలుండదు. మన శ్రీ సుందరయ్యగారు, శ్రీ రత్నసభాపతిగారు, ఇదితరులు ఇచ్చిన ఉపన్యాసములలో చెప్పిన విషయాలు నాకు అపరిచితాలు కావు. అనేక మారులు బడ్జెటుమీద చర్చ వచ్చినప్పుడు, అమ్మకం పన్ను బిల్లుమీద చర్చ వచ్చినప్పుడు, వారియొక్క దృక్పథాలు, అభిప్రాయాలు విపులంగా చెబుతూనే వచ్చినారు. నా ఉద్దేశ్యం ప్రకారం పాతపాటే పాడినారనుకుంటాను. నేను కూడా పాతపాటే పాడవలసి వస్తుందనుకుంటున్నాను. నేను క్రొత్తగా చెప్పబోయే విషయాలు లేవు. వాళ్ళకు తెలియనటువంటి విష

యాలు గాని, ప్రపంచానికి తెలియనటువంటి విషయాలు గాని లేవు. పాత అభిప్రాయాలకు పాత జవాబే వస్తుంది కాబట్టి నవీనత్వాన్ని వారు నా ఉపన్యాసంలో ఆశించవద్దని కోరుతున్నాను. మన శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు గారితో 1946 నుంచీ ఉంటున్నాం. వారు వ్యతిరేక benches లో ఉంటున్నారు. వారు శ్రీ గోపాలరెడ్డిగారెప్పుడు ఆర్థిక మంత్రిగా వచ్చినప్పటికినీ పన్నులు వేయడమే వారి హాబీ అన్నారు. పన్నులు వేయడమే వారి కర్తవ్యం అని కొందరన్నారు. వారికిదేపని రెండోపని లేదని కొందరన్నారు. చాలా పనులున్నాయని కొందరన్నారు. వాస్తవమే. అటువంటి పరిస్థితులలో నేను ఆర్థికమంత్రి కావడం తటస్థించడమే దానికి కారణమనుకుంటున్నాను. మద్రాసులో ఎక్సయిజుమీద వస్తున్న 16, 82, 00,000 రూపాయల ఆదాయమును పోగొట్టుకున్న దినములలో నేను ఆర్థిక మంత్రి కావలసివచ్చింది. ప్రతి సంవత్సరం లోటు పూడ్చుకోవలిసిన తరుణంలో, మొదటి పంచవర్ష ప్రణాళికకు, రెండవ పంచవర్ష ప్రణాళికకు కావలసినటువంటి ధనాన్ని పోగుచేయవలసిన తరుణంలో, ఆంధ్రలో ఆర్థికమంత్రి కావడం తటస్థించింది. ఇప్పుడు అంతకన్నా విపరీత పరిస్థితులలో, కేవలం అంధ్రా లోటే కాకుండా, తెలంగాణాలోటు కూడా చేర్చి, రెండు లోట్లను సంబాళించుకుని, ద్వితీయ పంచవర్ష ప్రణాళికను జయప్రదముగా సాగించుకోవలసిన తరుణంలో మళ్ళా ఆర్థిక మంత్రి కావడం తటస్థించింది. కాబట్టి ఆ పరిస్థితుల ఫలితమేగాని కేవలం మనిషిలోని మానసికతత్వం కాదు. పరిస్థితులు సుకుమారంగా వున్నప్పుడు, అనుకూలంగా వున్నప్పుడు ఎటువంటి పన్నులూ వేయవలసిన అవసరం లేదు. కాని యీనాడు దేశం అంతా ముందుకుపోవాలని ప్రయత్నం చేస్తున్నప్పుడు, ద్వితీయ పంచవర్ష ప్రణాళికకు కావలసిన ధనం ఎక్కడ సంపాదించుకోవాలి, ఎవరు యిస్తారు, కేవలం కేంద్రప్రభుత్వం యిచ్చినటువంటి ధనమేనా. లేక మనంకూడా ఏదయినా ప్రయత్నం చేయాలా, అని దినదినం ప్లానింగు డిపార్టుమెంటు, ఫైనాన్సు డిపార్టుమెంటు, ఆలోచిస్తున్నప్పుడు, మనం యీ నాడు పన్ను వేసుకోలేకపోతే ఏమవుతుంది ? ఇప్పుడు లోటు 6,7 కోట్ల రూపాయలకు పైన వున్నది. బహుశః రేపు వచ్చే బడ్జెటులో విపులంగా వివరాలు చెప్పబడతాయి. కేవలం తెలంగాణా surplus గా వున్నదనీ, ఆంధ్రమాత్రమే deficit గా వున్నదనీ చాలామంది అభిప్రాయ పడుతున్నారు. అదివాస్తవమైన విషయంకాదు. దీనిలోవచ్చిన ద్రవ్యంఏమాత్రమైనా వుంటే-తెలంగాణా ద్రవ్యం, తెలంగాణా అభివృద్ధికోసమే ఉపయోగపడుతుంది గాని ఆంధ్ర ప్రాంతపు లోటు పూడ్చడానికి,ఆంధ్ర ప్రణాళికల కోసము ఖర్చు పెట్టబడదని స్పష్టముగా ప్రభుత్వము తరపున చెబుతున్నాను. ఆంధ్రలో

లోటున్నది కాబట్టి తెలంగాణాలో పన్నులు వేయబోతున్నారని శ్రీ గోపి రెడ్డిగారు చెప్పినారు. బహిరంగసభలలో చాలామంది చెప్పినారు.ఆంధ్రులంతా కూడ (घर जवांई «नकर आये है।) ఇంటి అల్లుళ్ల మాదిరిగా వచ్చినారు అని. అత్తగారి సొత్తు, మామగారిసొత్తు. కాజేయాలనే మావుద్దేశ్యముకాదు. తెలంగాణా అభివృద్ధిజరుపవలసిన బాధ్యత తప్పకుండా ప్రభుత్వముపైన వున్నది. ఈ Sales tax రూపేణాగాని, యింకోపన్నుల రూపేణాగాని తెలంగాణాప్రాంతం నుండి వచ్చే ద్రవ్యమును, నయాపైసలతోసహా తెలంగాణా అభివృద్ధికోసమే ఉపయోగిస్తామనీ, ఆంధ్ర ప్రాంతముకోసము అడబ్బును వినియోగించమనీ స్పష్టంగా చెప్పవలసి వున్నది. ఇక సేల్సుటాక్సు విషయం వచ్చినప్పుడు దీనిని చాలా సున్నితంగా ఆక్షేపించారు. ఈ పార్టీ, ఆపార్టీ అనికూడా లేకుండా ఆక్షేపణచేసినారు. వాస్తవమే. అట్లనిచెప్పి వాంట్లో సంపూర్ణమైనటువంటి యదార్థమున్నదని గాని సంపూర్ణమైన· పరిస్థితుల యొక్క గ్రాహ్యం వున్నదని కాని నేను అనుకోవడంలేదు. ప్రత్యక్షంగా ఏదయినా పన్నువేస్తే direct taxation మీరు ఎందుకు వేస్తారు, ఏదో indirect taxes వేయండి, ఎవడో యిచ్చుకొంటారు, ప్రజాసామాన్యానికిదంతా తెలియదు, కాబట్టి మేము ప్రత్యేక పన్నుల విధానాన్ని వ్యతిరేకిస్తున్నాము, అనే సిద్ధాంతం వున్నది. జనసామాన్యంమీద పడుతుంది కాబట్టి land revenue ఎక్కువ చేయవద్దు; ఇంకా ప్రత్యక్ష పన్నులక్కరలేదు; పరోక్షంగా మాత్రమే పన్నులు వేయండి; కావాలంటే అమ్మకంపన్ను హెచ్చుచేసుకోండి అంటారు. మేము direct taxation తీసుకు వచ్చినప్పుడు మన సోదరులు, ప్రజలు ఆ మాట చెబుతారు. పోనీ ఆ మాదిరిగా indirect taxation వేస్తే ప్రజాసామాన్యానికి అసలు ధరఎంతో, Sales tax ఎంతో తెలియదు. మనం పోయి ఎన్నికల సభలలో చెబితేతప్ప వారికి తెలియదు. "మీ పప్పుమీద, ఉప్పుమీద, మీ పసుపుమీద, మీ కుంకుమమీద పన్ను వేస్తున్నారు," అని చెబితేతప్ప వాళ్ళకు తెలియదు. ఈ పరిస్థితులలో వీంట్లో Income tax ఎంతో, Sales tax ఎంతో, Profession tax ఎంతో ప్రజానీకానికి తెలిసే టటువంటి విషయంకాదు. అయినప్పటికీ కూడా ఎవరో కొద్దిమంది మాత్రం, కొన్నివేలమంది మాత్రం assessees వుంటారు. వాళ్ళుమాత్రమే accounts maintain చేసి యీ tax కట్టవలసిన విధాయకం వున్నది; ఇది indirect taxation; చాలా సక్రమమైన విషయం; అన్ని ప్రాంతాలలో అనుసరిస్తున్న విధానం. అటువంటి పరిస్థితులలో దీనినికూడా ఆక్షేపణ చేసినారు. పోనీ direct taxation వుందా అంటే నాకు తెలిసినంతవరకు ఎక్కువలేదు ఈనాడు land revenue మీదమళ్లా ఆలోచించుకోవలసి వస్తుంది.తెలంగాణారేట్లు,ఆంధ్ర

రేట్లు ఎట్లావుండాలో ముందు ముందు ఒకేవిధంగా మార్చుకోవలసివుంది. చాలా అవకాశాలుంటాయనుకుంటాను. అది వచ్చినపు డెటువంటి ఆక్షేపణలు వస్తాయో యిప్పుడే గ్రహించబోతున్నాను. Land Revenue, Water rates ఎక్కువచేయడానికి ప్రయత్నించినప్పుడు ఆక్షేపణలు ఏరకంగా వుంటాయో నాకు తెలుసును. తెలంగాణాలోని provincial excise duties సారాయి, కల్లు. గంజాయిల మీద పన్ను ఎక్కువచేస్తామంటే బహుశః దానికి శ్రీ నారాయణ రెడ్డిగారు ఏమిటంటారో ? బహుశః, యిప్పటికే ఎక్కువ రేట్లుగావుంది, మాపేద ప్రజలందరుకూడా యిప్పటికే త్రాగుతూ ఎక్కువ పన్ను కడుతున్నారు; అందుచేత యింకా ఎక్కువ పన్ను మా సారాయిమీద, మా గంజాయిమీద వేయవద్దని వారు ఆక్షేపణ చేయవచ్చు.

శ్రీ రావి నారాయణరెడ్డి (భోనగిర్):- త్రాగేవాడే కడతాడు తాటిపన్ను.

డాక్టర్ బి. గోపాలరెడ్డి :- త్రాగే వాళ్ళల్లో ఎక్కువమంది బీదప్రజానీకమే. వారంతా త్రాగుతూ, పన్ను కట్టుతున్నారు. 5 కోట్ల రూపాయల ఎక్సైజుడ్యూటీ బీదప్రజానీకం నుండే వస్తుంది. విస్కీ, బ్రాండీ తాగేవారినుండి 50% కూడా రావటంలేదు. అయినా శ్రీ నారాయణరెడ్డి గారికి వారిమీద పశ్చాత్తాపము లేదు. ప్రొహిబిషన్ కావాలని ఈ ఎక్సైజుడ్యూటీనుండి, ఈ మత్తు పదార్థాలనుండి విమోచనం కల్గించాలని వీరు కోరరు. వారి పార్టీవారుకూడా ఆంధ్రలో ప్రొహిబిషన్ తీసివేయండి. కల్లు, సారాయి పెట్టండి. అనే అభిప్రాయాన్నే వెల్లడించారు. కాని మా తెలంగాణాలో కూడా ఈ ప్రొహిబిషన్ పెట్టండి, ఇచ్చటి బీదప్రజలు సరాసరి మనిషి ఒకటికి 5 రూ॥ వరకు ఎక్సైజుడ్యూటీ కడుతున్నాడు, దీనిని ఎక్కువచేయాలని గాని, తక్కువ చేయాలనిగాని, చెప్పటము లేదు. ఇట్లానే వుండాలని వారి అభిప్రాయముగా వుంది.

ఇక, forest revenue వుంది. దానిని ఏ మాత్రం ఎక్కువచేసినా బీదప్రజలు కష్టపడతారు. కట్టెలు తెచ్చుకొనేవారు, పొలాలకు సత్తువ తెచ్చుకొనేవారు, యిండ్లు కట్టుకోటానికి కలప తెచ్చుకొనేవారు, forest wood కావాలి అనేవారందరూ ఈ forest tax ఎక్కువ చేయవద్దని చెబుతారు.

మోటారు వెహికిల్ టాక్సేషన్ విషయంలో నాకు తెలిసినంతవరకు మన లారీల మీద, బస్సులమీద ప్రపంచం మొత్తంమీద highest taxation వుందని అనుకొంటున్నాను. కాబట్టి దానిని ఎక్కువచేస్తే తప్పకుండా ఆక్షేపణ వస్తుంది. ఇటువంటి పరిస్థితులలో ఏమిచేయాలి ? సుందరయ్యగారు ఏమో చెబుతారని నేను ఆశించినాను. కాని వారి ఉపన్యాసం అంతా విన్న తరువాత సుందరయ్య గారు కూడా merchants ప్రతినిధిగా మాట్లాతున్నారో లేక అర్బన్ పీపుల్ ప్రతినిధిగా మాట్లాడుతున్నారో నాకు తెలియలేదు.

*శ్రీ పి. సుందరయ్య (గన్నవరం):- ఎవరిమీద పన్ను వేయాలి? ఏరీతిగా వేయాలి అనే విషయాలపై అనేక సూచనలిస్తూ అనేక పర్యాయములు మంత్రిగారికి, శాసనసభలో చెప్పాము, బైట చెప్పాము, లోపల చెప్పాము. వాటన్నిటిని వినిపించుకోక పోయినపుడు పాతపాట యింకోసారి పాడటం ఎందుకని, యిచ్చిన రెండు గంటల్లో సాధ్యం కాదని, మరల బడ్జెటులో మరో రెండు గంటలు చెప్పుకోవచ్చని అనుకొన్నాము.

డాక్టర్ బి. గోపాలరెడ్డి :- వారేదో చెప్పినారు. అవన్ని ఎన్నోమార్లు జీర్ణంచేసు కొన్న తరువాత కూడా ఎవరి తరఫున మాట్లాడుతున్నారో? ఎందుకోసం మాట్లాడుతున్నారో నాకు తెలికుండావున్నది. ఏమైనా ఈనాడు direct taxation పనికిరాదు. మనకు ఎక్కువ fields లేవు. ఇంత సుందరయ్య గారు అక్కడివరకు వచ్చి ఇక Centre మీదకు, పన్నులు వసూలు చేసు కోటానికి మనకు fields లేకుండా చేశారని, అవసరమైనవన్నీ వారే తీసు కొన్నారని, దూకుతారు. కేంద్ర ప్రభుత్వంవారు Constituation amend చేయటానికి ప్రయత్నం చేయాలని, ఆందోళన చేయాలని, వత్తిడి కలుగ జేయాలని, ఏమిటో చెబుతూవుంటారు. ఇది సాధ్యమయ్యే విషయముకాదు. మనకు వున్న పరిమితులేమిటో చూసుకొనవలసి వుంటుంది. Finance Committee వచ్చినప్పుడు తప్పకుండా చెబుతాము. వారికి ఇచ్చే మెమొరాండంలో తప్పక చెబుతాము. పదే పదే మన ప్రయత్నం మనంచేసుకోక, ఈ Constitution amend చేయాలి, Centre అంతా తీసికొంటోంది. Provinces అంటే glorified District Boards అనుకొని విచారించి లాభంలేదు. ప్రయత్నం చేయవలసిన చోట చేయాలి. చెప్పవలసినచోట చెప్పాలి. "మేము యింతపన్ను వేసుకొన్నాం. మా రైతు మీద యింత sales tax వుంది. మేమింత inprove చేసు కొన్నాము. అయినా మాకింత లోటు వస్తోంది. కనుక మీరేదైనా సహాయం చేయండి" అని సానుభూతి పూర్వకంగా అంటే బాగుంటుంది. కాని మన ప్రయత్నం లేకుండా, మనమీద భారం పడకుండా, ఢిల్లీ గవర్నమెంటు దగ్గరకు అక్షయ భిక్ష పాత్రతో పోతూవుంటే న్యాయం కాదు. మన ప్రయత్నం మనం పూర్తిగా చేసుకోవలసి వుంది. మనకాళ్ళపై మనం నిలబడవలసి వుంది. గ్రామీణ ప్రజలుకూడా కడుతున్నప్పటికి ఈ taxation అంతాకూడా, text books గాని standard of living గాని, medicines గాని, లగ్జరీ ఆర్టికల్స్ వల్లగాని, ఈ అర్బన్ towns లో ఎక్కువ వుంటు న్నది. ఈ అర్బన్ towns లోనే ఎక్కువ sales tax వస్తున్నది. అందువల్ల ఈ sales tax కు వ్యతిరేకంగా మీరు మాట్లాడుతున్నారంటే అర్బన్ ప్రజల

మీద పడకుండా ప్రయత్నం చేస్తున్నారన్న మాట. అటు, ఇటు చేసి మళ్ళీ ఆ నోరులేని దౌర్భాగ్యుల మీదనే, ఆ గ్రామీణ ప్రజల మీదనే పన్ను వేయించటానికి ప్రయత్నం చేస్తున్నారని నా ఉద్దేశ్యం. కోటి 34 లక్షలు ఈ హైదరాబాద్, సికింద్రాబాదు నగరాలలోనే వసూలు అవుతుంటే, అన్ని జిల్లాలలో కలపి 90 లక్షలు వసూలు కాలేదు. ఒక్క హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాలలోనే 134 లక్షలు వసూలు అవుతోంది. వరంగల్లు వంటి ప్రదేశములను మినహాయిస్తే, బహుశా పల్లె ప్రజల నుండి వచ్చేది 30, 40 లక్షలుకూడావుండదు. వరంగల్లు, నిజామాబాద్, మహబూబ్‌నగర్ towns, add చేసినా 30, 40 లక్షలు అవదేమో ? ఎక్కువ tax పట్టణాలలోని ప్రజలే కడుతున్నారు. గ్రామీణ ప్రజలు అక్కడవున్న ఏరైతు దగ్గరో, జొన్నలో, బియ్యమో, రాగులో తీసుకొంటారు. దానికి Sales tax లేదు. కొనటానికి చిన్న చిన్న దుకాణ దారుని దగ్గరకు పోయినప్పటికి, exempt limit లోనికి వస్తున్నాడు, కాని tax కట్టేటటువంటి వచారీ దుకాణం దగ్గరకు పోవటము లేదు. పట్టణాలలో వేసే పన్నుకు వ్యతిరేకంగా చెప్పవద్దని కోరుతున్నాను. పల్లెటూర్ల ప్రతి నిధులమని చెప్పుకొనే M. L. A లు ఏ పార్టీవారైనా ఈ sales tax ను వద్దని చెప్పవద్దని కోరుతున్నాను.

శ్రీ రావి నారాయణరెడ్డి :- పట్టణాలలో వుండే వారంతా భాగ్యవంతులై వుంటారనా ?

డాక్టర్ బి. గోపాలరెడ్డి :- పట్టణాలలో అందరూ భాగ్యవంతులే లేరు. నారాయణరెడ్డిగారి ఉద్దేశ్యం ప్రకారం తెలంగాణాలో ఎంతమంది భాగ్యవంతులున్నారని, భాగ్యవంతులమీద వేయండి బీదప్రజలపై వేయకండి అని చెబుతున్నారు. ఈ తెలంగాణాలో ఈ హైదరాబాదులో ఎంతమంది rich people వున్నారు ? ఎంతమంది poor people వున్నారు ? వారు ఏమి చెబుతారో వారి దృక్పథం ఏమిటో వారి కొలతబద్ద ఏమిటో నాకుతెలియదు. కాని బొంబాయిలో చూచుకొన్నా, అమెరికాలో కాకపోయినా - మనదేశంలో ఎంతమంది మహరాజులున్నారో నాకు తెలియదు. నారాయణ రెడ్డిగారు చెబితే వినాలని కుతుహలంగా వుంది. 5% అయినా వున్నారో లేరో ? 2% అయినా వున్నారో లేరో. పల్లెటూరి వారిమీద పేద ప్రజలమీద ఒకవేళ వేసినప్పటికీ కొంతకాలంనుండి ఈ పన్ను కడుతూనే వస్తున్నారుగాని కొత్తగా వేసింది కాదు.

అగ్గిపెట్టెలమీద తీసేయండి, వంట చెఱకుమీద తీసేయండి అని కొందరు చెబుతున్నారు. ఒకవేళ తీసివేసినంత మాత్రాన ఆ బీద ప్రజలందరూ భాగ్యవంతులైపోతారా ? మా గోపాలరెడ్డిగారు అగ్గిపెట్టెలమీద, వంట చెఱకు మీద

పన్నుతీసేశారు, కనుక మేము యిండ్లు కట్టుకొన్నాం. నడిచి వెళ్ళకుండా రెండెడ్ల బండిలో వెడుతున్నాం అని చెప్పుకొంటారా? వాళ్ళ దరిద్రం పోతుందా. అసలు వాళ్ళకేమీ తెలియదు. వాళ్ళపనివాళ్ళు చేసుకొంటున్నారు. ఇచ్చుకొనేవాళ్ళు ఇచ్చుకొంటున్నారు. వ్యాపారం చేసుకొనేవారు వసూలు చేసి యిస్తున్నారు. అట్టే ఎవరికీ శ్రమలేని పన్ను ఇది. 100 అగ్గిపెట్టెలమీద రు. 3-0-0 వేశాం అంటున్నారు. అయితే ఒక అగ్గిపెట్టెమీద ఎంత అవుతుంది. ఒక దమ్మిడి అవుతుందేమో! ఐతే ఒక అగ్గిపెట్టెమీద ఎంత అదనపు పన్ను పడుతోందో సభ్యులే లెక్క చూచుకొంటే మంచిది. దీని తాగే ప్రతివాడుకూడా అగ్గిపెట్టెకొనేమాట వాస్తవమే! అయితే అగ్గిపెట్టె ధర అరదమ్మిడీకూడా పెరిగివుంటుందని నేననుకోను.

శ్రీ ఎం. సత్యనారాయణరాజు (చీపురుపల్లి-జనరల్) :- అవసరంగా వేసే పన్ను అరదమ్మిడీ అయినా వర్తకులు దానీ వసూలు చేస్తున్నారు.

డాక్టర్ బి. గోపాలరెడ్డి :- వాళ్ళను పట్టుకోవచ్చు కావాలంటే.

శ్రీ ఎం. సత్యనారాయణరాజు :- ఈ నయాపైసాల పద్ధతివల్ల కార్డు ఖరీదు 5 నయాపైసాలు, కవరు ఖరీదు 13 నయాపైసలై కూర్చుంది. గవర్నమెంటు విధానంలోనే వుంది యీ దుర్గుణమంతా.

డాక్టర్ బి. గోపాలరెడ్డి :- ఏమైనప్పటికీ యీ కొద్దిమాత్రపు పన్ను హెచ్చింపును ఆక్షేపణచేయ వలసిన అవసరంలేదను కొంటాను. శ్రీ సుందరయ్యగారు ఎన్నో వివరాలను గురించి అడిగారు. సాధ్యమైనంతవరకు వాటిని గురించి మాట్లాడతాను. ఆంధ్రజిల్లాలలోని ప్రజలు 1939 సం. నుంచి సేల్సుటాక్సు కట్టడానికి అలవాటుపడి వున్నారు. తెలంగాణాలో కూడా 1952-53 సం. నుంచి సేల్సుటాక్సు కడుతున్నారు. అటువంటప్పుడు ఉభయ ప్రాంతములలోనుగల అమ్మకం పన్ను చట్టాలను సమన్వయం చేసే యీ సమయంలో, యీ సదవకాశాన్ని తీసుకొని ప్రభుత్వావాయాన్ని కొంత ఎక్కువ చేసుకోటానికి ప్రయత్నించడంలో చెప్పరాని పాతకమేమీ లేదు. అంతే గాకుండా యీ హెచ్చింపు అవసరమేమో కూడా. ఉభయ ప్రాంతాలలోని శాసనాలను సమన్వయం చేసుకొని కోడిఫై చేయడానికి యీ నయాపైసల అవతరణ అనువుగా దొరికింది. ఎలాగైనా యీ శాసనాలను సవరించడం అవసరంగనుక నయాపైసల పద్ధతిని బట్టికూడా చట్టాన్ని సవరించు కోవడంలో తప్పేమీలేదు. దీనిని సుందరయ్యగారెంతో విపరీతంగా చిత్రించారు. మద్రాసురాష్ట్రంలో వెనుకటి పద్ధతినే అమ్మకం పన్ను వసూలు చేయబడు తున్నదని అంతేగాక యీ బిల్లుయొక్క ఆబ్జెక్ట్సు అండ్ రీజన్సులో అదనపు

ఆదాయం మాటలేదని, యీ బిల్లును చూడగానే దానిలోని బూటకం, బండారం బయటపడ్డాయని ఏదో దురుద్దేశంతో యీ బిల్లును ప్రవేశపెట్టడం జరిగిందని చెప్పారు. మద్రాసు గవర్నమెంటువారు ఇప్పటికీ వెనుకటి రేటునే అమ్మకం పన్ను వసూలు చేస్తూ వుండవచ్చు. బహుశా త్వరలోనే వారుకూడా మనలను అనుసరిస్తారేమోనని ఆశిస్తున్నాను. ఐతే మద్రాసు రాష్ట్రంయొక్క ఆర్థిక పరిస్థితులను, మన ఆర్థిక పరిస్థితులను గుర్తుంచుకోవలసి యుంది. వారికి గల ఆర్థికబలం మనకు లేదు. ఒక్క మద్రాసునగరంలోనే 4,5 కోట్ల రూ.ల వరకూ అమ్మకంపన్ను వసూలవుతున్నది. మనకు హైదరాబాదు, సికిందరాబాదు రెండు నగరాలలో కలిసి 134 లక్షలు మాత్రమే వస్తున్నది. మద్రాసు వారికి దాదాపు 9,10 కోట్ల రూ. వరకు సాలుసరి అమ్మకం పన్ను వసూలవుతున్నది. జనాభా ప్రాతిపదికను చూచుకున్నట్లయితే వారి రాష్ట్రం కన్న మన రాష్ట్రంలోనే ఎక్కువమంది ప్రజ లున్నప్పటికీ మనకు ఏడాదికి ఏడున్నర కోట్ల రూ. లైనా రావడంలేదు. ఈ విషయంలో మద్రాసువారు మనకన్న మంచిస్థితిలో ఉన్నారు. బహుశా వారికి ఎక్కువ వ్యాపారం ఉన్నదేమో. సేల్సు టాక్సు అచ్చటి ప్రజలు ఎక్కువగా కడుతున్నారేమో! .... ఒకవేళ వారికి రెండు నయాపైసలు పన్ను విధించడం ప్రస్తుతం అవసరం కాకపోవచ్చునేమోకూడా. వారు వెనకటి వలెనే 1-9/16 శాతము పన్ను విధించినా అదేమీ ఫర్వాలేదు మనకు యీనాడు ఏడున్నర కోట్ల రూ. లోటున్నది. దానిని ఏ విధంగా భర్తీ చేసుకోగలమో ఆలోచించుకోవాలి. యిది కేవలం సిద్ధాంతంకాదు. కేవలం తర్కంమీదే ఆధారపడితే పనులు కొనసాగవు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :- డెఫిసిట్ అన్ని స్టేటులకుకూడా వున్నదేగదా. మద్రాసు వారికి కూడా 5, 6 కోట్ల రూ. లోటు వున్నదిగదా. ..

డాక్టర్ బి. గోపాలరెడ్డి :- మలబారుజిల్లా ఆ రాష్ట్రంనుంచి విడిపోయిన తరువాత వారి డెఫిసిట్ తగ్గుతుందని నా ఉద్దేశం. ఏమైనప్పటికిన్నీ మనం మన ఆదాయాన్ని పెంచుకోవలసిన అవసరముంది. ఆంధ్రలో డెఫిసిట్ వుండి అలాగే తెలంగాణా ప్రాంతానికి కూడా కొంత డెఫిసిట్వుండి. మద్రాసు రాష్ట్రం నుంచి ఆంధ్రప్రాంతం విడివడిన తరువాత మొదటి రెండున్నర సంవత్సరాలలో 11 కోట్లకు పైబడి లోటువచ్చింది. మొదటి అర్థ సంవత్సరం కోటి 10 లక్షలు, తరువాత సంవత్సరం 5 కోట్లు, మరు సంవత్సరంకూడా యింకో 5 కోట్లు ఇలా రెండున్నర సంవత్సరాలలో 11 కోట్ల పైచిలువరకు లోటు వచ్చింది. ఆలోటువున్నదని ఒక వైపున అనుకుంటూవుంటే తెలంగాణా లోటుకూడా మూలిగేనక్కపై తాటిపండుపలెపడింది. మన గోపిడి గంగారెడ్డి గారు అనుకోవచ్చు, తెలంగాణా సర్ప్లస్ ప్రాంతమని.

శ్రీ గోపిడి గంగారెడ్డి - నేను అలా అనలేదు. ఆంధ్రప్రాంతములో ఏవిధంగా మద్యపాన నిషేధం అమలు పరచారో అదేవిధంగా తెలంగాణాలో కూడా మద్యపానాన్ని నిషేధించాలని కోరుతున్నాను.

డాక్టర్ బి. గోపాలరెడ్డి :- తెలంగాణాలో కూడా ప్రొహిబిషన్ పెట్టమంటున్నారా? ముందు రావి నారాయణరెడ్డిగారిచేత ఒప్పించండి.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :- శ్రీ రంగారెడ్డిగారిచేత ఒప్పించమనండి.

డాక్టర్ బి. గోపాలరెడ్డి :- కమ్యూనిస్టుపార్టీవారు తెలంగాణాలో ప్రొహిబిషన్ పెట్టాలో అక్కరలేదో ఆలోచించుకొని చెప్పిన తరువాత మేము విషయం ఆలోచిస్తాం.

శ్రీ పి. సుందరయ్య :- తెలంగాణాలో మద్యపాననిషేధం మంచిదిగాదా ?

డాక్టర్ బి. గోపాలరెడ్డి:- ఎక్కడ మంచి వున్నా మనం అనుసరించడం మంచిదే. శ్రీ సుందరయ్యగారు యీ బిల్లుపై మాట్లాడుతూ ఆంధ్ర, హైదరాబాద్ శాసనములలో వున్న చెడుగులనన్నిటినీ తీసుకువచ్చి యీ బిల్లులో పెట్టారని విమర్శించారు. అట్టి చెడుగులు యీ బిల్లులో లేవు. మనకు అవసరంగా కొంత డబ్బు కావాలి. ఆడబ్బు వసూలుచేసి పల్లెసీమలయొక్క, ప్రజాసామాన్యంయొక్క క్షేమం కోసం ఖర్చు పెడతాము. ఈ పన్ను కావాలని చెప్పడంవల్ల యీ బిల్లు సకలానర్థ సంపుటి అని చెప్పడం న్యాయంకాదు. తెలంగాణా ప్రజలు ఒక విధంగా పన్ను కట్టడానికి అలవాటు పడ్డారు. అదే విధంగా ఆంధ్రప్రాంతంలోని వారు కూడా యింకొక రీతిగా పన్నులు ఇస్తున్నారు. యీ రెండు పద్ధతులను సమన్వయం చేసుకోవాలి. ఒకరినొకరు అనుకరించకూడదనే భావం మంచిదికాదు. ఉభయ ప్రాంతాలలోని ప్రజలు ఒకే విధమైన పద్ధతిలో పన్నులు చెల్లించవలసియుంటుందని ప్రజలకు చెప్పవచ్చు. ప్రజలను బుజ్జగించి పన్నులు చెల్లించడంలో ఒకరితో ఒకరు పోటీపడేటట్లు చేసి ప్రభుత్వ బొక్కసానికి ద్రవ్యం సంపాదించడం మంచిదే. ద్రవ్యం సంపాదించి ఉన్నలోటును భర్తీచేసుకున్న తరువాత పేదవాళ్ళకు సహాయం చేయడానికి వీలవుతుంది. ద్రవ్యం లేనప్పుడు స్కూల్సుకుగాని, హాస్పిటల్సుకు గాని, రోడ్లకుగాని, యివ్వలేక నిస్సహాయతను ప్రకటించవలసివస్తుంది. మేము యీ పనులు మంచివని కొన్నప్పటికీకూడా, ప్రజలు పడుతున్న కష్టాలను చూచి జాలిపడి కరుణ కలుగుతున్నప్పటికీకూడా మేము ఏమి చేయలేని స్థితిలో వున్నామని నిస్సహాయతను ప్రకటించడం బదులు కొంచెం కఠినంగానైనను, అవసరమైతే, ప్రజలయొక్క క్షేమాన్ని కాంక్షించి, పన్నులు వసూలుచేసి వాళ్ళకు సేవచేయడం మంచిదేగాని లేనిపోని సిద్ధాంతాలమీద

-ధానపై ప్రజలకు మేలు చేయలేని పరిస్థితులు తెచ్చుకోవడం మంచిదిగాదు. ప్రజలు కష్టాలమీద పన్నుకడుతున్నారు. కిరసనాయిలుమీద పన్ను కడుతున్నారు, అగ్గిపెట్టెలమీద పన్ను చెల్లిస్తున్నారని నీరసమైన కరుణభావాన్ని చూపించి నంత మాత్రంచేత ప్రజలకు సేవచేసినవాళ్ళముకాము. వాళ్ళకు సేవచేయవలె నని మనం అనుకొంటే అందుకు అవసరమైన ద్రవ్యాన్ని సంపాదించడానికి కూడా ప్రయత్నించాలి. కేవలం ఆవేశాలతోను, సిద్ధాంతాలమీద ఆధారపడితే సేవ జరిగేదిగాదు, కఠినమైనటువంటి చర్యలుకూడా తీసుకోవలసి యుంటుంది. అందరూ కొంత వరకైనా త్యాగంచేసి, పన్నులు వసూలుచేసి ఆ ద్రవ్యాన్ని ప్రజోపయోగంకోసం వినియోగించినప్పుడే వారు సంతోషపడ తారు.

శ్రీ పి. సుందరయ్య :- దానికి ముందుగానే మంత్రివర్గం, పెద్ద పెద్ద ఉద్యోగస్థులు యితర పెద్ద పెద్ద ఆదాయాలువచ్చేవారు నెలకు వెయ్యి రూపాయలకన్న మించి తీసుకొనకుండా చెసినట్లయితే యీ పన్నులను గురించి తిరిగి ఆలోచిస్తాం. అదిచేయకుండా బీదలు కష్టపడాలి, యింకా కష్టపడాలి, యింకా పన్నును యిచ్చుకోవాలి, వారిని యింకా బుజ్జగించాలి అని ఒకవైపు చెబుతూవుంటే యిది ఎట్లాసాధ్యమవుతుంది ?

డాక్టర్ బి. గోపాలరెడ్డి :- మన సుందరయ్యగారు పార్లమెంటులో వుండినారు. పార్లమెంటుకు ఏ అధికారాలున్నాయి, రాష్ట్రప్రభుత్వాలకు ఏ అధికారాలున్నా యి అనేవిషయం వారికి కొంతవరకు తెలుసు. కాని యీనాడు ఉద్యోగస్థులు యింతకుముందున్న ఐ. సి. ఎస్. ఉద్యోగస్థులవలె లేరు. ఆ ఉద్యోగస్థులకు యీ ఉద్యోగస్థులకు వచ్చే జీతాలలో ఎంతో తేడాయుంది. అప్పుడున్న ఐ. సి. ఎస్. ఉద్యోగస్థులు ఎంత జీతాలు తీసుకునేవారు, ఎంత ఇన్‌కం టాక్సు కట్టేవారు, నెల నెలా వారు ఎంత మిగిల్చుకొనే వారనేది గమనించి యీనాడు ఐ. సి. ఎస్. ఉద్యోగస్థుల జీతాలెంత, వాళ్లు చెల్లించే ఇన్‌కంటాక్సు ఎంత, వాళ్ళు నెలకు ఎంతసేవ్ చేస్తున్నారనే లెక్కలను తీసినట్లయితే అప్ప టికి, యిప్పటికి దాదాపు పదింత లుంటుందని నా ఉద్దేశం.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :- అదేసూత్రం ఎన్. జి. ఓ. లకు వర్తించేటట్లు చూస్తారా ?

శ్రీ పి. సుందరయ్య :- అప్పటి స్థితిగతులను, ధరలను గుర్తుంచుకొని పేదప్రజ లను బుజ్జగించి ఎక్కువ పన్నులు తీసుకోవడ మెలాగో తెలియడంలేదు. 1920, 1939 సం. లలో వున్న ధరవరలను యీనాటి వెలలతో పోల్చిచూచి నట్లయితే పేదప్రజలయొక్క జీవన వ్యయప్రమాణం తగ్గిందో పెరిగిందో తెలుస్తుంది. తగ్గినప్పుడు పన్నులు అధికంగా వేయడంలోగల అర్థమేమిటి?

డాక్టర్ బి. గోపాలరెడ్డి:_ఈవిధంగా చర్చించడం ప్రారంభిస్తే అది ఎక్కడకుపోతుందో మనం దారితప్పి ముళ్ళ కంచెలలోనికి పోతామేమో తెలియడంలేదు. ఈనాడు పెద్ద ఉద్యోగస్థులకు చేస్తున్న సౌకర్యములంతగాలేవు. రెండువేల రూపాయల పైబడి జీతం తీసుకునే ఉద్యోగస్థులకు డియర్‌నెస్ అలవెన్సు యివ్వడంలేము. ఈ పెద్దఉద్యోగస్థుల విషయంలో గవర్నమెంట్ ఆఫ్ ఇండియావారు చెప్పినట్టే చేయవలెననిగాని మనం వేరే విధానాన్నవలంబించడానికి వీలులేదు. 1947 సం. లో వెయ్యి రూ.లకు పైబడిన ఉద్యోగస్థులకు డియర్‌నెస్ అలవెన్సు యివ్వ కూడదనే సిద్ధాంతాన్ని మేము అమలు జరుప చూచాము. కొంత కాలంవారికి యివ్వలేదుకూడా. ఐతే 10 మాసముల తరువాత రెట్రాస్పెక్టివ్ ఎఫెక్టుతో కూడా వారికి కరువుబత్తెం యిచ్చుకోవలసివచ్చింది. అన్ని రాష్ట్రములలో యిస్తున్నప్పుడు మద్రాసు రాష్ట్రంలో యివ్వకుండా ఉండటానికి వీలులేదనేమాట కేంద్రప్రభుత్వంవారు చెప్పినందువల్ల ఆవిధంగా యిచ్చుకోవలసివచ్చింది. ధీరోదాత్తంగా ఉపన్యాసాలుచేయడం మంచిదే. కాని ఆచరణలో పెట్టవలసి వచ్చినప్పుడు కేవలం మాటలవల్ల పనులుకావు. ఒకపని చేయవలసివచ్చినప్పుడు చెప్పడం మంచిదిగాదు. ఏదిచేయుటకు సాధ్యమవుతుందో దానినిగురించి ఆలోచించుకోవడం మంచిది. పెద్ద ఉద్యోగస్థులకు ప్రత్యేకంగా మేలుచేయా లనే ప్రయత్న మేమీలేదు. పెద్దఉద్యోగస్థులు పది సంవత్సరములనాడు ఎంత ఇన్‌కంటాక్సు కడుతున్నారో చూస్తే యీ విషయం తెలుస్తుంది. జిల్లా ఆఫీ సర్లు కార్లు మెన్‌టైన్ చేయాలని మనం ఎక్స్‌పెక్ట్ చేస్తాము. యీనాడు జిల్లా కలెక్టరుకు 800 రు. లు. యిస్తున్నారు. జిల్లా సూపరిండెంటుకు 600 మాత్రమే యిస్తున్నారు. ఈ జీతాలతోవాళ్లు కార్లు మెన్‌టైన్ చేయడమెలా? ఏ మాత్రం కారుకొనబోయినప్పటికి పన్నెండు, పదమూడు వేలవుతుంది. దానిమీద కష్టమ్సు డ్యూటీవున్నది. సేల్సుటాక్సు వున్నది, పెట్రోలు టాక్సు వున్నది. పెద్ద ఉద్యోగస్థులమీద, ధనవంతులమీద గత 10 సం. లలో పన్ను వేయలేదని అనుకోనక్కరలేదు. లక్ష రూ. ఆదాయం వచ్చే వారిపై ఎంత ఇన్‌కంటాక్సు పడుతున్నదో శ్రీ సుందరయ్యగారికి బాగా తెలుసు. దాదాపు 84, 85 వేల రూ. ల వరకు వుంటుందని ఎవరో అంటున్నారు. లక్ష రు. ఆదాయం వచ్చే ధనవంతులమీద సర్‌ఛార్జి వున్నది. గవర్నమెంటు ఆఫ్ ఇండియావారు వారిపై దయ జూపడంలేదు. మహారాజులమీద మరణ సుంకా లున్నాయి. జీవించినా, మరణించినాకూడా వారు పన్నులు కట్టుకోవలసియుంది. ఇటీవల పెద్దకార్లమీద 3 వేల రూ. పన్ను ఎక్కువచేశారు. 40,50,70 పర్‌సెంటు వరకు మోటారుకార్లమీద యింపోర్టు డ్యూటీసు వున్నాయి. వాటిమీద ఇప్పుడు 3 వేల రు. ఎక్కువ చేశారు. దానిపైన మన సేల్సుటాక్సు వున్నది. ఈ విధంగా ధనవంతులనుండి అనేకమైన పన్నులు వసూలు చేయబడుతున్నాయి.

"ధనవంతులు తప్పించుకొని పోతున్నారు, వాళ్ళను దయగా చూస్తున్నారు," అన్నమాట సరియైనదిగాదు. ఆ యా వర్గములవారిమీద వారివద్దనుంచి వసూలయ్యేటంత పన్నులనుమాత్రం వసూలు చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం. కాని ఒక్కసారిగానే వాళ్ళను ధ్వంసం చేయవలె, వాళ్ల ధ్వంసమయితేగాని దేశం బాగుపడదనే విధానాన్ని అనుసరించడం అంతమంచిదిగాదు. వారిని హద్దులోపెట్టి వారివద్దనుంచి పన్నులమూలకంగా సాధ్యమైనంత హెచ్చు మొత్తం వసూలుచేసి దానిలో బీదప్రజలకు సేవ చేయడానికి ప్రయత్నం చేయవలెనేగాని వేరొక విధంగా చేయడం అంత శ్రేయస్కరంకాదు. రాష్ట్ర ప్రభుత్వంగాని, కేంద్ర ప్రభుత్వంగాని భాగ్యవంతులమీద దయచూపించి వారిని యింకా భాగ్యవంతులుగా చేయవలెననే భావన లేదనే నా ఉద్దేశం.

ఆ విషయంలో కాంగ్రెసు ప్రభుత్వాలు ఆచరిస్తున్న విధానములో తప్పు ఉందనికూడా నేను అనుకోవడంలేదు, ఇక సుందరయ్యగారు Coinage Act విషయం గురించి చెప్పారు. దానికి కొంతవరకు నేను సమాధానముచెప్పాను. కేవలం aims and objects మాత్రమే చూచుకోకుండా నయాపైసా వచ్చింది గనుక ఇది ఒక ఆదనుగా తీసుకొని 2 percent చేయడానికి ప్రభుత్వంవారు నిశ్చయించుకొన్నారు. ఎందుకంటే ఏడు కోట్లు deficit ఉన్నది. అదేమి కలకాదు, మాయకాదు, వైష్ణవ తత్వంకాదు. యదార్థమే. ఈఏడుకోట్లరూపాయలు deficit వసూలుచేయడానికోసంగా ఒకవేళ 1–9/16 కు బదులుగా 2 percent అంటే ఏదో కొంత వస్తుందేమో అనే ఆశతోటి చేసిందే గాని మరొకటికాదు. దానివల్ల ఏదో పెద్ద బూటకం చేసినారని T. T. కృష్ణమాచారిగారు చెప్పినదానికి వ్యతిరేకమని, మరింకేదానికో వ్యతిరేకమని పాత మాటలు చెప్పడం న్యాయం కాదేమో అనుకొంటాను. రెండవది తెలంగాణాలో పన్ను ఎక్కువ అవుతుందనే భయము వెల్లడించారు, "ఓ తెలంగాణా ప్రజల్లారా! ఆంధ్రప్రదేశ్ వస్తే మీకు అంతా పన్ను తగ్గుతుందని promise చేసి ఉంటిమి. కాబట్టి యీనాడు ఈవిధంగా పన్ను ఎక్కిపోయింది" అని చెప్పితే ఏమీ లాభంలేదు. ఈనాడు ఆంధ్రప్రదేశ్ ని కోరింది పన్నులు తగ్గించమని కాదు. ప్రజలకు ఇంకా ఎక్కువ సౌకర్యాలు కలిగించడంకోసం. అవసరమైతే ఇంకా ఎక్కువ పన్నువేసిఅయినా ప్రజలకు ఎక్కువ సౌకర్యాలు కలుగజేయాలని ఉద్దేశ్యము. పన్నులు వేయకుండా ఈనాడు కేవలం prayers వల్ల పన్నులు సాధించగలిగితే, ఏ మసీదుకో, మందిరానికో పోయి ప్రార్థన చేయవచ్చు. కాని ఆవిధంగా పనులు జరగవు. ధనం వెచ్చిస్తేగాని ఏపని కూడా జరుగదు. తెలంగాణాలో ఉన్నటువంటి ఒక దౌర్భాగ్యమైన గ్రామానికైనా ఒక రోడ్డువేయాలన్నా, ఒక hospital గాని, ఒక school గాని

పెట్టించాలన్నా దానికి ధనము కావలసియున్నది. ధనము ఎట్లాగయినా సంపాదించుకొని పనులు చేయవలెనేగాని లేకపోతే ప్రయోజనంలేదు. కాబట్టి రావి నారాయణరెడ్డిగారు వాస్తవంగా ఆవిధంగా చెప్పినారో లేదో నాకు తెలియదు కాని "మీకంతా పన్నులు తగ్గిపోతాయి ఆంధ్రప్రదేశ్ వస్తే" అని బహుశా వారు చెప్పిఉండవచ్చు. [Interruption] మావాళ్లు ఎవరూ ఆవిధంగా చెప్పినట్లు జ్ఞాపకంలేదు. చెప్పిఉంటేమాత్రం అది న్యాయమైన దృక్పథం కాదేమో అనుకుంటాను. అవసరమైన త్యాగాలు మనము చేసుకొని మన సౌకర్యాలు మనము పొందవలసి యున్నది. ఇన్నాళ్ళనుంచి పడుతున్నటువంటి ఇబ్బందులు తొలగించుకోవాలి అని చెప్పడం న్యాయంగాని మీకంతా పన్నులు తగ్గిపోతాయని మీరుచెప్పితే, అక్కడ బెజవాడలోను, రాజమండ్రిలోను పన్నులు తగ్గిపోతాయని మేముకూడా చెప్పితే ఇక్కడ దీనికి ప్రిన్స్యంలేకుండా ఏ సహాయమూ చేయడానికి వీలులేకుండా అయిపోతుంది. దానివల్ల ఎవరికి ఏమీ లాభము ఉండదు. అంతేగాక ఈనాడు సుందరయ్యగారిని ఒక సూటి ప్రశ్న వేస్తున్నాను. దానికి సమాధానం ఇప్పుడుగాకపోయినా రేపు బడ్జటు సమావేశంలోనైనా చెప్పనివ్వండి. ఈనాడు తెలంగాణాలోగాని, ఆంధ్రలోగాని ప్రజలు అనేకమైన కోరికలు కోరుతున్నారు. మనము అనేక విషయాలలో ముందుకు పోవలసియున్నది. వాళ్ళకు మనము సౌకర్యాలు కలుగజేయవలసియున్నది. కనుక ఇదేవిధంగా ఉంటే ఎప్పుడు, ఏ సంవత్సరంలో లోటు లేనటువంటి budget ఆంధ్రప్రదేశ్‌లో వస్తుందో వారు కొంచెం అందాజు వేసుకొని చెబితేసంతోషిస్తాను.

శ్రీ పి. సుందరయ్య :- ఈ పన్నుల విధానం ఉన్నంతవరకు రాదు.

డాక్టర్ బి. గోపాలరెడ్డి :- సరే, ఎప్పటికీరాదు. అంటే వాళ్ళకు తగు విధంగా సౌకర్యాలేమీ చేయలేకుండా పోతాము. కాబట్టి మనయొక్క నిస్సహాయతను వాళ్ళ దగ్గర ప్రకటించుకోవడం తప్ప మరేమీ కాదు. దానివల్ల ఏమీ లాభం లేదు. అందువల్ల తెలంగాణాలో పన్ను ఎక్కువ అవుతుందని బాధపడరాదు. ఆంధ్రలో 1939 నుంచి వారు కొన్ని పన్నులకు అలవాటు పడుతున్నారు. తరువాత 1956లో కర్నూలులో ఉన్నప్పుడు కొంత పన్ను పెంచడం జరిగింది. దానివల్ల ఈ సంవత్సరము ఒక కోటి, . 36 లక్షల రూపాయలు అదనంగా వసూలు అయింది, మొన్న 31వ తేదీ వరకు. అటువంటప్పుడు ఇక్కడ తెలంగాణావారు కూడా అక్కడ రెండు కోట్లమంది 1939నుంచి కొంత పన్నుకు అలవాటుపడినప్పుడు, మనముకూడా ఈ పన్నుల విషయంలో వారిని ఎందుకు follow కాకూడదనే దాంట్లో తప్పేమీ లేదు. ఇక్కడ తెలం

గాజాసో water rates ఎక్కువగా ఉన్నాయి. కనుక అవసరమైతే అక్కడ గోదావరి. కృష్ణా ప్రజలకు మీరుకూడా కొంత water rate ఎక్కువగా ఇచ్చుకోవలసిన అవసరమున్నదని చెప్పవలసి వస్తుందేమో అనుకుంటాను. ఇప్పటికే. last year water rate కొంత ఎక్కువ చేసుకొన్నాము. రూపాయికి నాలుగు అణాలు ఎక్కువ చేసుకొన్నాము. అవన్నీ కూడా ఇప్పుడు వసూలు చేస్తున్నారు రామచంద్రాపురం, తెనాలి తాలుకాలలో.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:- ఇంకా ఎంత ఎక్కువ ఇచ్చుకోవాలని వారితో చెప్పమంటారు, ఇప్పటినుంచి ?

డాక్టర్ బి గోపాలరెడ్డి:- చెప్పవలసినప్పుడు చెబుతాముగాని ముందుగా చెప్పితే budget లో leakage అంటారు మీరు. కాబట్టి యీ నాడు మనకు ఉన్నటువంటి విషమ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని, అక్కడ వున్నటువంటి పద్ధతిగా ఇక్కడ కొంత మార్పు చేసుకొని, ఇక్కడ వున్న పద్ధతి ప్రకారం అక్కడ కొంత మార్పుచేసుకొని, కొంత ద్రవ్యం వచ్చేటట్లు చేసుకోవాలి గాని అక్కడ అదిలేదు కాబట్టి ఇక్కడ వద్దు, ఇక్కడ లేదు కాబట్టి అక్కడ కూడా వద్దు అనే మాదిరిగా కూర్చుంటే మన deficit ఎక్కువ కావడం, మనయొక్క అశక్తత ఎక్కువ కావడం తప్ప మనకు ఏలాటి శక్తి దానివల్ల రాదు. తరువాత allocation of taxes from centre గురించి cloth, sugar, tobacco, వీటిమీద వచ్చేదంతా Centre తీసుకొంటున్నది. దీనికి రాష్ట్ర ప్రభుత్వాలు ఎందుకు అంగీకరించాయో తెలియదు అనేటటువంటి మాటకూడ సుందరయ్యగారు చెప్పారు. National Development Council లో ఈ water tax లో evasion గురించి, రావలసినంత tax వస్తున్నదా లేదా అనే విషయం అంతాకూడా ఆలోచించి, ఇంకా కలకత్తాలో ఏమి జరుగుతున్నదో అదంతాకూడా ఆలోచించిన తరువాత, ఇది Excise duty గా వేస్తే తప్పించుకోడానికి వీలుండదు. At production, తరువాత transaction లో, sales లో అనేకమంది మోసముచేస్తే చేయవచ్చును గాని production లో చేస్తే మాత్రం మనకు ఎక్కువ వస్తుంది అనేటటువంటి భావముతో రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వము అంతా ఆలోచించిన తరువాత ఈ విధంగా చేస్తే సక్రమంగా ఉంటుంది. రాష్ట్రాలకు ఎక్కువ ఆదాయము వస్తుందనే ఉద్దేశ్యంతోనే అంగీకరించడం జరిగింది. కాని మన powers అంతా కూడా వాళ్ళకు వదలిపెట్టినామనే మాట లేదు. Administrative convenience కోసంగాను, ఎక్కువ లాభం రావడంకోసంగాను, ఈ మూడు articles మీద మీరు administrate చేయండని చెప్పినామేకాని మరే ఉద్దేశ్యంతోను కాదు. తరువాత luxury articles మీద ఎక్కువ వేయండనే మాట చెప్పారు.

ఈ నాడు import duty ఎంత అవుతున్నదో, ఎంత sales tax పడుతున్నదో మీరు ఆలోచించి, ఏదైనా ఫలానా వస్తువులమీద ఇంకా ఎక్కువ వేయండి అని చెబితే ఆలోచించవచ్చు. Motor Cars విషయం తీసుకోండి. కేవలం ధనవంతులే motor cars ఉపయోగిస్తారని అనుకోకూడదు. చిన్న చిన్న వ్యాపారం చేసుకొనేటటువంటి వాళ్ళు, Banks లో వున్నవాళ్ళు. Insurance చేసుకునేవాళ్ళు, చిన్న చిన్న డాక్టర్లు, చిన్న చిన్న Government servants Professors వీళ్ళందరూ motor cars ఉపయోగిస్తున్నారు. కేవలం బిర్లాలు, డాల్మియాలు మాత్రమే ఉపయోగించడం లేదు. అటువంటప్పుడు దీని మీద ఇంకా ఎంత ఎక్కువ వేస్తే న్యాయంగా వుంటుందో చెప్పండి. Electric goods మీదకూడా luxury tax ఉన్నదని అనుకుంటాను. ఈ నాడు electricity ఎక్కడపడితే అక్కడ కావాలని మీరు కోరుతూ ఒక పట్టు పట్టి దానిమీద మీరు special tax వేస్తున్నారనేటటువంటి ఆక్షేపణకూడా వస్తున్నది. Electricity goods ఈ నాడు అవి necessity మో లేక luxury మో చెప్పటానికి వీలులేదు. నిజంగా luxury goods మీదనే వేయాలంటే, భాగ్యవంతులు, ధనవంతులు వినోదమైనటువంటి వస్తువులు ఏవి కొంటున్నారో, ఆ వస్తువులంతా చెప్పితే తప్పకుండా ఆలోచించవచ్చు. కాని వాటివల్ల వచ్చే ఆదాయం అంతకు ఎక్కువ ఉండదు. ఇప్పుడు refrigreator మీద special tax వేస్తున్నామనుకోండి. దానిమీద మనకు వచ్చేది ఎక్కువ ఉండదు, అట్లాగే ఇతర luxury articles అంతాకూడా ఎక్కువమంది కొనేటటువంటివి కాదు. ఏదో కొద్దిమందిమాత్రమే కొంటారు. వాటిమీద పెంచడాయి చేసినప్పటికినీ, వచ్చేది ఎక్కువగా ఉండదు. కాబట్టి పన్ను ఏదయినా వేసేటప్పుడు అది unpopular measure అయినాకూడా పదిడబ్బులువచ్చేదిగా ఉంటేమంచిది గాని లేకుంటే దేని వ్రయోజనం లేదు. అందువల్ల ప్రభుత్వానికి లాభమేమి లేదు. ఈ విషయాన్నికూడా మనస్సులో పెట్టుకొని luxuary articles ఏవైనా తప్పిపోయినవి ఉంటే చెప్పండి. అటువంటివి చేర్చడానికి ఏలాంటి ఆక్షేపణ లేదు. తరువాత Centre is not willing to tax rich people అనేటటువంటి మాటకూడా నేను ఒప్పుకోవడంలేదు. పది సంవత్సరములనుంచి ఈనాటివరకు మన income tax గాని, Excise duty గాని, ఇంకొకటి గాని ఎంత పెరిగిందో అదంతాగూడా ఎక్కువమంది ధనవంతులదగ్గర, capitalists దగ్గర, industrialists దగ్గర సంపాదిస్తున్నారేగాని ఇంకొకటి గాదు. అందువల్ల ఈనాడు కేంద్రప్రభుత్వము rich people ను tax చేయ లేదనేటటువంటి మాట సరియైనదికాదు. ఇంకా ఈవిషయంలో experts, statıcians planning వాళ్లు కేంద్రములో ఉన్నారు, వారంతా ఆలో

చిస్తున్నారు, ఇంకా ఎక్కువ ఏవిధంగా వీరిమీద వేయాలని. ఇంక పన్నులు ఎక్కువజేసి Second and Third Five Years Plans దిగ్విజయంగా సాగించాలనివారుప్రయత్నంచేస్తున్నారేగాని ఎవరోమహారాజులున్నారు,వాళ్ళ నుతాకగూడదు.ముట్టుకోకూడదుఅనేవిధంగా ఎవరూఅనుకోవడంలేదు,ఇక net and gross turnover గురించి చాలా చెప్పారు. ఆవిషయంలో amendment వచ్చినప్పుడు దీర్ఘంగా ఆలోచించవచ్చు. దానివల్లకూడా కొంత ద్రవ్యమువస్తే రావచ్చును. వచ్చేఆదాయాన్ని పోగొట్టుకోండి అనిచెప్పడంతేలికైనవిషయం. సంపాదించటంకంటే సంపాదించినదాన్ని మీరుపోగొట్టుకోండి అని చెప్పడం సులభంగా ఉండవచ్చు. కాని ఆ clause వచ్చినప్పుడు అదిచూచుకోవచ్చు.

రిజిస్ట్రేషన్‌ఫీఇంతకుముందు 6రూపాయలుఉన్నది. ఇప్పుడు సెలెక్టుకమిటీ వారు 3 రూపాయలకు తగ్గించినారు. ఇదివరకు రు. 7,500 లు టర్నోవరు ఉన్నవారు 6 రూపాయలుయిచ్చి రిజిస్టరు చేయించుకొనవలసివచ్చేది. ఇప్పుడు సెలెక్టు కమిటీవారు దానిని 3 రూపాయలకు తగ్గించినారు. అది ప్రజలకండ రకూ చెప్పవచ్చునని అనుకొంటున్నాను.

శ్రీ పి సుందరయ్య :- ఇంకేమి తగ్గించినారని చెప్పవచ్చును. (నవ్వు)

డాక్టర్ బి. గోపాలరెడ్డి :- ఒక ప్రెస్ కమ్యూనికే యిస్తాము. సుందరయ్యగారు పన్నులు ఎవేడ్ చేసిన ధనవంతులను మాత్రమే జైలుకు పంపమంటున్నారు. 50 వేలు టరనోవర్ ఉండేవారిని జైలుకు పంపవచ్చునని, అటువంటి వారిని పంపితే ఎక్జంప్లరీగా ఉంటుందని, పెద్ద వారు ఏ తప్పిదమైనా చేస్తే వెంటనే జరిమానా వేయండి, జైలుకు పంపండి, చిన్నవారైతే కొద్ది జరిమానావేస్తే సరిపోతుంది, జైలుకు పోయే క్లాజు పెద్ద అఫెన్సెస్‌మీద మాత్రమే అమలు పెట్టండి, అని చెప్పుట అది మీ పార్టీ తరఫున చెప్పినారని అనుకుంటాను. ఎందుకంటే మరికొందరుకూడా ఆ మాదిరిగానే చెప్పినారు. ఈ మాదిరిగా చేస్తే ఇండియన్ పీనల్ కోడ్ అంతా సవరించవలసివస్తుందేమో. ఇండియన్ పీనల్ కోడ్‌లో ఎవరికైనా సరే, ఈ తప్పుకు యింత శిక్ష అని ఉన్నదిగాని, ఇన్‌కంటాక్సు కట్టేవానికి మూడు ఏండ్లు, లేని వానికి ఒక ఏడు, ఏమీ లేని గోచీపాత పెట్టుకొనే వానికి మూడు నెలలు అని లేదు. ఆ మాదిరిగా ఇండియన్ పీనల్ కోడ్ సవరించటం న్యాయం కాదు. తప్పు ఎవరుచేసినా, పెద్దవాడైనా, చిన్నవాడైనా, తప్పు తప్పే. ప్రభుత్వమును మోసగించాలని ఎవరు ప్రయత్నము చేసినా కఠిన చర్య తీసుకోవాలిగాని, లేనిపోని వారందరిమీద సానుభూతి చూపిస్తే ఏట్లా ? మునుపు మద్రాసులో చూశాం - బస్సులో ఎవరైనా

టిక్కెట్ లేనివారిని కండక్టరు పట్టుకుంటే. మిగిలిన వారంతా ఆ కండక్టరు మీద పడతారు. అందరి పశ్చాత్తాపము, అందరి హిందర్డీ టిక్కెట్ తీసుకొనని వాని మీదనే; కండక్టరు తప్పు చేసినట్లు, టిక్కెట్ తీసుకొననివాడు సుగుణమైన కార్యం చేసినట్లు, కండక్టరు అనవసరంగా వచ్చి వానిటిక్కెట్ చెక్ చేసినట్లు భావించి, అందరూ కండక్టరును కొట్టవచ్చినట్టుంటారు. ఆ విధంగా జరుగుతోంది. ఈ పీనల్ కోడ్ అంతా మోసగించే వారిమీదనేనా? లేక మంచివాళ్ళ కొరకు కూడా ఉన్నదా? ఇండియన్ పీనల్ కోడ్‌లో ఉన్న ప్రొవిజన్సు అన్నీ ఇచ్ఛికంగా మోసగించేవారికొరకు పెట్టారు. అంతేగాని, కోర్టు సంతృప్తికొరకుగాని, లేక సి.టి.ఒ., డి.టి.ఒ., ల సంతృప్తికొరకుగాని కాదు. నేరముచేసినవాడు, ఇచ్ఛితంగాచేసినాడా, పొరపాటుగాచేసినాడా, మొదటి పర్యాయం చేసినాడా, రెండవ పర్యాయం చేసినాడా, ఈ విషయాలన్నీ అక్కడ కోర్టులో కూర్చున్న జడ్జిగారు తప్పకుండా చూస్తారు. అయినప్పుడు కేవలం ధనవంతులను మాత్రమే జైలుకు పంపండని, మిగతావారిని వదలి వేయమని చెప్పటం న్యాయంకాదు. ఇంకొటి చెప్పవచ్చును. చదువుకొన్న వారినే జైలుకు పంపండి, చదువుకోని వారిని పంప వద్దు, లేక పట్టణాలలో వారినే పంపండి. పల్లెటూళ్ళలోవారిని పంపవద్దు, అని ఈ మాదిరిగా డిస్టింక్షన్ చేయటం ప్రారంభిస్తే, ఏపీనల్ ప్రావిజన్‌నూ అంగీకరించేందుకు వీలుండదు. కొంతమంది ఏమంటున్నారంటే ఎవరువడితేవారు, ఎప్పుడువడితే అప్పుడు వెళ్ళి సోదాలు చేయటమేనా, అక్కౌంట్సు సీజ్‌చేయటమేనా, ఇది ఏమి న్యాయం. ఎంత దారుణమైన అఘాయిత్యం చేస్తున్నారు, అని అంటున్నారు. ఇతర ప్రావిన్సెస్‌లో ఏ విధముగా ఈ ప్రొవిజన్సు ఉన్నాయో, అంతా మేము చూశాము. ఈ ఇంప్రిజన్‌మెంట్, అస్సాములో, వెస్ట్ బెంగాల్‌లో, బీహార్‌లో, మధ్య ప్రదేశ్‌లో, ఒరిస్సాలో బొంబేలోకూడా ఉన్నది. పాత మధ్య ప్రదేశ్, సౌరాష్ట్రలో కూడ ఉన్నది. ఈ సెర్చ్. సీజర్ - అస్సామ్, వెస్ట్ బెంగాల్, మధ్య ప్రదేశ్, బొంబే, బీహార్. ఒరిస్సా, వీటన్నింటిలో ఉన్నది. ఇవేషన్ లేకుండా చేయటానికి కొంత కఠిన చర్య తీసుకొంటేగాని, కేవలం పశ్చాత్తాపంగా పోతే ప్రయోజనం లేదని ఆ ప్రభుత్వాలు ఆలోచిస్తున్నప్పుడు, ఇక్కడ మనకు అదేమీ అక్కరలేదన్నట్లుగా చెప్పటం భావ్యంకాదు. ఆంధ్ర రాష్ట్రంలోకూడా ఆగస్టులోనో, సెప్టెంబరులోనో కావాలి. ఒక యాక్టు పాస్ చేసినప్పుడు, ఆ యాక్టును ఇక్కడి యాక్టును కన్‌సాలిడేట్ చేసి తెస్తున్నప్పుడు ఏదో ఘోర ప్రమాదం జరుగుతున్నట్లు భావించటం పొరపాటు. నిరపరాధులను జైలుకు పంపటానికిగాని, ఎవరినో హరాస్ చేయుటకు యిది ఉపయోగింపబడుటంవలనిగాని, ఈ మాదిరిగా మనం కల్పనలు చేసుకొని, ఈ

ఉద్యోగస్థులలో నూటికి 70 మంది దుర్మార్గులున్నారని, ఈ సైన్యాన్నంతా నిరపరాధులైన ప్రజానీకంమీద విడిచిపెడుతున్నట్లుగా చెబితే, ఏ టాక్సేషన్ మెజరునుకూడ మనము అమలు పరిచలేము. దుర్మార్గులు, లక్షకు ఒకడు ఉంటే ఉండవచ్చును. అటువంటివాడు ఎప్పుడైనా దొరికినప్పుడు - అదికూడా దొరికేదిలేదు - వాళ్లు మనకన్నా తెలివిగలవాళ్లు - ఎప్పుడో దొరికినప్పుడు, మేజిస్ట్రేటుగారో, జడ్జిగారో అతడు నేరము చేశాడని ధృవపరచినపుడు, అతనిని జైలుకుపంపుటకు వీలుంటే ఉంటుందిగాని, అదికూడా ఎక్స్టెంప్లరీగా భయపెట్టటానికి వీలుగా ఆ ప్రొవిజన్ పెట్టబడిందేగాని, ప్రతి దినం ఎవరినో ఒకరిని పంపిస్తూండమని, ఏ. సి. టి. ఒ. లు, డి. సి. టి. ఓ. లు, ఇదే పనిగా పెట్టుకు కూర్చోనమనే ఉద్దేశంతో పెట్టిందికాదు, ఈ ప్రొవిజన్. అందువల్ల ఈ సందర్భంలో మన సభ్యులు ప్రకటించిన సందేహాలు న్యాయం కాదేమో. డబ్బు వసూలుకు మనం ప్రయత్నించాలి. ఆ విషయం మీరుకూడ ఆలోచించాలి.

తరువాత మిల్లెట్స్‌ను గురించి చెప్పారు. మారుమూలల ఉన్న ప్రజలు - ఏ కరీంనగర్‌లోనో, రాపూరు తాలూకాలోనో, చింతలపూడి తాలూకాలోనో - ఉన్న బీద ప్రజలు తినే జొన్నలు, సజ్జలు మొదలైన వాటిమీద కూడ పన్ను వేయటమా, అని అంటున్నారు. కాని ఇది ఈనాడు కొత్తగా వచ్చింది కాదు, ఆంధ్ర ప్రాంతానికి సంబంధించినంతవరకు 1939 నుంచి అమలులో ఉన్నది. హైదరాబాదులోకూడ, ఈ సేల్సుటాక్సు వచ్చినప్పటినుంచి 50 నుంచో 52 నుంచో కాబోలు, వాటిమీద పన్ను ఉన్నది. ఇది నయాపైసాతో వచ్చినటువంటి విషయంకాదు. పాత పైసాతో ఉన్న విషయమే. ఇదివరకటి నుంచి కడుతున్న దానికి, ఇప్పుడుకూడ కొంతకాలం కట్టండి చూస్తాము, అంటే, పెద్ద బ్రహ్మాండముగా, ఏదో అపరాధము చేసినట్లుగా దీనిని గురించి భావించటం న్యాయంకాదు. అట్లనే, కట్టెల మీద ఆంధ్రప్రాంతంలో 1936 నుంచి కడుతూనే ఉన్నారు, యుద్ధకాలములో కట్టారు, శాంతి కాలములో కట్టారు. ప్రథమ పంచవర్ష ప్రణాళికా కాలంలో కట్టారు, రెండవ పంచవర్ష ప్రణాళికా కాలంలోకూడ కట్టబోతున్నారు, ప్రమాదం లేదు. కట్ట వచ్చును. తెలంగాణాలో అడవులు ఎక్కువగా ఉన్నాయి. అక్కడ పెద్ద పెద్ద చెట్లు, మహా వృక్షాలు లేకపోయినా చిన్న చిన్న చెట్లు ఉన్నవి. గ్రామీణ ప్రజలు సేల్సు టాక్సు కట్టకుండా వంట చెరుకు సంపాదించుకుంటారు. కట్టినా ఎంత కడతారు ? సంవత్సరానికంతా కలసి ఎంత వంట చెరకు ఉపయోగించుకొంటారు. ఎంత టాక్సు కడతారు ? అందులో పెద్ద ప్రమాద విషయం లేదు. . కాబట్టి వంటచెరకుమీద పన్ను కట్టవచ్చును.

అట్లనే ఉల్లిపాయలు, ఉర్లగడ్డలు; ఇవి గోపాలరెడ్డిగారికి యిష్టమని సుందరయ్యగారు చెప్పినారు. నిజమే, నాకూ యిష్టమే, వారికీ యిష్టమే, అందరికీ యిష్టమే. ఇష్టము కాబట్టే ప్రియమైనటువంటి వస్తువుమీద టాక్సు విధించినప్పుడే, దాని రుచి ఎక్కువ. ఏమీ లేకుండా చౌక బారుగా ఉంటే బాగుండదు. ఉర్లగడ్డ రు. 0-12-0 లకు అమ్ముతుంటే రుచి ఎక్కువ, 0-[illegible]-0 లకు అమ్మితే ఏదో దినుసుగడ్డ మాదిరి ఉన్నదని అంటారు. కనుక ఉర్లగడ్డ, దానికి ఇక్కడ ఆలుగడ్డ అంటారు, దానిమీదకూడ టాక్సు వేస్తే ఫరవాలేదని అనుకుంటాను. ఇది కొత్తగా వచ్చిందికాదు. 1939 జూలై, అగస్టునుంచి కడుతూ వస్తున్నదే. ఇప్పుడు ఆంధ్ర ప్రదేశ్ వచ్చింది కాబట్టి ఉర్లగడ్డలు, ఉల్లిపాయలు, తినే వారందరికి, టాక్సు ఫ్రీగా దొరుకులాయని చెప్పి, వారి ఘనత ఏమి పొందినట్లు ? దుస్థితి ఏమి జరిగినట్లు ? కనుక ఇది కొత్త విషయం కాదు.

శ్రీ పి. సుందరయ్య :- ఉల్లిపాయలు, బంగాళా దుంపలు మీద 1952, 53 సం.లో మద్రాసు ప్రభుత్వం, ఆంధ్ర ప్రభుత్వం పన్ను లేకుండా చేసి, కొంతకాలం అయిన తరువాత తిరిగి ప్రవేశపెట్టిన సంగతి మంత్రిగారికి తెలుసా? 1939 లో టాక్సు వేసినా, అది మంచిది కాదని తరువాత మానివేసిన సంగతి ఉన్నది.

డాక్టరు బి. గోపాలరెడ్డి:- ఆం, సుందరయ్యగారు సరైన మాటఅడిగారు. ఆ టాక్సును ఎగ్జెంప్ట్ చేయుట, ఆ exemption తిరిగి రద్దుచేయుట-మంత్రిగారికి తెలుసునా అని అడుగుతున్నారు? ప్రబలమైన కారణములు ఉంటేనేగాని, ఇచ్చిన కన్‌సెషన్ తీసిఉండరనే పూర్తి విశ్వాసం ఉన్నది. పొరపాటుగా యిచ్చినారు. నిజమైన కారణాలు ఉండబట్టే తీసివేసినారు. కన్సెషన్ ఇచ్చి 3, 4 మాసాలలో రద్దుచేసుకున్నారంటే అది ఆలోచించవలసిన విషయమే. కాబట్టి ఒకనాడు యివ్వటం. 3, 4 నెలలు అయినతరువాత రద్దుచేయడం న్యాయంగా ఉండదు. 1939 నుంచి లగాతార్‌గా ఉండడం, అదే మంచిదిగాని, మధ్యలో మార్చడం మంచిదికాదనుకుంటాను.

టర్నోవరు మొదలగు యితర విషయముల గురించి క్లాజుబైక్లాజు రీడింగ్ వచ్చినప్పుడు విపులంగా మాట్లాడుకొనవచ్చును. టాక్సేషను ఎంక్వయిరీ రిపోర్టులో, 5 వేలవరకు తగ్గించమని చెప్పారు. తెలంగాణాలో 3, 4 సంవత్సరములనుంచి రు. 7,500 వరకు వ్యాపార లిమిట్ ఉన్నది. ఆంధ్రలో 10 వేలు అని ఉన్నది. కాబట్టి రు; 7,500 లకు తెలంగాణా పద్ధతికి ఆంధ్రను తీసుకురావడంతో పెద్ద ఉద్రేకించే విషయం లేకపోవచ్చును. కాని [illegible] [illegible]గా ఎట్లా ఉంటుంది అనేవిషయం ఆలోచించుకున్నాము. దీనిమీద

సెలెక్టు కమిటీలో చర్చజరిగింది. దానినిగురించి యింకా సుందరయ్యగారు విపులముగా చెప్పబోతున్నారుగాబట్టి, అప్పుడు ఆలోచించుకొనవచ్చును. ఈనాడు క్రొత్తగా చేసినది ఏమీలేదు. నాకు తెలిసినంతవరకు క్రొత్తగా రెండు నయాపైసాలు విషయం తప్పితే, ఇక్కడ యాక్టులోనూ, అక్కడ యాక్టు లోనూ ఉన్న విషయాలు సమీకరణ చేసినామేగాని, లేని విషయాలు ఆకాశం నుంచి ఎచ్చినవిలేవు. ఇంకాఏమైనవున్న క్లాజు బై క్లాజువచ్చినప్పుడు ఆలోచించి చేసు కొనవచ్చును. తెలంగాణా జిల్లాలలోకూడ సేల్సుటాక్సు వసూలు చేయు టకు ప్రయత్నం చేయాలి. ఇప్పుడు 90 లక్షలకు తక్కువగా తెలంగాణా అన్ని జిల్లాలలో సేల్సుటాక్సు వస్తున్నది.

కృష్ణాజిల్లాలో 92 లక్షలరూపాయలు సేల్సుటాక్సువచ్చింది. గుంటూరు జిల్లాలో 80 లక్షలరూపాయల సేల్సుటాక్సు వచ్చింది. హైదరాబాదు మినహా యిస్తే తెలంగాణా అంతా కలిపి 90 లక్షల రూపాయలకు తక్కువగావచ్చింది. ఇంకా డిపార్టుమెంటుద్వారా బాగా కృషిచెయ్యాల్సిఉన్నది. ఇంకా ఎక్కువ ద్రవ్యాన్ని సంపాదించుకోవాలి. ఆ వచ్చినటువంటి ద్రవ్యాన్ని తెలంగాణా అభివృద్ధికి ఉపయోగించుకోవాలి. ఈమాదిరిగా మనం ముందుకు పోవటానికి ప్రయత్నం చేయాలి. ముందుకుపోయేవాళ్ళను వెనక్కు పంపించి, "రైట్ ఎబౌట్టరన్" అని చెప్పడం న్యాయంకాదు. అనేకమంది అనేక విషయాలు చెప్పినారు. చాలామంది తమతమ ప్రదేశాలలోని ప్రజల ఇబ్బందులుగురించి చెప్పినారు. వాళ్ళవాళ్ళ ప్రాంతాలలో స్థానికంగా ఉన్న ఇబ్బందులనుగురించి చెప్పినారు. గుంటూరుపోతే పొగాకుమీద పన్ను తీసివెయ్యండని అంటారు. శ్రీకాకుళంపోతే చుట్టలుకట్టేవాళ్ళమీద పన్నులు తీసెయ్యండని అంటారు. ఇంకోప్రాంతం పోతే పసుపు మీద పన్ను తగ్గించండి అని అంటారు. వాళ్ళవాళ్ళ పరిసర ప్రాంతాలలోఉన్న ఇబ్బందులను వాళ్ళు చూస్తూఉంటారు అందుచేత వాళ్ళు అవే ప్రధానంగా చెబుతూఉంటారు.

కాబట్టి ఇవన్నీ మనం మనస్సులోపెట్టుకొని అందరికీ ఒకేవిధంగా న్యాయంకలుగచేయాలిగాని, ఒక ప్రాంతాన్ని ఎగ్జంప్టు చేయటం ప్రారంభిస్తే కొంత ఇబ్బందిగా ఉంటుంది. కాబట్టి ఆవిధంగా చేయటానికి వీలుండదు అని అంటున్నాను.

పోతే, చాలామంది ఈ విషయాలనుగురించి మాట్లాడారు. ఈ విష యాలనుగురించి విపులంగా మాట్లాడినందుకు సభ్యులందరికి నా అభివందనలు తెలుపుతున్నాను. అందులో ముఖ్యగా సుందరయ్యగారు ఇంత పెద్ద ఉపన్యాసం యిదివరకు పార్లమెంటులో చేసినారేమోగాని, యీ రాష్ట్రశాసన సభలో ఎప్పుడూ చేయలేదనుకుంటాను. దీనిని గురించి ఏదైనా రూలింగ్ ఉన్నదా

అని విన్న వారు నన్ను. స్పీకరుగారినిగూడా అడిగారు. ఈ టాక్సేషను విషయంలో ఇంత పెద్ద ఉపన్యాసమును ఇచ్చిన తరుణం ఇదివరకు ఎక్కడాలేదని అనుకొంటాను. టాక్సేషను విషయంలో రెండున్నర గంటలసేపు మాట్లాడిన తరుణము ఇదేనని నేను అనుకొంటాను.

శ్రీ పి. సుందరయ్య :- 1947 వ సంవత్సరములో బొంబాయి అసెంబ్లీలో డాంగే గారు భూమి పన్నుల గురించిన సమస్య వచ్చినప్పుడు ఏడుగంటలసేపు మాట్లాడారు.

డాక్టర్ బి. గోపాలరెడ్డి :- ఎప్పుడో ఒకసారి యీ పీనల్ ప్రొవిజన్సు అంతా రిపీల్‌చేయమని సత్యమూర్తిగారు ఆరు గంటలసేపు పార్లమెంటులో మాట్లాడారని విన్నాను.

శ్రీ పి. సుందరయ్య :- గత పర్యాయము మధ్యప్రదేశ్ అసెంబ్లీలో, లాండ్ రెవిన్యూమీద ఒకకోడ్ తెచ్చినపుడు ఒకసభ్యుడు ఏడు రోజులు మాట్లాడారు.

డాక్టర్ బి. గోపాలరెడ్డి :- ఆయన కూడ మీ పార్టీవాడేనా ?

శ్రీ పి. సుందరయ్య :- మా పార్టీవారు కాదు. ఆయన ప్రజాసోషలిస్టుపార్టీవారు.

డాక్టర్ బి. గోపాలరెడ్డి :- నాకు తెలిసినంతవరకు నాన్ అఫీషియల్ తీర్మానం మీద తప్ప, ఒక టాక్సేషన్ బిల్లుమీద ఇంత దీర్ఘంగా ఇంత విపులంగా మాట్లాడిన తరుణం లేదు. బహుశా ఇది సౌత్ ఇండియాకు రికార్డు కావచ్చుని అనుకొంటాను. ఆ రికార్డు పొందినటువంటి సుందరయ్యగారిని నేను అభినందిస్తున్నాను. వారు అన్ని విషయాలు, వారి దృక్పథం ప్రకారంగా చెప్పేటటువంటివారు. కేవలం మామూలు మాటలుగా కాకుండా, శ్రద్ధగా అన్ని విషయాలు చదివి విపులంగా మాట్లాడుతూంటారు. వారి ఉపన్యాసమును శ్రద్ధగా విన్నాము. అదేవిధంగా రావి నారాయణరెడ్డిగారుకూడ ప్రథమ పర్యాయం యీ టాక్సేషన్‌మీద వివరంగా విపులంగా మాట్లాడారు. వారి ఉపన్యాసమును కూడ శ్రద్ధగా విన్నాము. మీకు, మాకు దృక్పథంలో కొంతభేదము ఉన్నది. నిజమే. మీ దృక్పథంలో కొంతమంది పేదప్రజలు ఉన్నారు. కొంత మంది ధనవంతులు ఉన్నారు. మా ఉద్దేశ్యంలో అట్టి వ్యత్యాసము కనిపించదు. దేశములోని ప్రజలందరు మాకు ఉన్నారు. ఎవరో కొంతమందిమీద పన్ను వేసి వసూలుచేస్తే ఏ నాలుగువేలో, పదివేలోకన్న ఎక్కువరాదు. కాబట్టి జన బాహుళ్యంమీద అటువంటి టాక్సు పరోక్షంగా వసూలు చేస్తే మంచిదని నా ఉద్దేశ్యము. అందరూ మాట్లాడి, సూచనలు చేసినందుకు సంతోషము. ఇప్పుడు ఇంతకన్నా ఎక్కువ చెప్పవలసినదిలేదు. తరువాత క్లాజ్ బై క్లాజ్ వచ్చినప్పుడు మాట్లాడుతాను.

MR. SPEAKER :- The question is :

"That the Andhra Pradesh General Sales Tax Bill, 1957, as reported by the Select Committee, be taken into consideration at once."

The motion was adopted

The House then adjourned till Half Past Eight of the Clock on Monday, the 6th May, 1957.